సూర్య www.suryaa.com 19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 10 నవంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 20

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం బహుల పక్షం పంచమి ఉ.7.55 వరకు, పునర్వసు రా.1.24, వర్జ్యం మ.1.57 నుంచి 3.29 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.07 నుంచి 12.52 వరకు తిరిగి మ.2.23 నుంచి 3.09 వరకు

## ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా
# ఉత్తరాఖండ్

- ఉత్తరాఖండ్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది
- 25 ఏళ్ల క్రితం 4 వేల కోట్లున్న బడ్జెట్ ఇప్పుడు లక్ష కోట్లు దాటింది
- రూ.2 లక్షల కోట్ల వ్యయంతో కూడిన పనులు జరుగుతున్నాయి
- ఉత్తరాఖండ్ రజతోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోడీ


6 లో

పెద్దసంఖ్యలో తీర్థయాత్ర స్థలాలున్న ఉత్తరాఖండ్ ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా మారగలదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇక్కడి ఆలయాలు, ఆశ్రమాలు, ధ్యాన, యోగ కేంద్రాలను ప్రపంచ నెట్‌వర్క్‌తో అనుసంధానం చేయొచ్చన్నారు. డెహ్రాడూన్లో జరిగిన ఉత్తరాఖండ్ రజతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ, 8వేల 2వందల 60 కోట్ల వ్యయంతో కూడిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఉత్తరాఖండ్ అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించినట్లు చెప్పారు. 2లక్షల కోట్ల వ్యయంతో కూడిన మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులు జరుగుతున్నట్లు తెలిపారు. 25 ఏళ్ల క్రితం 4 వేల కోట్లు ఉన్న ఉత్తరాఖండ్ బడ్జెట్ ఇప్పుడు లక్ష కోట్లు దాటినట్లు ప్రధాని మోదీ చెప్పారు.


6 లో

## బీహార్‌లో చొరబాటుదారుల కారిడార్

- నిర్మాణానికి విపక్షాల ప్రయత్నాలు'
- ఎన్నికల ప్రచారంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆగ్రహం
- ప్రధాని మోడీ పారిశ్రామిక కారిడార్ నిర్మిస్తారు : షా

"ఇటీవల రాహుల్ గాంధీ, లాలూ కుమారుడు (తేజస్వి యాదవ్) బీహార్లో 'ఓటర్ అధికార్ యాత్ర' చేపట్టారు. దీని ప్రధాన లక్ష్యం బీహార్లో నివసిస్తున్న పేదలు, దళితులు, ఈబీసీల జీవితాల్లో మార్పు తీసుకురావడం కాదు, కేవలం చొరబాటుదారులను రక్షించడం. వాస్తవానికి ప్రతిపక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి. ప్రధాని మోదీ ఇక్కడ పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలని చూస్తుంటే, విపక్షాలు మాత్రం చొరబాటుదారుల కోసం కారిడార్ నిర్మించడానికి ప్రయత్నం చేస్తున్నాయి."

## అనారోగ్యమే నిజమైన
# పేదరికం

- అందుకే ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం
- హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ మా నినాదం
- శంకర ఐ ఫౌండేషన్ సేవలు నిరుపమానం
- పెదకాకాని శంకర ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ కేంద్రాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- పేదలకు నిస్వార్థంగా సేవ చేసే సంస్థలకు సహకరిస్తామని సీఎం హామీ



2 లో

అనారోగ్యమే నిజమైన పేదరికమని, అందుకే ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గుంటూరు జిల్లా పెదకాకాని శంకర కంటి ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఐదు దశాబ్ధాలుగా శంకర ఆస్పత్రి పేదలకు ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో నడుస్తున్న శంకర కంటి ఆస్పత్రి లో నూతన భవన నిర్మాణ ప్రారం భోత్సవంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని, నిస్వా ర్థంగా సేవలు చేసే ఇలాంటి సంస్థలకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## విశాఖ పెట్టుబడుల సదస్సుతో
# 7.2 లక్షల ఉద్యోగాలు

- రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ధ్యేయం
- రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చేందుకు దేశ, విదేశాలకు బాబు లోకేశ్
- వెనుకబడిన కనిగిరి ప్రాంతంలో ఎం.ఎస్.ఎం. ఈ పార్క్ ఏర్పాటు శుభపరిణామం
- వైసీపీ హయాంలో ప్రకాశం జిల్లాలో జరిగిన అభివృద్ధి శూన్యం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి


2 లో

ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం లింగన్నపాలెంలో ఈనెల 11న జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రిలి ప్రకాశం/

కనిగిరి, నవంబర్ 09 : రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## నేడు క్యాబినెట్
# సమావేశం


2 లో

- విశాఖ పెట్టుబడుల సదస్సు,
- జిల్లాల పునర్ వ్యవస్థీకరణ
- సీఆర్డీఏ రుణం ఇతర అంశాలపై నిర్ణయాలు

ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ మరోసారి భేటీ కానుంది. సోమవారం ఉదయం 11 గంటలకు ఏపీ సచివాల యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం కానుంది. ఈసారి జరిగే క్యాబినెట్ భేటీలో విశాఖ పెట్టుబడుల సదస్సు, జిల్లాల పునర్ వ్యవస్థీకరణ వంటి పలు ఆసక్తికర అంశాలపై చర్చిం చనుంది.

## ఏనుగులతో ఎలాంటి
# నష్టం జరగనీయద్దు

- మానవ-ఏనుగుల సంఘర్షణను సమర్థవంతంగా నిర్వహించండి
- కుంకి ఏనుగులు అత్యవసర అవసరాన్ని అటవీ శాఖ గుర్తించింది
- ప్రత్యేకంగా శిక్షణ పొందిన కుంకి ఏనుగులలతో హనుమాన్ ప్రాజెక్టును పటిష్ట పరచాలి
- లైన్ డిపార్ట్‌మెంట్‌లో సక్రమంగా అధికారులు పనిచేయాలి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మంత్రి పవన్ కల్యాణ్


2 లో

ఏనుగుల వలన ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆదివారం పలమనేరు మండలంలోని ముసలిమడుగు కుంకి ఏనుగుల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.

## అంతా ఇంతే!




అయితే నేను ఆస్తిపరుణ్ణి సార్ !

## బీహార్ సర్వతోముఖాభివృద్ధి కోసం
# ఎన్‌డీఏను గెలిపించాలి

- ఒక్కఛాన్స్ పేరుతో ఏపీ నష్టపోయింది
- అటువంటి పరిస్థితి బీహార్‌లో రానివ్వద్దు
- జంగిల్ రాజ్ పోయి నితీష్ వచ్చాకే పెద్దఎత్తున అభివృద్ధి
- వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర కీలకమైంది
- బీహార్ పర్యటనలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్


2 లో

వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర చాలా కీలకమైంది. బీహార్ సర్వతో ముఖాభివృద్ధికి మరోమారు బీహార్ యువత ఎన్ డీఏను గెలిపించాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాట్నా వెళ్లిన లోకేష్... అక్కడ విలే కరు ల సమావేశంలో మాట్లాడుతూ... నేను ఆంధ్రప్రదేశ్ మం త్రిగా ఇక్కడకు రాలేదు. బాధ్యతాయుతమైన భారతీ యుడిగా ఇక్కడకు వచ్చాను. బీహార్ లో జరగబోయే ఈ ఎన్నిక భారత రాజకీయాల్లో ఎంతో కీలకమైనది. బీహార్ యువత మరో మారు ఎన్ డీఏని ఎందుకు గెలిపించాలో చెప్పడానికే ఇక్కడకు వచ్చాను. మూడు కారణాలతో ఇక్కడ ప్రజలు ఎన్ డీఏని గెలిపించాలి. ఆంధ్రప్రదేశ్ లో 2019లో ఒక్క ఛాన్స్ పేరుతో వైసీపీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వడం వల్ల శాంతి భద్రతలు క్షీణించి పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి.

## విజయవాడ- మచిలీపట్నం
# జాతీయ రహదారి విస్తరణ

- ఆరు లైన్ల రహదారికి డీపీఆర్ తయారు చేసిన కన్సల్టెన్సీ
- నివేదికపై అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధులు
- పరిశీలన చేసినా మార్పులు చేయాలని ఆదేశించిన మంత్రి జనార్ధన్ రెడ్డి


2 లో

ఏపీలో మరో జాతీయ రహదారి విస్తరణకు కసరత్తు జరుగుతోంది. విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబం ధించి ఇప్పటికే కన్సల్టెన్సీ సంస్థ డీపీఆర్ తయారు చేసింది. ఈ ప్రతిపాదిత డీపీఆర్ మీద గత బుధవారం స్టేక్ హోల్డర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పలు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. రహదారి విస్తరణ కష్టమయ్యే ప్రాంతంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. అలాగే డీపీఆర్‌లో అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ల ప్రస్తావన లేకపోవటంతో అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.



"విజయం కన్నా పయనం ముఖ్యం."
- బిల్ గేట్స్



"చిన్న ఆలోచన పెద్ద మార్పు తెస్తుంది."
- మార్క్ జుకర్‌బర్గ్



"ప్రతి రోజు నేర్చుకోవాలి."
- టిమ్ కుక్

# అనారోగ్యమే నిజమైన పేదరికం

● అందుకే ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం ● హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ మా నినాదం ● శంకర ఐ ఫౌండేషన్ సేవలు నిరుపమానం ● పెదకాకాని శంకర ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ కేంద్రాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ● పేదలకు నిస్వార్ధంగా సేవ చేసే సంస్థలకు సహకరిస్తామని సీఎం హామీ





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అనారోగ్యమే నిజమైన పేదరికమని, అందుకే ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గుంటూరు జిల్లా పెదకాకాని శంకర కంటి ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఐదు దశాబ్దాలుగా శంకర ఆస్పత్రి పేదలకు ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో నడుస్తున్న శంకర కంటి ఆస్పత్రి లో నూతన భవన నిర్మాణ ప్రారంభోత్సవంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని, నిస్వార్ధంగా సేవలు చేసే ఇలాంటి సంస్థలకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.

**దృష్టిని ప్రసాదిస్తూ మానవాళికి అద్భుతమైన సేవ**

'మానవ సేవనే మాధవ సేవ అని నమ్ముతుంది కాబట్టే...కంచి పీఠం దేశ వ్యాప్తంగా కంటి ఆస్పత్రులు స్థాపించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తోంది. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యులు స్థాపించిన కంచి పీఠం ఆది నుంచి హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడుతోంది. అందులో భాగంగానే ఆది శంకరాచార్యులు దేశంలోని నాలుగు ప్రాంతాల్లో నాలుగు పీఠాలను స్థాపించారు. హిందూ ధర్మాన్ని తిరిగి బలమైన శక్తిగా మలిచారు. 1977లో ప్రారంభమైన శంకర కంటి ఆస్పత్రి సామాన్యులకు సైతం నేత్ర చికిత్సలను అందుబాటులోకి తెచ్చింది. త్వరలో జరిగే స్వర్ణోత్సవ కార్యక్రమానికి నేను హాజరవుతాను. 50 ఏళ్ల వ్యవధిలో దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 14 ఐ హాస్పిటల్స్ నిర్మించడం సాధారణ విషయం కాదు. ఇప్పటి వరకు 30 లక్షల మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు, 70 లక్షల మంది చిన్నారులకు కంటి పరీక్షలు చేయడం గొప్ప విషయం. ఈ ఆస్పత్రుల్లో రోజుకి సగటున 750 ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా 2,268 మంది సిబ్బంది పనిచేస్తుంగా 2,576 పడకలు ఉన్నాయి. ఇంత గొప్ప సేవా కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్న శంకర ఆస్పత్రిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. 2003 నుంచి గుంటూరులోని శంకర కంటి ఆస్పత్రి సేవలు అందిస్తోంది. ఈ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇప్పటికి 4 లక్షలకు పైగా ఉచిత కంటి శస్త్రచికిత్సలు, 9 లక్షల మందికి పరీక్షలు నిర్వహించారు. 300 పడకల సామర్థ్యంతో, రోజుకు 2,500 నుంచి 3,000 వరకు రోగులకు సేవలు అందిస్తున్నారు. రెయిన్‌బో ప్రోగ్రామ్ ద్వారా ప్రత్యేకంగా పిల్లల కంటి ఆరోగ్యంపై దృష్టి పెట్టడాన్ని అభినందిస్తున్నాను. శంకర యొక్క గ్రామీణ సేవా ప్రాజెక్ట్ 'గిఫ్ట్ ఆఫ్ విజన్' కింద ఇప్పటివరకు 32,000కు పైగా కంటి శిబిరాలు నిర్వహించడం వారి సేవా గుణానికి నిదర్శన'మని సీఎం చంద్రబాబు అన్నారు.

**పేదలకు సేవ చేసే సంస్థలకు ఎల్లప్పుడూ సహకారం**

'జగద్గురు శ్రీ ఆది శంకరాచార్య ఆకాంక్షించినట్టు పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. రాష్ట్రంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలి. ఆరోగ్యాన్ని మించిన సంపద మరొకటి లేదు. ఆరోగ్యం లేకుండా డబ్బు, హోదా, ఆస్తులు, బంగ్లాలు, కార్లు ఉన్నా ఉపయోగం ఏమీ లేదు. అందుకే ప్రజారోగ్య సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నాం. వినూత్నంగా యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తెస్తున్నాం. ప్రతి ఒక్కరికీ రూ. రెండున్నర లక్షల ఆరోగ్య భీమా, ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల వరకు విలువైన వైద్య సేవలు ఈ పాలసీ కింద అందిస్తాం. టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ 'సంజీవని' కేంద్రాలు త్వరలో రాష్ట్రమంతటా ఏర్పాటు చేస్తాం. ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల హెల్త్ రికార్డులు ఆన్ లైన్ లో పెడుతున్నాం. ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌కు ప్రయత్నాలు చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందిస్తున్నాం. ప్రజల ఆరోగ్యం కాపాడడానికి శంకర కంటి ఆస్పత్రి సేవలను స్వాగతిస్తున్నాను. ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థలతో కలిసి పనిచేయడానికి రాష్ట్రం ప్రభుత్వం సిద్దంగా ఉంది. పేదలకు సేవ చేసే ఇలాంటి సంస్థలకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**కంచి కామకోటి పీఠం సేవలు అద్వితీయం**

'ఆధ్యాత్మికంగా భక్త జనావళి శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారు. ధర్మం, జ్ఞానం, సేవ మూల సిద్ధాంతాలుగా శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ పీఠాన్ని కొనసాగిస్తున్నారు. సామాజికంగాను పేదలను, ఆపన్నులను ఆదుకునేందుకు కంచి కామకోటి పీఠం విశేషంగా పని చేస్తోంది. సామాన్యులకు సైతం నేత్ర చికిత్సలు అందుబాటులోకి తెచ్చిన శంకర ఐ హాస్పటల్... 1977లో ఈ సేవా ఉద్యమాన్ని ప్రారంభించింది. త్వరలో స్వర్ణోత్సవంలో అడుగుపెడుతోంది. సేవే పరమావధిగా భావించే శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ మార్గదర్శకత్వంలో శంకర ఫౌండేషన్ మరింత ఉజ్వలంగా ఉండాలని కోరుకుంటున్నాను' అని సీఎం అన్నారు. అంతకుముందు ఆస్పత్రిలోని శంకర ఆస్పత్రిలోని పలు విభాగాలను సీఎం చంద్రబాబు సందర్శించి వాటి వివరాలు తెలుసుకున్నారు. శంకర ఐ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సర్జరీలు, ఐ బ్యాంక్ ద్వారా చేస్తున్న సేవలను ముఖ్యమంత్రికి నిర్వాహకులు వివరించారు. అనంతరం సీఎం చంద్రబాబుకు శాలువా తంజావూరు పెయింటింగ్ ను ఆస్పత్రి నిర్వాహకులు బహుకరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు, శంకర ఐ ఫౌండేషన్ ప్రతినిధులు హాజరయ్యారు.

## నేడు క్యాబినెట్ సమావేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ మరోసారి భేటీ కానుంది. సోమవారం ఉదయం 11 గంటలకు ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం కానుంది. ఈసారి జరిగే క్యాబినెట్ భేటీలో విశాఖ పెట్టుబడుల సదస్సు, జిల్లాల పునర్ వ్యవస్థీకరణ వంటి పలు ఆసక్తికర అంశాలపై చర్చించనుంది. ఈనెల 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా పెట్టుబడుల సదస్సు జరగనున్న విషయం తెలిసిందే. ప్రధానంగా దీనిపై క్యాబినెట్ చర్చించనుంది. ఇప్పటికే ఈ సదస్సుకు సంబంధించిన ఏర్పాట్ల పనులను మంత్రులు, అధికారులకు అప్పగించారు. చంద్రబాబు. ప్రపంచవ్యాప్తంగా వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరు కానున్న నేపథ్యంలో సదస్సు ఏర్పాట్లపై మంత్రులు, అధికారులను అడిగి సీఎం చంద్రబాబు వివరాలు తెలుసుకోనున్నారు. ఈ మేరకు క్యాబినెట్ భేటీలో సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలపనున్నారు. అలాగే ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన మొంథా తుఫాన్ ప్రభావం, నష్టం అంచనాలు, పరిహారం వంటి విషయాలపైనా చర్చించనున్నారు. సీఆర్డీఏ తీసుకోనున్న రూ.7,500 కోట్ల రుణానికి క్యాబినెట్ అనుమతి ఇవ్వనుంది.

## 11న మైనారిటీ సంక్షేమ, జాతీయ విద్యా దినోత్సవం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవ0 మరియు జాతీయ విద్యా దినోత్సవంను ఈనెల 11వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్నది. ఇందుకు సంబంధించిన నిర్వహణ ఏర్పాట్లు, కార్యాచరణ అమలుకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఆదివారం తాడేపల్లి లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ భాష, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ. శేఖర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, వక్ఫ్ బోర్డు సిఈవో మహమ్మద్ అలీ, మైనారిటీ కమిషన్ కార్యదర్శి నిజాముద్దీన్ తదితరులతో మైనారిటీ, జాతీయ విద్యా దినోత్సవం విజయవంతానికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి ఫరూక్ చర్చించారు. ఈ సందర్భంగా మైనారిటీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల కేంద్రాలలో కూడా భారతరత్న అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యాచరణకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. భారత స్వాతంత్ర సమరయోధుడు, దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషితో దేశంలో అత్యున్నతమైన విద్యా వ్యవస్థ ఉన్నతికి పునాదులు పడ్డాయని అన్నారు. మహనీయుడు ఆజాద్ జయంతి పురస్కరించుకొని నిర్వహిస్తున్న మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో ఉర్దూ భాషాభివృద్ధికి విశిష్ట కృషి చేసిన వారికి అవార్డులు, జీవిత సాఫల్య అవార్డు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అవార్డులను అందజేయనున్నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్ర%శీ% లో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# బీహార్ సర్వతోముఖాభివృద్ధి కోసం ఎన్‌డీఏను గెలిపించాలి



● ఒక్కఛాన్స్ పేరుతో ఏపీ నష్టపోయింది ● అటువంటి పరిస్థితి బీహార్‌లో రానివ్వద్దు ● జంగిల్ రాజ్ పోయి నితీష్ వచ్చాకే పెద్ద ఎత్తున అభివృద్ధి ● వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర కీలకమైంది ● బీహార్ పర్యటనలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్

పాట్నా (బీహార్): వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర చాలా కీలకమైంది. బీహార్ సర్వతో ముఖాభివృద్ధికి మరోమారు బీహార్ యువత ఎన్ డీఏను గెలిపించాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాట్నా వెళ్లిన లోకేష్... అక్కడ విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ... నేను ఆంధ్రప్రదేశ్ మంత్రిగా ఇక్కడకు రాలేదు. బాధ్యతాయుతమైన భారతీ యుడిగా ఇక్కడకు వచ్చాను. బీహార్ లో జరగబోయే ఈ ఎన్నిక భారత రాజకీయాల్లో ఎంతో కీలకమైనది. బీహార్ యువత మరో మారు ఎన్ డీఏని ఎందుకు గెలిపించాలో చెప్పడానికే ఇక్కడకు వచ్చాను. మూడు కారణాలతో ఇక్కడ ప్రజలు ఎన్ డీఏని గెలిపించాలి. ఆంధ్రప్రదేశ్ లో 2019లో ఒక్క ఛాన్స్ పేరుతో వైసీపీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వడం వల్ల శాంతి భద్రతలు క్షీణించి పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. దానివల్ల మా రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అటువంటి పరిస్థితులు బీహార్‌లో తెచ్చుకోవద్దని బీహార్ యువతకు విజ్ఞప్తి చేస్తున్నా. బీహార్ అభివృద్ధి కోసం ఎన్ డీఏను మరోమారు గెలిపించాలి. బీహార్ లో మూడు కారణాల వల్ల ఎన్ డీఏ ని గెలిపించాల్సిన అవసరం ఉంది. 1. లీడర్ షిప్ ట్రాక్ రికార్డు %-% స్వచ్ఛమైన, అవినీతిరహిత పాలన కోసం ఎన్ డీఏని గెలిపించాలి. గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడీ బీహార్ రూపురేఖలు మార్చేశారు. బీహార్ లో నాని (నరేంద్ర మోడీ జీ, నితీష్ కుమార్ జీ) నాయకత్వం ఉంది. ఏపీలో నరేంద్ర మోడీజీ, నాయుడు గారి నాయకత్వం ఉంది. విజన్, సమర్థతతో వారు పాలన చేస్తున్నారు. ప్రధాని మోడీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో బీహార్ పాత్ర చాలా పెద్దది. బీహార్ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే ఆయన లక్ష్యం. 2. డబుల్ ఇంజన్ సర్కారు బీహార్, ఆంధ్రప్రదేశ్ లో ఎన్ డీఏ భాగస్వామ్య ప్రభుత్వాలు ఉండటం వల్ల కేంద్రబడ్జెట్ లో భారీగా నిధులు లభిస్తున్నాయి. మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థలకు కేంద్రం సహకరి స్తోంది. అంతేగాక కేంద్రం తీసుకునే విధానపరమైన నిర్ణ యాల్లో రాష్ట్రాల్లో ఎన్ డీఏ భాగస్వామ్య పక్షాల భాగస్వామ్యం ఉంటుంది. వివిధ పరిశ్రమలు రావడానికి కేంద్రం మద్దతు లభిస్తుంది. ఎన్ డీఏ ప్రభుత్వంలో శాంతి భద్రతలు ఉండటంతో పెద్దఎత్తున అభివృద్ధి సాధించడానికి ఆస్కారమేర్ప డుతుంది. 3. ప్రభుత్వాల కొనసాగింపు చాలా ముఖ్యం. గుజ రాత్, ఒడిశా రాష్ట్రాలు ప్రభుత్వాల కొనసాగింపు వల్ల పెద్దఎత్తున అభివృద్ధి సాధించాయి. బీహార్ లో జంగిల్ రాజ్ పాలన పోయి నితీష్ కుమార్ ప్రభుత్వం వచ్చాక శాంతి భద్రతలు బాగుండటంతో పాట్నా ఎంతో అభివృద్ధి సాధించిందని బీహార్ ఇండస్ట్రీ అసోసియేషన్ నాయకులు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో మా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త నినాదం ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే మైక్రో, స్మాల్, మీడియం పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నారు. బీహార్ లో ఒక పార్టీ ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని చెబుతోంది. ఆచరణ సాధ్యం కాని హామీలను బీహార్ యువత నమ్మవద్దు. ఎన్ డీఏ భాగస్వామిగా చెబుతున్నాం. రాష్ట్రాలు బలంగా ఉంటేనే భారత జాతి బలోపేతమవుతుంది. ప్రధాని మోడీజీ బీహార్ రూపురేఖలు మార్చేశారు. డబుల్ ఇంజన్ సర్కారు కారణంగానో బీహార్, ఏపీలకు కేంద్రంనుంచి పెద్దఎత్తున నిధులు లభిస్తున్నాయని మంత్రి లోకేష్ చెప్పారు. విలేకరుల సమావేశంలో బీహార్ స్టేట్ మీడియా విభాగం హెడ్, ఎమ్మెల్సీ సంజయ్ మయూక్, పార్లమెంటు సభ్యులు సానా సతీష్, గంటి హరీష్, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగులతో ఎలాంటి నష్టం జరగనీయద్దు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, నవంబర్ 9: ఏనుగుల వలన ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆదివారం పలమనేరు మండలంలోని ముసలిమడుగు కుంకి ఏనుగుల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లాలో ఒకరోజు పర్యటన భాగంగా ఉప ముఖ్యమంత్రి కి హెలిపాడ్ నందు అధికారులు అనధికారులు స్వాగతం పలికారు స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యేలు చిత్తూరు గురజాల జగన్ మోహన్, పూతలపట్టు మురళీమోహన్, స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, చూడ చైర్మన్ కటారి హేమలత, జిల్లా ఎస్పీతుషార్ దూడి, డీఎఫ్ఓ సుబ్బరాజు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు, అనంతరం హనుమాన్ ప్రాజెక్ట్ అంశంపై లైన్ డిపార్ట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, వన్యప్రాణుల అదనపు అధికారి శాంతి ప్రియ పాండే, అటవీ సంరక్షణ అధికారి అనంతపురం సర్కిల్ ఆర్ యశోద భాయి. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ మానవ-ఏనుగుల సంఘర్షణ ను సమర్థవంతంగా నిర్వహించడానికి, అడవి ఏనుగులను మార్గనిర్దేశం చేయడానికి, నియంత్రించడానికి మరియు సురక్షితంగా అడవికి తరిమికొట్టడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన శిక్షణ పొందిన కుంకి ఏనుగులు-పెంపుడు ఏనుగుల అత్యవసర అవసరాన్ని అటవీ శాఖ గుర్తించిందని తెలిపారు. 2020-21 మరియు 2025-26 మధ్య, ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ అటవీ విభాగాలు, ముఖ్యంగా చిత్తూరు-పలమనేరు-కుప్పం ప్రకృతి దృశ్యంలో, పునరావృతమయ్యే మానవ-ఏనుగుల సంఘర్షణ సంఘటనలను ఎదుర్కొన్నాయి. ఈ కాలంలో, ఏనుగుల దాడి కారణంగా 23 మానవ ప్రాణాలు, 34 పశువులు మరియు 4,000 ఎకరాలకు పైగా పంటలు నాశనమయ్యాయి, మొత్తం పరిహారం చెల్లింపు రూ. 426 లక్షలకుమించిపోయింది.అటవీప్రాంతం అంచున ఉన్న అనేక గ్రామాలకు, ఈ సంఘర్షణ రోజువారీ జీవితంలో ఒక భాగమైంది. 2025 మే 21న, శిక్షణ పొందిన నాలుగు కుంకి ఏనుగులు - కృష్ణ, అభిమన్యు, దేవ, మరియు రంజన్ - కర్ణాటక నుండి రప్పించబడి ముసలమడుగులో ఉంచబడ్డాయి. అదనంగా, రెండు రాష్ట్ర ఏనుగులు, జయంత్ , వినాయక్‌లను నానియాల ఏనుగు శిబిరం నుండి బదిలీ చేశారు, తద్వారా తక్షణ క్షేత్ర స్పందన సామర్థ్యం గల ఆరు ఏనుగుల బృం దాన్ని ఏర్పాటు చేశారు. వన్యప్రాణులను సం రక్షించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని పేర్కొన్నారు. హనుమాన్ ప్రాజెక్టు లైన్ డిపార్ట్మెంట్లో అందరూ పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. శిక్షణలో కుంకీ ఏనుగులు చూపుతున్న మెలకువలు, ఇటీవల జరిగిన ఆపరేషన్ల తీరును అధికారులు వివరిం చారు. ఈ సందర్భంగా కుంకీ ఏనుగులు ప్రత్యేకంగా చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. క్రమ బద్ధంగా కుంకీ ఏనుగులు వరుసగా వస్తూ ఘీంకారం చేస్తూ పవన్ కళ్యాణ్ కు సెల్యూట్ చేశాయి. అనంతరం అడవిలో లభ్యమయ్యే వివిధ రకాల కలపను ఏనుగుల సహాయంతో ఎలా బయటకు తీసుకువచ్చేది ఏనుగుల చేత ప్రదర్శింపజేశారు. మానవ, ఏనుగుల మధ్య ఘర్షణ తలెత్తినప్పుడు మదపుటేనుగుల గుంపు, నివాసాలు, పంట పొలాల వైపు వస్తున్నప్పుడు వాటిని ఎలా నియంత్రించాలో ప్రత్యక్షంగా కుంకీ ఏనుగుల చేత చేయించిన ప్రదర్శన ఆకట్టుకుంది.

# విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణ

● ఆరు లైన్ల రహదారికి డీపీఆర్ తయారు చేసిన కన్సల్టెన్సీ ● నివేదికపై అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధులు ● పరిశీలన చేసినా మార్పులు చేయాలని ఆదేశించిన మంత్రి మంత్రి జనార్ధన్ రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో మరో జాతీయ రహదారి విస్తరణకు కసరత్తు జరుగుతోంది. విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే కన్సల్టెన్సీ సంస్థ డీపీఆర్ తయారు చేసింది. ఈ ప్రతిపాదిత డీపీఆర్ మీద గత బుధవారం స్టేక్ హోల్డర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పలు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. రహదారి విస్తరణ కష్టమయ్యే ప్రాంతంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. అలాగే డీపీఆర్‌లో అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ల ప్రస్తావన లేకపోవటంతో అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో జాతీయ రహదారి విస్తరణ దిశగా అడుగులు పడుతున్నాయి. మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదిత డీపీఆర్ మీద ఏపీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఇటీవల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి విస్తరణపై ఇటీవల జరిగిన స్టేక్ హోల్డర్స్ సమావేశంలో .. జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు వ్యక్తం చేసిన అంశాలపై జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులను వివరణ అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే.. మచిలీపట్నం విజయవాడ ప్రతిపాదిత డీపీఆర్‌లో బెంజ్ సర్కిల్, ఔటర్ రింగ్ రోడ్ మధ్య అండర్‌పాస్‌లు లేదా ఫ్లైఓవర్‌ల ప్రస్తావన లేకపోవడం పట్ల మంత్రి జనార్ధన్ రెడ్డి విస్మయం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ల నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి చేర్చాలని అధికారులకు సూచించారు. మరోవైపు విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారి ఆరు లైన్ల విస్తరణ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదిత డీపీఆర్ మీద గత బుధవారం స్టేక్ హోల్డర్స్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుత డీపీఆర్ డిజైన్ మీద.. అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. బెంజ్ సర్కిల్, చిన్న ఓగిరాల మధ్య ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడానికి మార్పులు చేయాలని సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అలాగే ప్రస్తుత డీపీఆర్‌లో వాహన అండర్‌పాస్‌లు లేవని , మెట్రో రైలు అధికారులతో సంప్రదించి 3 ప్రత్యామ్నాయ డిజైన్‌లను సిద్ధం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీటితో పాటుగా విజయవాడ నుంచి పెనమలూరు వరకు మెట్రో లైన్ ప్లాన్ చేస్తే, పైన మెట్రో, కింద రోడ్డు ఉండేలా డబుల్ డెక్కర్ నిర్మాణంగా రూపొందించాలని ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు సూచించారు. మరోవైపు శివారు ప్రాంతాలు, పోర్టు ఏరియాల నుంచి వాహనాల రాకపోకలు పెరుగుతున్న నేపథ్యంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపడితే బాగుంటుందనే అభిప్రాయాలు కూడా సమావేశంలో వ్యక్తమయ్యాయి. అలాగే 65వ నంబర్ జాతీయ రహదారి, జాతీయ రహదారి -16 మధ్య మెరుగైన అనుసంధానానికి కొత్త లింక్ రోడ్లు, అండర్‌పాసులు, స్ట్రీట్ లైట్లు, జంక్షన్లు నిర్మించాలని ప్రజాప్రతినిధులు సూచించారు. మరోవైపు విజయవాడ - మచిలీపట్నం మధ్య 64 కిలోమీటర్ల మేరకు రహదారి ఉంది. అయితే ఈ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలని అధికారులు ఆలోచనలు చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో 62 కిలోమీటర్లు, ఎన్టీఆర్ జిల్లాలో 2 కిలోమీటర్లు మేరకు రహదారి విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. అయితే బెంజ్ సర్కిల్ నుంచి కానూరు వరకు ఆరు వరుసలుగా రహదారిని విస్తరించేందుకు అవకాశాలు లేవు. ఈ నేపథ్యంలో 12 కిలోమీటర్ల మేరకు ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచిస్తున్నారు. అయితే కన్సల్టెన్సీ తయారు చేసిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలో ఈ ఎలివేటెడ్ కారిడార్ ప్రస్తావన లేదు. దీంతో తాజాగా ఈ ప్రతిపాదనలు చేర్చాలని స్థానిక ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. ఈ ప్రతిపాదనలను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు.. కేంద్ర కార్యాలయానికి పంపిస్తారు. అక్కడి నుంచి అనుమతి వచ్చిన తర్వాతే.. ఈ ప్రాజెక్టు పనులు పట్టాలెక్కనున్నాయి.

# విశాఖ పెట్టుబడుల సదస్సుతో 7.2 లక్షల ఉద్యోగాలు



కనిగిరిః ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం లింగన్నపాలెంలో ఈనెల 11న జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రిలి

● రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ధ్యేయం ● రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చేందుకు దేశ, విదేశాలకు బాబు లోకేశ్ ● వెనుకబడిన కనిగిరి ప్రాంతంలో ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ఏర్పాటు శుభపరిణామం ● వైసీపీ హయాంలో ప్రకాశం జిల్లాలో జరిగిన అభివృద్ధి శూన్యం ● మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

ప్రకాశం/ కనిగిరి, నవంబర్ 09 : రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలంలో ఈనెల 11న జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు స్థానిక శాసనసభ్యుడు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి ఆదివారం నాడు మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై మంత్రి అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి మాట్లాడుతూ..వెనుకబడిన కనిగిరి ప్రాంతంలో ఎం.ఎస్.ఎం.ఈ పార్కులు, బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటుచేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఈనెల 11 న పీసీ పల్లితో పాటు రాష్ట్రంలో మరి కొన్ని ఎం.ఎస్.ఎం.ఈ పార్కులు పర్చువల్ గా ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. నిరుద్యోగ రహిత ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ కాలికి బలపం కట్టుకొని దేశ విదేశాల్లో పర్యటిస్తున్నారన్నారు. లోకేశ్ దీపావళి పండుగ నాడు కూడా కుటుంబ సభ్యులతో గడపకుండా పెట్టుబడుల కోసం విదేశాల్లో తిరుగుతూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నారు. విశాఖలో పెట్టుబడుల సదస్సు ద్వారా 7.2 లక్షల ఉద్యోగుల కల్పన దిశగా ఎంఓయూలు కుదుర్చుకోనున్నాం. వెనుకబడిన ప్రకాశం జిల్లా అభివృద్ధికి మార్కాపురం కేంద్రంగా జిల్లా, త్వరితగతిన వెలుగొండ పూర్తికి ప్రత్యేక ప్రణాళికలతో జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి లోకేష్ కి జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.



# రాష్ట్రాలు బలోపేతమైతేనే దేశాభివృద్ధి సాధ్యం!

- ప్రభుత్వాల కొనసాగింపుతోనే రాష్ట్రాల అభివృద్ధి
- డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్ వల్లే ఏపీకి భారీ పెట్టుబడులు
- అవినీతిరహిత, కమిట్ మెంట్ లీడర్ షిప్ వల్లే బీహార్ అభివృద్ధి
- బీహార్ పారిశ్రామికవేత్తలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశాల్లో మంత్రి నారా లోకేష్

పాట్నా: రాష్ట్రాలు బలోపేతమైతేనే దేశం అభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాట్నాలో బీహార్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ భేటీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... దేశప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. దీంతో గత పదేళ్లుగా భారతదేశం అనూహ్యంగా అభివృద్ధి చెందింది. అదేవిధంగా బీహార్ కూడా నితీష్ కుమార్ కు ముందు, తర్వాత అన్నవిధంగా అభివృద్ధి సాధించింది. సమర్థవంతమైన నాయకత్వంవల్లే బీహార్ అభివృద్ధి సాధిస్తోంది. లీడర్ షిప్ ట్రాక్ రికార్డుతోపాటు శాంతిభద్రతలు, మహిళల భద్రత, అవినీతి రహిత పాలనే ఇందుకు కారణం. కేంద్ర, రాష్ట్ర సత్సంబంధాల విషయంలో ఏపీ, బీహార్ లకు సారూప్యతలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ బులెట్ సర్కారు కారణంగా వేగవంతంగా అభివృద్ధి చెందుతోంది. చిన్న రాష్ట్రమైనప్పటికీ ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం వల్లే మా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయి. భారత్ లో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఏపీకి రావడానికి ప్రధాని మోదీతోపాటు కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీవైష్ణవ్ ల సహకారం కూడా కీలకంగా ఉంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పాజిటివ్ లీడర్ షిప్, ట్రాన్స్‌ఫర్మేషన్ లో మార్పుల కారణంగా కేవలం 12నెలల్లో ఏపికి గూగుల్ సంస్థను రప్పించగలిగాం. అలాగే దేశంలో అతిపెద్ద ఉక్కుపరిశ్రమను ఆర్సెలర్స్ మిట్టల్ ఏపీలో ఏర్పాటు చేయబోతోంది. వారిని రాష్ట్రానికి ఆహ్వానించినప్పుడు మూడు ప్రధాన సమస్యలు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధానితో మాట్లాడటంతో వెనువెంటనే ఆ మూడు సమస్యలు పరిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ ను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఇందుకోసం మా ముఖ్యమంత్రి విజన్ 2047 డాక్యుమెంట్ ను రూపొందించి, లక్ష్యాలను నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వం పీపీఏలను రద్దుచేయడం వల్లే ఈసారి పెట్టుబడుల సాధనకు పడిరెట్లు కష్టపడాల్సి వస్తోంది. రాష్ట్రాలు వేగవంతమైన అభివృద్ధి సాధించాలంటే లీడర్ షిప్ ట్రాక్ రికార్డుతోపాటు ప్రభుత్వాల కొనసాగింపు కూడా ముఖ్యం. గుజరాత్, ఒడిస్సా రాష్ట్రాల ప్రభుత్వాల కొనసాగింపు వల్ల పెద్దఎత్తున అభివృద్ధి సాధించాయి. గత ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాపై ఎంతో నమ్మకంతో 94శాతం సీట్లతో మమ్మల్ని గెలిపించారు. ఏపీలో యువతకు ఉద్యోగాలు కల్పించడం ప్రస్తుతం మా ముందున్న ప్రధాన లక్ష్యం. ఇందుకోసం అహర్నిశలు కష్టపడుతున్నాం. త్వరలో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా పార్టనర్ షిప్ సమ్మిట్ నిర్వహించబోతున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీహార్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ నాయకులు రాంజీ, గోయంకా, మాజీ ఎంపి జివిఎల్ నరసింహారావు, రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు, బీహార్ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. లివబుల్ వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్ ప్రెన్యూర్ లక్ష్యంతో ముందుకు సాగుతున్నాంని పాట్నాలో బీహార్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బీహార్ లో మొదటిసారి పర్యటిస్తున్నాను, ఏపీ మంత్రిగా బీహార్ కు



రాలేదని భారతీయుడిగా వచ్చానన్నారు. ప్రధాని మోదీ గారు, ముఖ్యమంత్రి నితీష్ గారి సమర్థ నాయకత్వంపై నమ్మకముందన్నారు. బీహార్ లో ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఇక్కడి ప్రజలను కోరేందుకు వచ్చాను. ఏపీలో అభివృద్ధి కోసం ఎన్డీయేను 94శాతం స్ట్రైక్ రేట్ తో ప్రజలు గెలిపించారు. బీహార్ లో కూడా ఇదే విధమైన ఫలితాలు పునరావృతం కావాలని కోరుకుంటున్నాను. ఎన్డీయే భాగస్వామిగా, దేశ పౌరుడిగా ఇది నా బాధ్యత. ఏపీలో వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్ ప్రెన్యూర్ లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. ఇక్కడ ప్రతిపక్షం ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం అని మాట్లాడుతున్నారు. ఇది సాధ్యం కాదు. బీహార్ లో మరోసారి ఎన్డీయే విజయం సాధిస్తుందని అన్నారు.

# సులభతర దర్శనానికి ఏర్పాట్లు

- ఎలాంటి తొపులాటలూ లేకుండా పక్కా ప్రణాళిక చేసుకోండి
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- కార్తీకమాసం మూడో సోమవారం ఏర్పాట్లపై

: మంత్రి అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం : కార్తీకమాసం పర్వదినం మూడో సోమవారం సందర్భంగా జిల్లాలోని వివిధ శైవక్షేత్రాలకు పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో, భక్తుల రద్దీకి తగ్గట్టు సమగ్ర ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగంలోని కీలక అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ప్రధాన దేవాలయాలైన శ్రీముఖలింగం, ఉమా రుద్ర కోటేశ్వరాలయం, శ్రీ ఎండల మల్లికార్జున స్వామి ఆలయం, శ్రీకూర్మం, అరసవల్లి వంటి ప్రముఖ శైవ, వైష్ణవ క్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు చేరుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో, క్యూలైన్లు, ట్రాఫిక్, విశ్రాంతి సదుపాయాలు, చిన్నపిల్లలతో వచ్చే మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. భద్రత, రవాణా, ఆరోగ్య సేవలు, శానిటేషన్ వంటి అంశాల్లో పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, దేవాదాయ శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసి నిర్విరామంగా పనిచేయాలని సూచించారు. గత సంవత్సరాల అనుభవాలను పరిగణలోకి తీసుకొని, ఎక్కడా భక్తులకు ఇబ్బంది కలగకుండా మరింత మెరుగైన భద్రత, సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో అపశృతి..



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పలమనేరు పర్యటనలో అపశృతి చోటుచేసు కుంది. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ తిరుగు ప్రయా ణంలో ఇందిరానగర్ సమీపంలో పవన్ ను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున గుమిగూడారు. దీంతో పోలీసులు అదుపుచేసే క్రమంలో హేమలత అనే మహిళ కింద పడిపోవడంతో కాలు విరిగింది.
హుటాహుటిన పలమనేరు ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

# అభివృద్ధిలో భాగస్వామ్యులు కండి

- రూ. 1081 కోట్లతో గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాం
- ప్రజలపై భారం పడకుండా పీపీపీ మోడల్‌తో రహదారుల అభివృద్ధికి చర్యలు
- రూ. 2,500 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు చేపట్టాం
- వెయ్యి కోట్ల పనులకు టెండర్లు పిలిచాం
- రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి





అమరావతిః రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కార్పొరేషన్ సభ్యులు పూర్తి సహకారం అందించాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. నగరంలోని ఆర్ బి ఇఎన్ సీ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్స భ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. లిఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....లి గత ప్రభుత్వం రహదారులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, గత ఐదేళ్లలో రోడ్లను కనీసం రెన్యువల్ కూడా చేయకపోవడంతో రాష్ట్రంలో వేల కి.మీ రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 5 నెలల కాలంలోనే రూ. 1,081 కోట్ల నిధులతో రాష్ట్రాన్ని గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దామన్నారు. దీనివల్ల కూటమి ప్రభుత్వం, ఆర్ అండ్ బి శాఖపై ప్రజల్లో సానుకూలత నెలకొందన్నారు. ఇటీవలి తుపాన్ ప్రభావంతో రాయలసీమ ప్రాంతంలో కొంత మేర రహదారులు బాగానే ఉన్నప్పటికీ, ఉత్తరాంధ్ర, కోస్తా, కృష్ణ, గుంటూరు జిల్లాలలో పాడైన రహదారులపై దృష్టి పెడుతున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రహదారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గతంలో అధ్వానంగా ఉన్న రాష్ట్ర రహదారులకు నేడు మహర్దశ వచ్చిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దాదాపు రూ. 2,500 కోట్ల మేర రహదారుల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మరో రూ.1000 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచి అతి త్వరలో పనులు చేపట్టనున్నామని మంత్రి వివరించారు. ఆర్డీసీ సభ్యులపై రోడ్ల బాధ్యత ఉందని, స్థానికంగా ఆయా సభ్యుల పరిధిలో ఉన్న రహదారుల సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆర్థిక సమస్యలను సమన్వయ పరుచుకుంటూ, నిధులను సమీకరించి రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. రహదారులకు సంబంధించి అనునిత్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షలు నిర్వహిస్తూ ఎన్ డి బి, నాబార్డ్ వంటి బ్యాంకులు ద్వారా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి)మోడల్ తో ప్రజలపై భారం పడకుండా రహదారులను అభివృద్ధి చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీ ఆర్డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ.... నూతన సభ్యులు వారి పరిధిలో రహదారులను పరిరక్షిస్తూ సమస్యలు ఎదురైతే మంత్రి దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సభ్యులు భాగస్వామ్యులు అయి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని చైర్మన్ సభ్యులను కోరారు. అనంతరం మంత్రి సమక్షంలో 16 మంది రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఆర్డీసీ) సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపి, శాలువాతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆర్డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఏపీ ఆర్డీసీ ఎండి ఎల్. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. లి(సహాయ సంచాలకులు, రాష్ట్ర సమాచార కేంద్రం, విజయవాడ వారిచే జారీ.

# మంత్రి కాన్వాయ్‌కే అడ్డుపడ్డ ఆటో

- ఆపి చెక్ చేసిన మంత్రి సబిత
- తాగి ఆటో నడుపుతున్నట్టు గుర్తించిన సెక్యూరిటీ
- ప్రమాదం ఆటోలో ఉన్న వారికి ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిదని ఆగ్రహం
- తక్షణం చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశం



శ్రీ సత్య సాయి జిల్లా : మంత్రి ప్రయాణిస్తున్న కారుకు ఆ ఆటో డ్రైవర్ సైడ్ ఇవ్వలేదు పోలీస్ ఎస్కార్ట్ వాహనం సైరన్ వేసినా ఆ ఆటో డ్రైవర్ చెవిన పడ లేదు. ఇంకేముంది మంత్రి గారికి చిర్రెత్తుకొచ్చింది రోడ్డుపై అడ్డదిడ్డంగా తిరుగుతున్న ఆటోను ఆపి కారులో నుంచి దిగిన మంత్రి ఆటో డ్రైవర్ను చెడామడా తిట్టేశారు. ఆ తర్వాత చూస్తే.. వాడు ఫుల్లుగా మద్యం తాగినట్లు అర్థమైంది. వివరాల్లోకి వెళ్తే.. శ్రీ సత్య సాయి జిల్లాలో మంత్రి సవితకు ఓ ఆటో డ్రైవర్ పై కోపం వచ్చింది. పెనుకొండ నుంచి అనంతపురం వస్తున్న మంత్రి సవిత కాన్వాయ్కు ఆటో డ్రైవర్ అడ్డు తగిలాడు. సైరన్ కొట్టానా ఆటో డ్రైవర్ బాలన్న మంత్రి కాన్వాయ్కు సైడ్ ఇవ్వలేదు. ఆఖరికి పోలీస్ ఎస్కార్ట్ వాహనంతో ముందుకు వెళ్లే ప్రయత్నం చేసినా కూడా రోడ్డుపై అటు ఇటు అడ్డంగా ఆటో తిప్పుతూ కంగారు పెట్టాడు ఏకంగా మంత్రి ప్రయాణిస్తున్న కారునే ఢీకొట్టబోయాడు ఆటో డ్రైవర్. కాసేపటికి ఆటోను ఓవర్ టేక్ చేసిన మంత్రి సవిత. కారులోంచి దిగిన ఆటో డ్రైవర్ బాలన్నపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది ఫుల్లుగా మందు తాగి ఉన్న ఆటో డ్రైవర్ బాలన్న పరిస్థితి చూసి మంత్రి సవితకు మరింత కోపం వచ్చింది. ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకొని సోయిలో లేకుండా మద్యం తాగి ఆటో నడుపుతున్న బాలన్నపై మంత్రి సవిత సీరియస్ అయ్యారు మద్యం తాగి ఆటో నడిపి ప్రమాదానికి గురైతే ఎవరిది బాధ్యత అంటూ అతని డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని రోడ్డుపైనే క్లాస్ పీకారు. వెంటనే పోలీసులను పిలిచి పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లాలని మంత్రి సవిత ఆదేశించారు. వీడెవడండీ బాబు రోడ్డుపై వెళ్తున్న మంత్రికే చుక్కలు చూపించాడు ఆటో డ్రైవర్ అనుకుంటున్నారు రోడ్డుపైన వెళ్లే వాహనదారులు.

## జనసేన అధికారిక 'ఎక్స్' ఖాతా హ్యాక్..

### వరుసగా అనుమానాస్పద పోస్టులు

అమరావతి : జనసేన పార్టీ అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) అకౌంట్ హ్యాక్ అయింది. శనివారం రాత్రి నుంచి జనసేన ఎక్స్ ఖాతా నిలిచిపోయింది. ఈ అకౌంట్ లో షేర్ మార్కెట్ కు సంబంధించిన పోస్టులు కనిపిస్తున్నాయి. సైబర్ దాడిని నియంత్రించేందుకు పార్టీ సోషల్ మీడియా విభాగం పనిచేస్తుంది. గుర్తు తెలియని సైబర్ నేరగాళ్లు జనసేన ఎక్స్ ఖాతాను నియంత్రణలోకి తీసుకున్నారు. ఆదివారం ఉదయం వరకు ఖాతా సైబర్ నేరగాళ్ల ఆధీనంలోనే ఉన్నట్లు తెలుస్తోంది. జనసేన లోగో, కవర్ పేజీ తొలగింపు డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తిరుపతి జిల్లా పర్యటన ఫొటోలు, సమాచారాన్ని జనసేన శనివారం పోస్టు చేసింది. ఈ పోస్టు తర్వాత ఎక్స్ ఖాతాలో వేరే పోస్టులు వస్తున్నాయి. అధికారిక ఖాతా లోగో, కవర్ పేజ్ తొలగించిన సైబర్ కేటుగాళ్లు.. వేరే పోస్టులు పెడుతున్నారు. హ్యాకర్లు ఇన్వెస్ట్మెంట్స్, ట్రేడింగ్స్ కు సంబంధించిన పోస్టులను రీట్వీట్ చేస్తున్నారు. దీంతో జనసేన మద్దతుదారులు ఆందోళన చెందుతున్నారు. సైబర్ దాడిపై జనసేన అధికారంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. పునరుద్ధరణకు ప్రయత్నాలు ఎక్స్ ఖాతా హ్యాకింగ్ కు గురవ్వడంతో జనసేన నాయకత్వం అప్రమత్తమైంది. వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. హ్యాకర్ల నుంచి ఖాతాను తిరిగి పొందేందుకు పార్టీ సాంకేతిక బృందం ప్రయత్నిస్తునట్లు సమాచారం. ఈ వ్యవహారంపై జనసేన అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీని వెనుక ఏదైనా రాజకీయ కుట్ర ఉందా అనే కోణంలో చర్చ మొదలైంది. పార్టీ ఎక్స్ ఖాతా హ్యాకింగ్ పై అధికారిక ప్రకటన విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం.

# అన్నవరంలో భక్తుల నిలువు దోపిడీ

- బహుమతి పేరుతో వ్రత పురోహితుల దందాపై అధికారుల చోద్యం
- ఫలితం దక్కాలంటే... అంటూ బెదిరింపులకు దిగుతున్న వైనం
- అన్నవరం స్వామి గర్భగుడిలోనూ వైదిక ఆలయం నియమావళి పాటించరా?
- పళ్ళాల్లో దక్షిణలకే ప్రాధాన్యం ఇస్తున్న తీరుపై భక్తుల ఆందోళన
- బరితెగింపులో... ఆలయ అధికారులకు లక్షల్లో వాటాలందుతున్నట్టు గుసగుస
- సత్యనికేతన్ సత్రంలో మద్యం బాటిళ్ళు కనిపించడంతో - అన్నవరం సత్యనారాయణ స్వామి ప్రతిష్టకు భంగం
- గత ఈవో ఆజాద్ వ్రత పురోహితులకు జారీ చేసిన సర్క్యులర్ అటకెక్కించిన నేటి అధికారులు




ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : అన్నవరం సత్యనారాయణస్వామి కొండపై స్వామి సన్నిధిలో వ్రతం చేసిన ఫలితం పూర్తిగా దక్కాలంటే దానాలు చేయాల్సిందేననే విధంగా వ్రత పురోహితులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని భక్తులు వాపోతున్నారు.. వ్రతం ఆచరించే భక్తుల నుంచి ఆఖరు నిమిషంలో భూదానం, గోదానం, వస్త్ర దానం వంటి కార్యక్రమాల పేర్లతో అదనంగా బహుమతి అంటూ వ్రత పురోహితులు డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇవ్వకపోతే ఫలితం దక్కదని బెదిరిస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. వ్రతం టిక్కెట్ ధర కాకుండా అదనంగా రూ.500 నుండి రూ.1000 వరకు మైకుల్లో డిమాండ్ చేస్తున్నారని భక్తులు చెబుతున్నారు. భక్తులు వ్రతం కోసం కొనుగోలు చేసే టిక్కెట్ ధరలోనే వ్రత పురోహితులకు చెల్లించవలసిన మొత్తం కలిపి ఉంటుంది. 2021 నుంచి 30 శాతం కమీషన్ను 40 శాతానికి పెంచారు. ఇది ఎండోమెంట్స్ చట్టానికి వ్యతిరేకం... మరియు ఆ సత్యదేవునికి ఆదాయానికి గండి కొట్టడమే అనే ప్రచారం జరుగుతుంది.. అయినా భక్తుల నుంచి వ్రత పురోహితులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. మరోవైపు అంతరాలయ అర్చకులు పళ్ళాల కలెక్షన్లతో హుండీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు ... అన్నవరం సత్యదేవుని ఆలయంలో అర్చకులు - వ్రత పురోహితులు భక్తుల నిలువు దోపిడీపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో **అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...**

అన్నవరం వీరవెంకట సత్యనారాయణస్వామి ఆలయం రత్నగిరి కొండపై ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక దేవాలయం... పిలిస్తే పలికే దైవంగా భక్తుల ప్రగాఢమైన విశ్వాసాన్ని పొందుతున్న శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామి సన్నిధిలో ఇంటిదొంగల బెడద రోజురోజుకూ పెరిగిపోతోంది. దేవాలయాలను, వాటి పరిధిలోని ఆస్తులను, వైదిక ఆగమ ధర్మాలను, శ్రీ మంత్రి పాద్విభూతి వైకుంఠ మహా నారాయణ యంత్రం ధర్మాలను కాపాడాల్సిన కార్యనిర్వహణాధికారి, ఇతర అధికారులు ఒక్కటిగా అర్చకులు, వ్రతపురోహితులతో జతకట్టి భక్తుల మీద...వారి విశ్వాసాల మీద పెద్దయెత్తున దందా చేస్తూ... సత్యదేవుని సొమ్ములను కైంకర్యం చేస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా మహా పుణ్యమాసం కార్తీకమాసంలో అర్చకులు, వ్రత పురోహితులు అన్నవరం స్వామి దేవాలయంలో చేస్తున్న దందా అంతో ఇంతో కాదట... రూ. కోట్లలో దోపిడీ చేస్తున్నారని చెబుతున్నారు. అంతటా దళారీ వ్యవస్థ తో దోపిడీ సాగుతోంది... ఎక్కడెక్కడినుంచో భక్తులు సత్యదేవుని వ్రతం చేసుకోవడానికి వస్తుంటే, ఆఖరి క్షణంలో మైకులో బహిరంగంగా 300 మంది బ్రాహ్మణులకు అన్నదానం, వస్త్రదానం, భూదానం చేస్తే వ్రత ఫలితం దక్కుతుందని... ఇది మహాపుణ్యమని రూ.501 నుంచి రూ.1116లు పైగా ఎంత్కైనా దానం చేయవచ్చునని భార్యాభర్తలు కలిసి ఇవ్వాలని చెబుతూ భక్తుల నుంచి దోచుకోవడం ఇక్కడ బహిరంగ రహస్యం.

సత్య దేవుని అంతరాలయ సన్నిధిలో హుండీలో పడాల్సిన భక్తుల దక్షిణలను అర్చకులు తమ చేతి పళ్ళాలవాటంతో దేవుని సొమ్మును దారి మరలిస్తుండడంపై భక్తులు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ కార్యాలయ అధికారులు వాటాల మత్తులో అర్చకులకు వత్తాసు పలుకుతున్నారు. సీసీ కెమెరాలు ఉన్న చూసిన దాఖలాలు లేవు... అంత దోపిడీ నే... ఎంత ఘోరంగా ఉందంటే పళ్ళాలు మొత్తం నోట్ల కట్టలతో నిండిపోతున్నాయి. ఆలయ సన్నిధిలో శఠగోపం పెట్టాలంటే రూ.500 నోటు పళ్ళాల్లో వెయ్యాల్సిందే...గర్భగుడిలో జరిగే అవినీతి అక్రమాలు మరింత పెరుగుతున్నాయని పేద భక్తులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు లక్షల్లో వాటాలు పుచ్చుకుంటుండటంతో తామేం చేసినా చెల్లుతుందిలే అన్న ధీమాతో అర్చకులు, వ్రత పురోహితులు బహిరంగంగానే సిసి కెమెరాలు, ఆడియో రికార్డర్లు ఉండగానే అవినీతికి పాల్పడుతూ భక్తుల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ నిలువు దోపిడీ కి గురిచేస్తూ... దేవుని సొమ్ములు కైంకర్యం చేస్తున్నారు.

నిత్యకళ్యాణ మండపంలో అరాచకం -మైక్ లోనే డిమాండ్ చేస్తూ అక్రమ వసూళ్లు

అన్నవరం శ్రీ సత్యనారాయణస్వామివారి దేవస్థానంలో నిత్యకళ్యాణ మండపంలో కళ్యాణం కోసం ఆదివారం వచ్చిన భక్తుల్ని నిలువు దోపిడీతో వ్రత పురోహితులు అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. వ్రత పురోహితులు... సిసి కెమెరాలు, ఆడియో రికార్డర్లు ఉండగా నిస్సిగ్గుగా కళ్యాణం చేసుకున్న భక్తులను భయభ్రాంతులకు గురిచేశారు. వ్రత పురోహితులకు రూ.501 నుండి రూ.1116 చదివించాలని భూదానం, వస్త్రదానం, గోదానప్పుడే కళ్యాణం లేదా వ్రతం చేసిన ఫలితం వస్తుందని మైకుల్లో చెబుతూ మరీ అరాచకంగా అక్రమ వసూళ్లకు పాల్పడతారు.ఎంత జరుగుతున్న కార్యనిర్వాహణాధికారి సుబ్బారావు ఏం చేస్తున్నారని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఆదివారం కళ్యాణ మండపంలో చివరి క్షణంలో ఏం జరిగింది... మైకుల్లో ఎంత డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేశారో అన్నీ ఘట్టాల సీసీటీవీ ఫుటేజ్ , ఆడియోల రికార్డులు వుంటాయి. భక్తుల సమక్షంలో సిసి టివి, వాయిస్ రికార్డులు



తనిఖీలు చేసి భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న వ్రత పురోహితులపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఆ డిమాండ్ స్వీకరించి సిసి టివి ఫుటేజ్ **చూడగలరా ఈవో సుబ్బారావు...అన్నది ఆయన విజ్ఞతకే వదిలేద్దాం...**

**ద్వితీయ శ్రేణి వ్రత పురోహితుడు పై గతంలో సస్పెన్షన్..**

దేవస్థానంలో ద్వితీయ శ్రేణి వత పురోహితుడిగా పనిచేస్తున్న సరోజ శర్మను అప్పుడు తాత్కాలికంగా విధుల నుంచి తొలగిస్తూ ఈవో త్రినాధ రావు ఆదేశాలు జారీ చేశారు. రూ 800 వ్రత మండపంలో అప్పటి ఆదివారం నాడు ఓ భక్తుడు వ్రతం చేయించుకోక అతని నుంచి డబ్బులు డిమాండ్ చేసినందుకు ఈ సస్పెన్షన్ ఆదేశాలు జారీ కాపడ్డాయి.. మరి ఇప్పటి ఈవో సుబ్బారావు ఎందుకు ఈ రకమైన చర్యలు తీసుకోవడం లేదు. పూర్తిగా అవినీతికి గేట్లు ఎందుకు ఎత్తేశారు. వీటికి సమాధానం ఈవో చెప్పాల్సిందే అని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

**40 శాతం కమీషన్గా...**

వ్రత టిక్కెట్ల ఆదాయం నుంచి 40 శాతం కమీషన్గా వ్రత పురోహితులకు ఇవ్వడం చట్ట వ్యతిరేకంగా జరుగుతున్నట్లుగా సమాచారం. ఎక్కడా ఇతర ప్రముఖ దేవాలయాల్లో 30 శాతం మించి ఇవ్వడం లేదు. ఇక్కడే 40 శాతం అనుమతులు ఇచ్చారట. అప్పుడు ఈ ఆదేశాల కోసం ఏం జరిగింది... ఎవరెవరికి ఎంతెంత ఇచ్చారు అన్నది తెల్చాల్సివుంది.. ఇది చట్టవిరుద్ధంగా చేస్తున్నారని, దీనిపై హైకోర్టుకు మాజీ మెంబర్ వెళ్ళనున్నట్లు సమాచారం.

**దేవుడు అందరికీ సమానమేనా..?**

ఎవరికి ఏ బాధ ఉన్నా ఆ భగవంతుడిపై భారం వేస్తూ ఉంటాం. మంచి పనులు చేయాలన్నారు. కుటుంబంలో ఎలాంటి సమస్యలున్నా మనస్సులో స్మరిస్తూ మన కోరికలను కోరుకుంటాం. ఎంతో నమ్మకంతో మనం దేవాలయాలకు వెళ్తుంటాం.. అలాంటి దేవాలయాలే వారికి ఆదాయ మార్గాలుగా మారాయి. భక్తులు వస్తే చాలు అందిన కాడికి వారి నుంచి వివిధ రూపాల్లో వసూలు చేయాలని చూడడమే తప్ప... సేవ చేసేది తక్కువ అన్న విధంగా ఉంది అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయం పనితీరు అని వాపోతున్నారు. ప్రధానంగా అన్నవరం సత్యదేవుని ఆలయంలో పండుగలు వస్తే ఇదే పరిస్థితి తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొబ్బరికాయలు కొనాలన్నా.. దేవుడికి ఏమైనా చెల్లించుకోవాలన్నా కూడా ధరలు భారంగా ఉన్నాయని కన్నీరు మున్నీరు అవుతున్నారు. బాధతో వస్తే తమ మనస్సును నొప్పించి ఇంకా బాధతో పంపిస్తున్నారని వాపోతున్నారు. ఇక్కడి అధికారులు, సిబ్బంది తమ జేబులు నింపుకొనే ఆలోచనలే తప్ప వారి ఉద్యోగం సజావుగా చేయాలన్న ఆలోచన లేదంటూ తెలుపుతున్నారు. ఏ చిన్న పండుగ వచ్చినా అక్కడి సిబ్బందికి 3 పువ్వులు, 6 కాయలు అన్న చందంగా మారిందని అంటున్నారు. ఇప్పటికైనా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్ షాన్మోహన్ కలుగజేసుకొని ఆలయాల్లో దోపిడీ అరికట్టాలని, ధరలు సామాన్యంగా ఉండేలా చూడాలని, వ్రత పురోహితులు, అర్చకుల దోపిడీ లేకుండా ప్రశాంతంగా ఆలయంలో దర్శనాలు జరిగేలా చూడాలని పేద భక్తులు కోరుతున్నారు.

# మాకేమైనా బిచ్చమేస్తున్నారా?

### అధికారులపై టీడీపీ ఎమ్మెల్యే ఆగ్రహం



నెల్లూరుః నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్వపక్షంలో ఉన్నా విపక్షంలో ఉన్నట్టే ప్రవర్తిస్తుంటారు. తన నియోజకవ ర్గానికి రావాల్సిన నిధులు, అందాల్సి న సంక్షేమ కార్యక్రమాలపై ఆయన ఎక్కడా రాజీపడరు. వైసీపీ ప్రభుత్వంలో కూడా ఆయన ఇలాగే నిక్కచ్చిగా వ్యవహరించేవారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి కూడా జిల్లా సమీక్ష సమావేశంలో అధికారులు, సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రైతులకు సాయం అందలేదని ఆయన ఆరోపించారు.

**పశువుల దాణా విషయంలో ఆగ్రహం..**

నెల్లూరు జిల్లాకు కేటాయించిన పశువుల దాణాలో కనీసం ఒక్క టన్ను కూడా నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి కేటాయించలేదని అధికారులపై ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు రూరల్ ని కార్పొరేషన్ లో భాగంగా చూడొద్దని చెప్పారాయన. కేవలం రూరల్ ని ఒక మండలంగా పరిగణిస్తూ తమకి అన్యాయం చేస్తున్నారని చెప్పారు. ఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో కూడా తమపై చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**మంత్రి పదవి దక్కేనా?**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఎప్పట్నుంచో మంత్రి పదవిపై ఆశ ఉంది. వైసీపీ హయాంలో అది నెరవేరలేదు సరికదా, జిల్లాలోనే కాకాణి గోవర్దన్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ కి మంత్రి పదవులు దక్కడంతో ఆయన బాగా హర్ట్ అయ్యారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జగన్ నుంచి దూరం జరిగారు. చివరకు టీడీపీలో చేరి 2024లో గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డ్ సృష్టించారు. ఈసారి కూడా ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. తనతోపాటు వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన ఆనం రామనారాయణ రెడ్డికి పదవి రావడంతో కొన్నాళ్లుగా కోటంరెడ్డిలో అసంతృప్తి ఉందని తెలుస్తోంది. అయితే దాన్ని బయటపడనీయడం లేదు.

**రూరల్‌లో గట్టి ఫౌండేషన్..**

నెల్లూరు రూరల్ లో పార్టీ ఏదయినా అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని మాత్రమే ప్రజలు గుర్తుంచుకునేలా ఆయన పక్కాగా ఫౌండేషన్ వేసుకున్నారు. పార్టీ మారినా తిరిగి అదే నియోజక వర్గం నుంచి గెలిచి చూపించారు. ప్రత్యర్థులు ఎంత బలవంతులైనా కోటంరెడ్డి మాత్రం ఓడిపోకపోవడానికి కారణం అదే. ఈసారి కూడా రూరల్ నియోజకవర్గంలో మరింత గట్టి ఫౌండేషన్ కోసం ప్రయత్నిస్తున్నారు కోటంరెడ్డి. తన తమ్ముడు గిరిధర్ రెడ్డిని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా గిరిధర్ రెడ్డి నేరుగా అక్కడకు వెళ్లి సమస్యలు పరిష్కరించి వస్తున్నారు. దీంతో నెల్లూరు రూరల్ లో కోటంరెడ్డి బ్రదర్స్ హవా కొనసాగుతోంది. పార్టీకంటే అక్కడ కోటంరెడ్డికే ఎక్కువ పలుకుబడి ఉంది. కోటంరెడ్డి ఏ పార్టీలో ఉన్నా ఆయన వెంట నడిచే బలమైన కేడర్ ఉంది. తాజాగా డీఆర్సీ మీటింగ్ లో రూరల్ ప్రజల కోసం ఫైట్ చేశారు కోటంరెడ్డి. పశువుల దాణా విషయంలో అధికారుల్ని నిలదీశారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 10 నవంబర్ 2025

suryaeditpage@gmail.com

## పాడవాటి కథలో నేనో పొట్టివాక్యాన్ని



ఈ కథ ఎప్పటికైనా సంపూర్తివ్వకపోదు
ఏదో ఒక రోజులాగే,
కథ ఎన్నో మలుపులు తిరుగుతుంది.
ఇంకా
అవాంఛిత వాక్యాల్లాంటి పాత్రలు కొన్ని
ఒక్కొక్కటిగా కథనిండా
కమ్ముకుంటాయి.
ఊహకందని ఉక్కిరిబిక్కిరి
మధ్యాహ్నాలు,
మెత్తని చిరు చీకటి సాయంత్రాలు,
ఉల్లిపువ్వు రంగు ఉదయారంభాలు.
నా చుట్టూతా ముసురుకుంటాయి.
నేను వర్తమానాన్నైనందుకు,
రోజులు పాతను సుతారమూ ఇష్టపడనందుకు,
రోజులు రేపటినేమాత్రమూ
విప్పిచెప్పనందుకు,
ఇంకా నేను సంకల్పితంగా
ఇక్కడ కదులుతున్నందుకు,
ముగింపు లేని కథలో
నేనో పొట్టి వాక్యాన్నైనందుకు,
అనూహ్య కథలాంటి
ఈ కాలానికెంతో ఋణపడి ఉంటాను.

**లేదాళ్ళ రాజేశ్వర రావు, 9441873602**

## ఏం చేయాలి?



గుళ్ళూ,బళ్ళు,రోడ్లూ, కూడళ్ళు
ప్రత్యేక రైళ్ళు,సినిమా హాళ్ళు
పబ్లిక్ గ్రౌండ్లు, బస్ స్టాండ్లు
ఒకటేమిటి?
పది మంది కలుస్తామంటే,
ప్రాణాలకు లేదు గ్యారంటీ
నలుగురూ కూడితే ఒక్క చోట,
తప్పనిసరై పోయింది తొక్కిసలాట.
ఆధునికత,సాంకేతికత
మూక తత్వాన్ని ఆపలేని అశక్తత
సమూహపు బాధ్యత నేర్పలేని
సమాజపు నిస్సహాయత.
ఏం చేద్దాం మరి?
ఇద్దరు కలిస్తే రద్దీ అయితే
ఇల్లు దాటడం మానేద్దామా?
ఒంటరిగానే నడుద్దామా?
నిరంతర కర్ఫ్యూ పాటిద్దామా?
నవ నాగరికులం
ఇంతకు మించి ఏం చెయ్యగలం?!

**( వార్త :కాశీబుగ్గ గుడిలో తొక్కిసలాట జరిగి 9 మంది మరణం)**

**- డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. 9440836931**

## నాగసూరి వేణుగోపాల్‌కు 'జ్ఞానజ్యోతి' పురస్కారం

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా, తెలుగు సాహిత్యరంగంలో అత్యంత విశేష కృషి సల్పుతున్న పరిశోధక రచయితకు 'ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం' ఏటా ఇచ్చే 'జ్ఞానజ్యోతి' పురస్కారం 2025కి ప్రముఖ రచయిత డా. నాగసూరి వేణుగోపాల్‌కు ప్రకటించింది. సైన్స్ విజ్ఞానం, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా, జాతీయ నాయకుల చరిత్రలువంటి పరిశోధనాత్మక విశేష రచనలను అందించినందుకుగాను నాగసూరి చేసిన కృషిని గుర్తించి రచయితల సంఘం ఈ పురస్కారానికి ఎన్నిక చేసింది. ఈ పురస్కారం కింద్ర 3,000/- నగదు, జ్ఞాపిక, సన్మాన పత్రం, శాలువాలతో నవంబర్ 15వ తేది సాయంత్రం విజయవాడలోని మహాత్మగాంధీ రోడ్డులోగల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో రచయితనిసత్కరించడంజరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, చలపాక ప్రకాష్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షులు డా. సి.భవానీదేవి అధ్యక్షతన జరిగే ఈ సభలో ప్రముఖ సాహితీవేత్తలు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం నెలకొల్పిన ఈ 'జ్ఞానజ్యోతి' పురస్కారం గతంలో బహుగ్రంథకర్త, రచయిత, పరిశోధకుడు గబ్బిట దుర్గాప్రసాద్, చారిత్రక పరిశోధకుడు సయ్యద్ నశీర్ అహమ్మద్, డా. సి.భవానీదేవి, డా. వెలమల సిమ్మనలకు అందజేయగా, ఇప్పుడు అందుకుంటున్న నాగసూరి వేణుగోపాల్ ఐదవవారని ఆయన చెప్పారు.

## "చివరకు మిగిలేది?"



నువ్వు మళ్ళీ తిరిగి రాకు,
నా తలుపు దారిన అడుగులు
వేయకు.
ఈ జ్ఞాపకాల్లోకి
నీ చూపుని సారించకు,
ఎందుకంటే
ఒక చూపు కూడా
పాత గాయాలను మళ్ళీ
మేల్కొలిపేస్తుంది.
అంతా మరచిపో!
నీతో కూడిన ప్రతి శబ్దం,
ప్రతి వాసన,ప్రతి నీడ
గాలిలో కలిసిపోవాలి.
మరిచిపోవడం మాత్రమే
మన మధ్య మిగిలిన చివరి
మౌనం.

**-బాలాజీ పోతుల, 8179283830**

## పుస్తకాల తోటలో (36) డా: అమ్మిన @ 77298 83223




నేటి ఆధునిక బాలసాహిత్యంలో వస్తున్న వికాసంలో భాగంగా బాలలే రచయితలుగా ఎదిగి పుస్తకాలు వెలువరిస్తున్న శుభతరుణం ఇది, అందులో భాగంగానే సత్తుపల్లికి చెందిన పదవ తరగతి విద్యార్థి ఆవుల పోతురాజు వ్రాసిన "నాన్నే నా హీరో" కథా సంపుటి దీనిలో మొత్తం 20 కథలు ఉన్నాయి ,

ప్రతి కథ సామాజిక అంశాలే ఇతివృత్తంగా సాగటం ఒక విశేషమే కాక ఆదర్శనీయం కూడా నేటి బాలసాహిత్యానికి ఈ విధానం అత్యవసరం,పుస్తకం శీర్షిక పేరు అయిన "నాన్నే నా హీరో" కథ మొదలు "కొత్త తలపు" కథ వరకు సాగిన ఈ 20 కథలు నేటి తరం పిల్లల ఆలోచన తీరుకు అద్దం పట్టాయి.

"నాయకుడు" అంటే తనకున్న లేకున్నా తోటి వారికి ఇవ్వాలి అనే నిస్వార్థ గుణం కలిగి ఉండాలి అనే సందేశాన్ని కిషోర్ సార్ ప్రయోగాత్మకంగా ఎలా చూపించారో.. "నాయకుడు" కథ చదివితే తెలుస్తుంది.

పిల్లలను మంచి మార్గంలో నడిపిం చాలి అంటే ముందు పెద్దవారు ఆ మార్గాన్ని ఆచరణాత్మకంగా పాటించాలి అప్పుడే పిల్లలు అనుసరించి పాటిస్తారు అనే వాస్తవ విషయాన్ని ఆవిష్కరించిన చక్కని కథ "చెర"వాణి,

పిల్లలలోని సహజ గుణాలైనా తోటి వారిని మారు పేరులతో వేధించడం అవమానించడం ఎంతటి నీచమైన గుణమో చెపుతూ క్షమాగుణం ద్వారా మూరు ల మనసులను కూడా ఎలా మార్చవచ్చో నిరూపించిన కథ "టోబీయా"

నాన్నలోని ముందుచూపు పొదుపు గుణం తెలియక అతడిని పిసినారిగా భావించిన కొడుకు రోహన్ కు అసలు విషయం ఎలా తెలిసింది? తన తండ్రిలోని గొప్ప గుణం కొడుకు రోహన్‌కు ఏ విధంగా అనుభవం అయిందో తెలుసుకోవాలి అంటే "నాన్నే నా హీరో" కథ విధిగా చదవాలి.

నేటి తరం పిల్లల నుంచి యువత వరకు సినిమాల మాయలో పడి తమ విలువైన సమయాన్ని జీవితాలను ఎంతగా వృధా చేసుకుంటున్నారో.. కళ్ళకు కట్టినట్టు చూపించిన మంచి కథ సినీ "మాయ", సంకల్ప్ అనే విద్యార్థి లోని సినిమాల మోజును అతని తండ్రి మిత్రుడు మురళి ఏ విధంగా దూరం చేశాడో ఈ కథలో మనం క్షుణ్ణంగా తెలుసుకోవచ్చు.

అత్యాశ వల్ల అనర్థాలను వివరించిన "చెరువు చోరి" సహవాస దోషం వల్ల మంచి పిల్లలు సైతం చెడ్డవారుగా ఎలా మారతారు చూపిన "చెడు సాహసం" కథలతో పాటు..

చేసే పనిని బట్టి కాక పనిచేసే విధానం బట్టి ఆ పని విలువ పెరుగుతుంది అనే గొప్ప సత్యం చాటిన చక్కని కథ "ఎవరి గొప్ప వారిది" అలాగే ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క విలువను వివరించే కథ "ఓటు! నోటు!"

పల్లెలకు పట్టణాలకు గల భేదం చెబుతూ పల్లెటూర్లలోని స్వచ్ఛమైన పర్యావరణం సంస్కృతులను ఆవిష్కరించిన అందమైన కథ "మా పల్లె" చెట్ల యొక్క విలువ ఉపయోగాలను వివరించిన మరో మంచి కథ "వృక్షో రక్షితి రక్షితః" సమయం విలువ చాటిన చక్కని కథ "కాలం విలువ", వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమా లకు చేర్చడం ఎంత చెడ్డపనో చూపిన కథ "అమ్మ" కష్టపడటం లోని ఆనందం తద్వారా వచ్చే విజయం గురించి చాటిన "జయమ్ము నిశ్చయమ్ము రా" కథ, ఇలా ప్రతి కథ ఓ ఆణిముత్యం గా ఉన్నాయి, ఇంత మంచి కథలు రాసిన ఆవుల పోతురాజు అభినందనీయుడు, ఈ కథలకు కథా చిత్రాలు, ముఖ చిత్రం, సైతం అతడి తోటి విద్యార్థులు గీయటం ఒక విశేషం. అందరూ విధిగా చదివి దాచుకోదగ్గ ఈ కథా సంపుటిని ప్రచురించిన గార్లపాటి - బొల్లే పల్లి ట్రస్ట్ వారు ఆదర్శనీయులు.

**నాన్నే నా హీరో (బాలల కథలు) పేజీలు: 49,**

# మురళీ మోహనగీతానికి కృష్ణుడి దగ్గరకొచ్చిన గోపికలు

## శ్రీ మహాభాగవత కథ-60





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**క॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

శరత్కాలం కలువలకు మేలు కలిగించే సమయం. మన్మథుడికి కదన సమయం. చకోర పక్షులకు భోగానుభవ కాలం. శారద పూర్ణిమనాడు చంద్రుడు ఉదయించే సమయాన మనోహరమైన రూపంతో వున్నాడు. ఈ విధంగా చంద్రోదయం అయింది. చంద్రుడు ప్రకాశిస్తున్నాడు. చంద్రుడిని చూసిన శ్రీకృష్ణుడు యమునానదీ తీరంలో లోకానికి మోహం పుట్టే విధంగా తన మురళితో ఒక మోహన గీతాన్ని ఆలపించాడు. అది విన్న గోపికలు పరవశులై చేస్తున్న పనులు ఆపుచేశారు. ఏం చేస్తున్నారో తెలియక ప్రవర్తించసాగారు. మెరుపు తీగల్లాగా వడి-వడిగా నడుచుకుంటూ కృష్ణుడిని చూడడానికి పోయారు. కొందరు గోపికలు ఇంటి నుండి బయటకొచ్చే ధైర్యం చాలక, బయటకు రాలేక, మనస్సులోనే కృష్ణుడిని ఆలింగనం చేసుకుని, ఆ ధ్యానంలో పరవశించి పోయారు. దరిమిలా, ఆ భావనా తీవ్రతవల్ల త్రిగుణాలకు అతీతమై, బంధవిముక్తులై, శరీరాలను వదిలి ముక్తిని పొందారు.

తన మధుర గీతాన్ని విని వచ్చిన గోపికలను చూసి, వారిని కుశల ప్రశ్నలు అడిగి, సింహాలు, పెద్దపులులు, ఏనుగులు మొదలైన మృగాలు సంచరించే రాత్రి సమయంలో ఒంటరిగా తానున్న దూర ప్రదేశానికి ఎందుకు వచ్చారని అడిగాడు కృష్ణుడు. ఇండ్లకు పొమ్మని సలహా ఇచ్చాడు. వారెక్కడికి వెళ్లారో తెలియక వారి-వారి బంధువులు వెతుకుతారని, కాబట్టి ఇలాంటి తెగువతో కూడిన పనులు మంచిది కాదని అన్నాడు. ఇల్లాలి ధర్మాన్ని వదిలి, భర్తల, అత్తమామల, సోదరుల గౌరవాన్ని పోగొట్టి ఇండ్లు విడిచి రావచ్చా అని ప్రశ్నించాడు. లోకులు వాళ్లను గురించి ఏమనుకుంటారని విస్మయం చెందాడు. వారిక్కడికి రావడం చూస్తుంటే, వారి మనస్సులలో కలవరం కలిగినట్లు తనకు అనిపిస్తున్నదన్నాడు. కాబట్టి ఇండ్లకు పోయి, మనస్సులలోని కలవరాన్ని పోగొట్టుకుని బిడ్డలకు పాలిచ్చి, ఆవులకు దూడలను విడవండని చెప్పాడు. ఇండ్లకు పోయి భర్తలను సేవించమన్నాడు.

ఇలా కృష్ణుడు చెప్తుంటే, విన్న గోపికల పెదవులు కంది ఎండిపోయాయి. కన్నుల నుండి నీరు కారింది. ముఖాలు వాడిపోయాయి. పరంపరగా వచ్చే మన్మథ బాణాలకు ధైర్యం చెడిపోయింది. దుఃఖంతో మాటలు తడబడ్డాయి. కృష్ణుడి మాటలకు భయపడ్డారు. మరలి పోవడానికి కాళ్లు కదలక, పాదాలను నేలకు రాస్తూ, కృష్ణుడితో తాము చెప్పాలనుకున్నది చెప్పారు. తాము కృష్ణుడిని నమ్మి, ఇండ్లలో పనులన్నీ విడిచి, ఆయన పాదపద్మాలు సేవించాలని తమవారికి చిక్కకుండా ఇక్కడికి వచ్చినందున, ఈశ్వరుడైన ఆయన, తమను ముముక్షువులను ఏలినట్లు ఏలరాదా అని అడిగారు. కృష్ణుడు తప్ప ఇతరాలు ఏవీ వద్దనుకునే తమ బోటి వారిని విడవడం ధర్మమా? అని ప్రశ్నించారు. తమకు సర్వం ఆయనే అన్నారు. తమ తాపాన్ని తొలగించమని ప్రార్థించారు. తమ మనస్సులను దొంగిలించాడు కాబట్టి కృష్ణుడిని వదిలి పోవడానికి కాళ్లు-చేతులు రావడం లేదన్నారు. ఆయన పట్ల విరహంతో వచ్చిన తమను ఆయన దాస్యం చేయడానికి అంగీకరించమని వేడుకున్నారు.

ఇలా అంటున్న గోపికల దుఃఖ వచనాలు విని, నవ్వి, కృష్ణ పరమాత్మ ఆత్మారాముడై వారితో క్రీడించాడు. తన దయగల చూపులతోనూ, స్పర్శనం చేతనూ, ఆలింగనం చేతనూ, మేలములాడుతూ, గోపస్త్రీలతో సంగమ క్రీడను కొనసాగించాడు. గోపికల మధ్య నిండు చంద్రుడిలాగా ప్రకాశించాడు. బృందావనానికే అలంకారమై పోయాడు. ఇదంతా చేస్తూ అదృశ్యమయ్యాడు. హఠాత్తుగా కృష్ణుడు కనబడక పోయేసరికి గోపికలు తల్లడిల్లి పోయారు. ఒళ్ళు తెలియని స్థితిలో పడిపోయారు. శ్రీకృష్ణమూర్తిని యమునా నదీతీరంలో వెతకసాగారు. చెట్టు-చెట్టునూ, గుట్ట-గుట్టనూ గాలించారు. భావోద్రేకంతో, కృష్ణుడి మీద నిమగ్నమైన మనస్సులతో, కృష్ణ లీలలను అనుకరించారు. తన్మయత్వం నుండి తదాకార స్థితిని పొందారు గోపికలు. తమలో తాము రకరకాలుగా కృష్ణభావనలో మునిగి తేలారు. కృష్ణుడి పూర్వ లీలలను తలచుకుని పొగడ సాగారు.

ఇలా బృందావనంలో పరమాత్ముడైన కృష్ణుడి కోసం వెతికి చూశారు కాని కానలేకపోయారు. చిన్నగా యమునా నది ఇసుక తిన్నెల మీదికి చేరారు. శ్రీహరిని ఉద్దేశించి గీతలు పాడారు. గోపికలంతా మధురమైన కంఠంతో కృష్ణుడిని పొగడుతూ, పాడుతూ, 'రావయ్యా! దర్శనమియ్యవయ్యా!' అని ఆయన్నే తలచుకుంటూ రోదించసాగారు. అప్పుడు కృష్ణుడు మనోహరమైన ఆకారంతో, వెలలేని పట్టు వస్త్రాన్ని ధరించి, ఆ గోపికల ముందు సాక్షాత్కరించాడు. గోపికలకు పోయిన ప్రాణాలు లేచివచ్చాయి. గోపికలు ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా కృష్ణుడిని పట్టుకుని తనివితీరా ఆనందాన్ని పొందారు. ఆయన రూపాన్ని తమ హృదయాలలో బంధించారు. తమను వదిలి ఎక్కడికి పోయాడని చిరుకోపంతో ఆయన్ను నిందించారు. అంతా పరవశించారు. అలా గోప స్త్రీలంతా కృష్ణుడి అందమైన మోహనాకారాన్ని చూసి, విరహ తాపం అణగి పోవడంతో, పరమోత్సవం చేసుకున్నారు.

శ్రీకృష్ణుడు గోపికా స్త్రీలు తనను చుట్టుకుని వెంటరాగా, ఆ అడవి మధ్యలో, పరబ్రహ్మం లాగా ప్రకాశించాడు. గోపికలతో కలిసి, యమునా నది అలల తాకిడికి మెత్తగా అయిపోయిన ఇసుక మీద చేరాడు. గోపికలంతా ఆయన కూచోడానికి తమ చీరల పమిటలను పరచి కృష్ణుడికి పీఠంగా వేశారు. గోపికా స్త్రీలంతా కృష్ణుడికి అనేక విధాలుగా మర్యాదలు చేశారు. ఆయనెందుకు అదృశ్యమయ్యాడని అడిగారు. జవాబుగా కృష్ణుడు, తాను మిక్కిలి దయగలవాడినని, గోపికల మనస్సులకు ప్రియమైన బంధువునని, వారు ఎప్పటికీ తనను విడవకుండా ధ్యానించడం కోసం కనుమరుగయ్యానని చెప్పాడు. వారిని వదిలి తాను పోవడం తప్పేనని, తన తప్పును మన్నించమని, విరహతాపంతో వారి అన్న మాటలన్నీ విన్నానని అన్నాడు. తనను సేవించాలన్న ఆసక్తితో వున్న వారికి ఉపకారం చేయడానికి యుగాల పర్యంతం పాటుపడ్డా తాను అశక్తుడినేనని, తనను ఆరాధిస్తూ వుండమని చెప్పాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

## గోలి మధు ప్రగతిశీల కవిత్వం 'ఎదురీత'




ఒకప్పుడు కమ్యూనిస్టు గడ్డగా నిలిచిన మంగళగిరి నుంచి మూడు దశాబ్దాలుగా ఆధునిక భావాలతో, సామాజిక స్పృహతో అభ్యుదయ కవిత్వం రాస్తున్నారు గోలి మధు. అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని ప్రజా చైతన్యం కోసం ఎదురీదుతున్నారు. మధు అంటే ఓ దూకుడు, ఓ మెరుపు, ఓ ఎరుపు. పద ప్రయోగంలో మెరుపుంటే, కవిత్వంలో దూకుడు, భావంలో ఎరుపుంటుంది. అదే మధు ప్రత్యేకత. అత్యధికంగా అతని కవిత్వం వాడుక భాషలోనే ఉంటుంది. అక్షరాలతో, పదాలతో ఆడుకుంటారు. ఆ విధంగా ప్రజలకు దగ్గరై, ప్రజా కవిగా నిలిచారు. ప్రగతిశీల కవిత్వం రాయడంలో చేయి తిరిగినవాడిగా పేరొందిన గోలి మధు భారతీయ ధర్మ విశ్లేషణ(2003), నవశకం (2006), రైతు సమరభేరి(2020,2021), గమనం (2021), సంఘర్షణ (2023)అనే అయిదు కవితా సంకలనాలు అందించారు. పుస్తకాలకు కాలం చెల్లిందనుకుంటున్న రోజుల్లో 2020లో వచ్చిన ఆయన 'రైతు సమరభేరి' కవితా సంపుటి 2021లో రెండవ ముద్రణకు నోచుకుందంటే ఆయన కవిత్వంలో ఎంత పట్టు, పవర్ ఉందో తెలుస్తోంది. మధు ఆరవ కవితా సంకలనం 'ఎదురీత'ని మంగళగిరి సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో ఇటీవలే ఆవిష్కరించారు. ఏ సమస్య చెప్పినా ఇట్టే కవిత్వం చెప్పగల దిట్ట మధు. అంత స్పీడుగా స్పందిస్తారు. ఆయన దృక్పథం స్పష్టం. అందువల్ల కవిత్వంలో గజిబిజి గందరగోళం ఉండదు. మన మనసుకు సూటిగా తగులుతుంది. ఆలోచన రేకెత్తిస్తుంది.మనిషి మనిషికీ మతం మత్తు - సందు సందుకి కులం కిక్కు...ఎనిమిది పదాలలో మన సమాజ తీరుని మన ముందుంచారు.గుడి కప్పులు ధగ ధగ మెరుస్తుంటే-బడి కప్పులు పెచ్చులూడి పడుతున్నాయి... గుళ్ల మీద చూపించిన శ్రద్ధ మనం బడులమీద చూపించడంలేదన్న బాధ వ్యక్తం చేశారు మధు. ఈ కవిత చదివినప్పుడు "కట్టాల్సింది దేవాలయాలు, చర్చిలు, మసీదులు కాదు... విద్యాలయాలు, వైద్యశాలలు" అన్న ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ అన్న మాటలు గుర్తుకువస్తాయి. తడి గుడ్డతో గొంతులు తెగుతుంటాయి - తడి గుడ్డ వేసుకుని వేడుక చూస్తున్నంత కాలం.. నేటి మనుషుల వ్యవహార శైలికి అద్దం పట్టారు. గొంతు మెదపక/ ప్రశ్నించక, ప్రతిధ్వనించక/ కలహించక కూర్చొంటే - నువ్వు మాయం నేను మాయం!! అని ఒక వాస్తవాన్ని ఎంతో అద్భుతంగా చెప్పారు. ఒకటికి మరొకటి జత చేరనిదే ఒకటి లేనేలేదు-పరుగు పందెంలో ఒకటో స్థానికి రెండు కాళ్లు..., పోరుబాట చతికిల పడితే- సగటు మనిషి 'చితి'కే..., మణిపూర్లో తెగుతున్న తలకు- తెగల నడుమ వైరపు అబద్ధం ఆభరణం... ఆర్థిక దాహానికి అధికారం తోడై పైశాచిక విహారం, మారే జెండాలు మార్చే ఎజెండాలు - వాళ్లిద్దరే ప్రతిసారీ, ప్రశ్న ప్రశ్న ప్రశ్న/ వికాసానానికి తొలి మెట్టు/ అవగాహనకు పదును పెట్టు, దారిద్ర్య రేఖలు చెరపాలని కవిత్వ నావతో నా ఎదురీత, ప్రశ్న సంకెళ్లు తెంచే గండ్రగొడ్డలి, జాతీయ జెండా నేసినా - 'మానవ' మానం కాపాడినా - మగ్గానికి మరణ శాసనమాయె, ఓట్లు మనవే - పాట్లూ మనవే, సమతా మమతల సంస్థాపనే బౌద్ధం, మొన్న ఓటు -నిన్న 8 గంటల పని దినాలు- రేపూ ఎల్లుండో ఆదివారానికి దినం, పీడితుల నడుమ ఐక్యత సాధించనంతవరకూ పీడకునిదే గెలుపు... అని సాగుతుంది మధు కవిత్వం. చివరలో తమ పెంపుడు కుక్క 'మిలో' మరణించినప్పుడు మధు రాసిన కవిత అందరూ చదివి తీరవలసిందే. ముఖ్యంగా జంతు ప్రేమికుల కంట నీరు తెప్పిస్తుంది.మధు చేసేది ప్రభుత్వ ఉద్యోగం అయినా, ప్రభుత్వాలపై తిరుగుబాటు కవిత్వం రాయగల ధైర్యవంతుడు. మధు కవిత్వం ఎంత మక్కువతో రాస్తారో, ఉద్యోగం కూడా అంతే నిజాయితీ, నిబద్ధత, అంకితభావంతో చేస్తారు. ప్రభుత్వాలేకాదు, సమాజంలోని రుగ్మతలన్నిటిపై సూటిగా, ఎంతో అందంగా కవితలు రాస్తారు. ప్రజల పక్షం, బాధితుల పక్షం, రైతుల నిలిచిన కవి గోలి మధు. ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమానికి బాసటగా 'రైతు సమరభేరి' కవితా సంపుటి తీసుకువచ్చారు. పూర్తిగా రైతు గురించే రాసిన ఈ సంపుటి ద్వారా మధు అన్ని వర్గాలలో స్థానం సాధించుకున్నారు. మనిషిగా ఎంత వదిగి ఉన్నా, కవిగా మాత్రం దేనికీ నెరవరు, తగ్గరు. తలెత్తుకుని, మనసు పెట్టి మరీ కవిత్వం రాస్తారు. తన కవిత్వం మొత్తం ప్రతిబింబించే విధంగా ఈ సంకలనానికి 'ఎదురీత' అని పేరు పెట్టారు. ఈ పుస్తకం కవర్ పేజీని తెనాలికి చెందిన దివి హేమంత్ కుమార్ చాలా అద్భుతంగా డిజైన్ చేశారు. సమాజం పట్ల, కవిత్వం పట్ల స్పష్టమైన అవగాహన ఉన్న కవి మధు. ఆయన ధోరణి ఈ కవిత సంకలనంలో స్పష్టమవుతోంది. ఈ సంపుటిలో వివిధ అంశాలపై 55 కవితలున్నాయి . ప్రతి కవితలో భాష, భావం, శబ్దం, ప్రేమ, ఆత్మీయత, సామాజిక స్పృహ, ఆవేశం, ఆవేదన, ఉద్రేకంతో కూడిన ఓ కొత్తదనాన్ని అందించాలనే మధులోని తపన కనిపిస్తోంది. ఈ కవితలను చదవడం మొదలుపెడితే, పుస్తకం మూయడం కష్టం. పాఠకులను అంతగా కట్టిపడేశాలా ఈ కవితలు ఉన్నాయి. సమాజం పట్ల, కవిత్వం పట్ల ఆయనకు ఉన్న అంకిత భావం స్పష్టంగా తెలుస్తోంది. సజావుగా సాగే జీవితం తలక్రిందులైతే, కాలానికి ఎదురీది, తనని, తన చెల్లిని పెంచిన తీరు ద్వారా అమ్మ గోలి పార్వతీ దేవే తన ఎదురీతకు స్ఫూర్తి అని చెప్పడంలోనే మధు సంస్కారం తెలుస్తోంది. మంగళగిరి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలిగా ప్రజాసేవలో ప్రపంచ రికార్డు నెలకొల్పిన దివంగత నన్నపనేని లక్ష్మికి ఈ పుస్తకం అంకితం ఇవ్వడం ద్వారా ఆయన మహిళలకు ఇచ్చే గౌరవం అర్థమవుతోంది.

**150 పేజీల ఈ పుస్తకం వెల : రూ.150, రచయిత గోలి మధు 9989186883 , ప్రతులకు : 9848199098**
**సమీక్షకులు : శిరందాసు నాగార్జున 9440222914**

## హృదయాన్ని మెలిపెట్టే కవిత్వం "స్పర్శలేని శిల"




"స్పర్శలేని శిల" అనే శీర్షిక కవయిత్రి యొక్క ఆత్మాన్వేషణ, సామాజిక దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది.లహరి గారి భావవ్యక్తీకరణ సమాజంపై ప్రత్యేక దృష్టిని, మానవత్వంపై మమకారాన్ని ప్రదర్శిస్తుంది. కవితలు పాఠకుడి మనసును కదిలించడమే కాక, జీవిత విలువలను గుర్తు చేస్తాయి. ఈ సంపుటి తెలుగు సాహిత్యంలో కొత్త స్పర్శగా, ప్రతి పాఠకుడు చదవవలసిన రచనగా నిలుస్తుంది.

**//ఒకప్పుడు బ్రతుకుల్ని మార్చిన ఓటు/ ఇప్పుడు అమ్మకపు సరుకు సారా సీసాలు ,పచ్చనోటుకు బానిస!// //ఆదమరచిన మత్తులో మైమరచి వేసిన ఓటు/** కాలం సర్పమై కాటేస్తుంది/

ఇలా లహరి గారు కలం కదిలిస్తే ఎన్నో భావాలు, మరెన్నో అనుభవాలు అక్షర రూపాన్ని సంతరించుకుని కవితలుగా వినిపిస్తాయి. ప్రకృతి దృశ్యాలు జాలువారి ప్రేక్షక హృదయాలను పరవశింప జేస్తాయి. రచనల్లోని పదాలు, సముద్ర తీరంలోని అలల్లా అల్లుకుంటాయి, పాఠకుడి మనసును గుండె లోతుల్లోకీ తీసుకెళ్లే ఆత్మ పరిశీలన చేసుకోవాలి అని ప్రేరణగా నిలుస్తాయి. పుష్పాల సుగంధం, పక్షుల కిలకిల ధ్వనులు ఆమె వర్ణనలో జీవం పోసుకుంటాయి. ఒక్కో కవిత ఒక్కో ప్రపంచాన్నీ సృష్టించి, కలల సౌరభాన్నీ చిమ్ముతుంది. ఆమె రచనల్లో ప్రేమ, విషాదం, సంతోషంఅన్నీ ఆమె అక్షరాల్లో సమన్వయం చేస్తాయి. ఆమె కలం ఒక వరం, సమాజానికి ఆలోచనల సౌరభం అందిస్తుంది. ఆ రచనలు చదివిన ప్రతి ఒక్కరి మనసులో చిరస్థాయిగా నిలిచిపోతాయి.

**//అనాథలా మిగిలిన ఊరు/ కూలిపోయిన అరుగులతో / కాసేపు మాట్లాడి నిద్రపోతుంది//**

ఆమె కవితలు కేవలం అక్షరాలు కాదు, జీవన సత్యాల సమాహారం. ఇటువంటి భావాలు తెలుగు కవిత్వంలో సాధారణంగా కనిపించే సామాజిక, భావోద్వేగ ఇతివృత్తాలను ప్రతిబింబిస్తాయి, మరియు ఆధునిక కవులైన ఇస్మాయిల్ లేదా సినిమా రచయితలైన త్రివిక్రమ్ శ్రీనివాస్ వంటి వారి రచనల్లోనూ ఇటువంటి భావ సమన్వయాన్ని చూడవచ్చు.

రచనలతో ప్రపంచాన్ని అందంగా మలిచే శక్తి ఆమె సొంతం."నీవల్ల కాదని వెక్కించిన నాల్కలు" అనే వాక్యంలో సమాజం యొక్క విమర్శనాత్మక స్వభావాన్ని చిత్రీకరించడంలో. అదే విధంగా, గురజాడ యొక్క "కన్యాశుల్కం"లోని సామాజిక వ్యంగ్యం లేదా కృష్ణశాస్త్రి యొక్క "కృష్ణపక్షం"లోని మృదుమధుర భావాలు ఈ పంక్తుల్లోని "చల్లటి మాటల లేపనం" అనేస్వతంత్ర భావ వ్యక్తీకరణగా కనిపిస్తాయి. ప్రతి తెలుగు పాఠకుడూ తప్పక చదవాల్సిన, ఆస్వాదించాల్సిన కవిత్వం ఇది. ఇది చదివిన తర్వాత మీ మనసులో ఎన్నో కొత్త ఆలోచనలు, భావాలు మొలకెత్తడం ఖాయం.

**ఆరిపోతున్న మా గుండె తలుపులో/ఊపిరికి కాసింత చమురు పోస్తావేమోనని/ ఎదురుచూస్తున్న మీ అమ్మానాన్న.. తల్లిదండ్రులు తమ బిడ్డల కోసం ఎదురుచూస్తూ, తమ మ్రగ్గిపోతున్న గుండెల్లో, ఊపిరికి** కాస్త ఊరటనిచ్చే చినుకు ఆశిస్తూనారు. లహరి "స్పర్శ లేని శిల" కవిత్వం మనసును లోని భావోద్వేగాలకు ప్రాణం పోసి తన కవిత్వం ద్వారా తెలుగు సాహిత్యానికి సరికొత్త స్పర్శని, తన శైలిలో ప్రతిపాదించారు. ఈ పుస్తకం మనసును స్పృశించే, కవిత్వం మనకు పరిచయం చేస్తుంది.

భాషా శైలి: లహరి గారి భావవ్యక్తీకరణ సరళమైనా గాఢమైనది. ప్రతి కవిత ఒక అనుభవాన్ని, ఒక సందేశాన్ని అందిస్తుంది. ఉదాహరణకు, "ఈ నేలను తడిమి చూడు" వంటి వాక్యాలు చారిత్రక గాయాలను హృదయానికి హత్తుకునేలా చిత్రిస్తాయి.కవితలు వివిధ ఇతివృత్తాలనుచారిత్రక పోరాటాలు, సామాజిక అసమానతలు, మానవ సంబంధాలు, స్త్రీ జీవన ఆవేదన, రైతు కష్టాలు, సమయం యొక్క విలువఅద్భుతంగ కవితల రూపంలో ఒదిగిన అక్షర సమమాల స్పర లేని శిల ఈ కవితా సంపుటి.చరిత్రలోని రజాకార్ల దౌర్జన్యాలు, విద్యార్థులు భావి సమాజ నిర్మాతలుగా, అమ్మ గొప్పతనం, రైతు శ్రమ, స్త్రీ జీవన సంఘర్షణ వంటి అంశాలు హృదయాన్ని తాకేలా వ్యక్తీకరించబడ్డాయి.లహరి గారి కవిత్వ శక్తిని, సామాజిక స్పృహను, మానవీయ దృక్పథాన్ని సమర్థిస్తూ, "స్పర్శలేని శిల" సంపుటి తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని నొక్కి చెప్తుంది.

హృదయాన్ని మెలి పెట్టే కవితఆరిపోతున్న మా గుండె తలుపులో/ఊపిరికి కాసింత చమురు పోస్తావేమోనని/ఎదురుచూస్తున్న మీ అమ్మానాన్న.ఎంత వేదనను తనలో దాచుకున్నారో ఆ తల్లిదండ్రులు.వారి హృదయ విదారక వేదనను తనలో ఇలా నిలుపుకుని రచనలు సాగించడం లహరి గారికి మాత్రమే సాధ్యం అనుకుంటే ....

**భూమి మీద జన్మించినందుకు / మన చుట్టూ ఉన్న సమాజం కోసం నా దేశపు ఆకలి తీర్చడానికి/అన్నం సృష్టించే యంత్రన్నావుతాను/కురవని వర్షం కోసం/అమ్మ చనుబాల కోసం/ఏడ్చే పసిపిల్లవాడినవుతాను/పట్టెడు అన్నం కోసం పాకులాడే/నిరుపేద కడుపులకు/ఆపన్న హస్తమవుతాను...** సాగిన కవితకు ఎన్ని వేల అభినందనలు తెలిపినా తక్కువే.ఇలా ఎన్నో అద్భుతమైన కవితలను ఏర్చి కూర్చి మనకు అందించారు పుస్తక రూపంలో లహరి గారు.ప్రతి ఒక్కరు చదవాల్సిన పుస్తకం.తప్పకుండా కొని చదవండి.మరో కవితా సంపుటికి మద్దతు తెలపండి.ప్రతులకొరకు. యన్ .లహరిఛ 9885535506.

**కవి/కథా రచయిత ం రాము కోలా.దెందుకూరు .9849001201.**

## పంచుకుంటే ఆనందం - చదివితే మరింత ఆనందం




బాల సాహిత్యం ముఖ్య ఉద్దేశ్యం బాలలో సత్ప్రవర్తన కలిగించడం.వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం. నైతిక విలువలను పెంపొందించడంతోపాటు విజ్ఞానాన్ని, వినో దాన్ని అందించడం. వీటన్నింటినీ చక్కగా నెరవేర్చ గలిగిన బాలల కథా సంపుటి కంచనపల్లి వేంకట కృష్ణా రావు గారి "పంచుకుంటే ఆనందం". తన మనుమరాలు మోక్షకి అంకితం చేసిన ఈ చిరు పుస్తకం సరళ పదా లతో చిన్నా రులు సులభంగా అర్థం చేసుకునే శైలిలో రచించారు. మరీ ముఖ్యంగా పిల్లల ఉపయోగం కోసం కొన్ని కథల చివర కాగితం మిగిలితే ఆ ప్రదేశంలో జనరల్ నాలెడ్జ్ పెంపొందిం చడానికి ఒకటి రెండు లైన్లలో విలువైన విషయాన్ని ప్రచురించారు. ఉదాహర ణకు 'ఒక టన్ను ఉక్కు తయారీకి 3 టన్నుల నీళ్లు అవసరం'. 'పర్యావరణ పరిరక్షణ రంగంలో కృషి చేసిన వారికి గ్లోబల్ 500 అవార్డు ఇస్తారు'. లాంటివి పొందు పరిచారు.ఈ పుస్తకంలో మొత్తం 19 కథలు ఉన్నాయి. ఇవన్నీ వివిధ పత్రికలలో ముద్రించబడినవే. నేటి విద్యార్థులు తెలుసుకోవాల్సింది కాలం విలువ. ఆ పేరుతో ఉన్న కథలో ఎక్కడా నేటి విద్యార్థులు సెల్ఫోన్ చూస్తూ కాలాన్ని వృధా చేస్తున్నారని రచయిత చెప్పడు. కానీ ఆ విషయం అర్థమ య్యేటట్లు తండ్రీ కొడుకుల ద్వారా చెప్పిం చడం చాలా బాగుంది. కథలోకి వెళితే గోపాల రావు, చైతన్య తండ్రీ కొడుకులు.కొత్త బట్టలకని బజారుకు వెళుతుంటే నలుగురు వ్యక్తులు చింత గింజలాట ఆడుతుంటారు. వారు ఏం చేస్తున్నారని చైతన్య అడిగితే 'కాలాన్ని చెత్తలో వేస్తున్నా రని' చెబుతాడు నాన్న. బుట్టలు అల్లే వారిని చూసి వారేం చేస్తున్నారని చైతన్య అడిగితే వారు కాలాన్ని 'బంగారు క్షణాలుగా' మార్చుకుంటున్నారంటాడు. డబ్బు సంపాదిం చడమే కాక ఆ బుట్టలు ఇతరులకు ఉపయోగపడేలా పని చేసుకుం టున్నారని చెప్తాడు. తండ్రి కొడు కుకు కాలం విలువ తెలియ జేస్తాడు. ఇలాంటిదే సమ యపాలన అనే కథ కూడా కాలం విలువ తెలియజేసే కథ.

పంచుకుంటే ఆనందం అనే కథ దొంగతనం చేయరాదు. అనే విషయాన్ని తెలియజేస్తుంది. కుందేలు పిల్ల బయట పొలంలో క్యారెట్ల తీసుకొస్తుంది. ఎక్కడివని తల్లి ప్రశ్నిస్తుంది. పిల్ల నీళ్ళు నమిలితే,అలా దొంగతనం గా ఎవరూ లేనప్పుడు తీసుకురాకూడదని, అడిగితే ఇస్తారని బుద్ధి మాటలు చెప్తుంది తల్లి. దాన్ని విన్న కోతి తను అడిగి క్యారెట్లు తెచ్చి ఇక్కడ నాటుతానని, అవి బాగా పండుతాయని, పండిన తర్వాత పంచుకుంటే ఆనందంగా ఉంటామని తెలియజేస్తుంది కోతి. రూపాయి చేసిన మేలు కథ ఇతరులకు సహాయం చేయాలని. పాత కాలం నాటి నాణేలను నాణేల సేకర్తలు ఎక్కువ మొత్తం చెల్లించి తీసుకుంటారని పిల్లలకు తెలుపుతుంది. ఉత్తమ వైద్యుడు కథ నేటి పిల్లలకు, పెద్దలకు ఉపయోగపడే కథ. ఏది పడితే అది తినకూడదని, మనకు ఆరోగ్యాన్ని పంచేవి మాత్రమే తినాలని తల్లి కోతి చేత పిల్ల కోతికి చెప్పించడం ఆకట్టుకుంటుంది. ఇలా ప్రతి కథలో ఏదో ఒక నీతిని బోధిస్తూ, బాలలలో నైతిక విలువల పెంపుదలకు ,విజ్ఞానాభివృద్ధికి పాటుపడు తున్నారు కంచనపల్లి వేంకట కృష్ణారావు గారు. పుస్తకం **వెల : 120**

**ప్రతులకు : కేవీ కృష్ణారావు , 510 న్యూ శాస్త్రి నగర్ , మోతీ నగర్ . ఎర్రగడ్డ , హైదరాబాద్ -18 , 9348611445**
**సమీక్షలు ఆవుల చక్రపాణి యాదవ్ 9963350973**

## నీతిని బోధించే 'విశ్వ తేజం' కథలు




పిల్లలకు కథలు వినడం అంటే చాల ఇష్టం. ఈ మధ్య కాలంలో పిల్లలు కథలు వినడమే కాకుండా రాస్తున్నారు కూడా. అలా సిద్దిపేట జిల్లా ఆనంతసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విశ్వతేజ కూడా 6వ తరగతి నుండే కథలు రాయడం ప్రారంభించాడు. విశ్వతేజలో ఉన్న ప్రతిభను గుర్తించిన హిందీ ఉపాధ్యాయుడు భైతి దుర్గయ్య అత డికి తగిన ప్రోత్సాహం అందించారు. దాంతో అతి తక్కువ సమయంలోనే అద్భుతమైన కథలు రాసి మంచి బాల రచయితగా ఎదిగాడు విశ్వతేజ.

విశ్వతేజ రాసిన కథలలో నుండి కొన్నింటిని ఎంపిక చేసి, దాతల సహాయంతో 'విశ్వతేజం' అనే పుస్తకంగా ప్రచురించారు భైతి దుర్గయ్య గారు. పుస్తక ముందుమాటలో ' విశ్వ బాలమేధావి తేజ' అంటూ ప్రముఖ బాల సాహితీవేత్త డా. అమ్మిన శ్రీనివాస రాజు గారు విశ్వతేజను అభినందిస్తూ ఆశీర్వచనాలు అందించారు. ఈ కథల పుస్తకంలో ఉన్న కథలన్నీ వాస్తవ సంఘటన ఆధారంగా రూపొందించినవే. పిల్లలు కూడా సులభంగా చదువుకొని అవగాహన చేసుకునేలా ఇందులోని కథలు ఉన్నాయి. 'విశ్వతేజం' పుస్తకంలో మొత్తం 18 కథలున్నాయి. మొదటి కథ 'బుద్ధి బలం' తొందరపాటుతో ఏ నిర్ణయం తీసుకోకూడదని కండ బలం కన్నా బుద్ధి బలం మిన్నని ఈ కథ ద్వారా తెలియజేశాడు. చెప్పుడు మాటలు వినడం వలన చేటు జరుగుతుందని వివరించిన కథ ఇది. మన మేలుకోరి సాయం చేసే వారిని ఎగతాళి చేయకూడదని 'ఏనుగు మాట వినుంటే' అనే కథ ద్వారా తెలియజేశారు. ఎవరైన మంచి చెప్తే వినాలి అనేది ఇందులో సారాంశంగా ఉంది. ఈర్ష, ద్వేషాలతో దేనిని సాధించలేమని, కష్టపడి సాధించింది మాత్రమే మన సొంతమవుతుందని 'అసూయ' కథ తెలియజేస్తుంది. 'బడి గంట' కథ క్రమశిక్షణతో చదివితేనే చదువు బాగా వస్తుందని తెలియజేసింది.అడవికి వచ్చిన వింత జంతువుల బారి నుండి కోతి తనకు వచ్చిన ఆలోచనతో అడవిలోని జంతువులను ఏ విధంగా రక్షించిందనేది కోతి ఆలోచన కథలో ఉంది. సేంద్రియ ఎరువులను వాడటం ద్వారా నాణ్యమైన పంట పండించి మంచి లాభాలను పొందవచ్చని 'రసాయనాలు వద్దు' అనే కథ ద్వారా తెలిపాడు. 'గాలిపటం' కథ ద్వారా పెద్దలు చెప్పిన మాటలు వినాలని, అలా వినకపోతే ఎట్లాంటి నష్టాలు జరుగుతాయనేది ఉదాహరణ పూర్వకంగా తెలియజేశాడు. ద్విచక్ర వాహన ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ద్వారా అంబులెన్స్ కు సమాచారం వెళ్లే విధంగా ఉండాలనే, ఒక అద్భుతమైన ఆలోచన చేసి 'భావిశాస్త్రవేత్త' అనిపించుకున్నాడు. 'చదువుకున్న రైతు' కథ ద్వారా చదువు వ్యవసాయం చేయడానికి కూడా ఉపయోగపడుతుందని తెలియజేశాడు. ఆధునిక కాలంలో పిల్లలు ఫోన్లో గేమ్ ఆడటం ద్వారా ఏ విధంగా నష్టపోతున్నారనేది "బెట్టింగ్ గేమ్" కథలో ఉంది. 'సింధూరం' అంటూ రాసిన కథ పహల్ గామ్‌లో జరిగిన సంఘటనను గుర్తుకు తెస్తుంది. కష్టపడి పట్టుదలతో చదివితే విజయం సాధించవచ్చునని 'మార్పు' కథ తెలియజేస్తుంది. 'వేసవి పతంగి' కథ పెద్దలు చెప్పిన మాటలు వినాలని తెలియజేస్తుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం ద్వారా నష్టాలు జరుగుతాయని 'తొందరపాటు' కథ తెలియజేస్తుంది. ఆపదలో ఒకరికొకరు సహాయం చేసుకోవాలని, శత్రువైన ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవాలని 'ఆపదలో సహాయం' అనే కథ ద్వారా తెలియజేశాడు. ఐకమత్యం లేకపోవడం వలన ఏ విధంగా నష్టపోతామనే విషయాన్ని 'కలిసి ఉంటే..' కథ ద్వారా తెలియజేశాడు. 'బైక్' కథ చిన్నతనంలోనే విద్యార్థులు బైకు నడపడం ద్వారా ప్రమాదాలు జరుగుతాయనే హెచ్చరికను తల్లిదండ్రులకు, పిల్లలకు తెలియజేసేలా ఉంది. ఇలా ఇందులో ఏ కథను తీసుకున్న ఎదో ఒక నీతి ఉన్నది. భవిష్యత్తులో విశ్వతేజ మరెన్నో మంచి కథలు రాస్తూ ఉత్తమ రచయితగా ఎదగాలని ఆశిద్దాం.**'విశ్వతేజం' పుస్తక వెల. 50 రూ.లు ప్రతులకు.. భైతి దుర్గయ్య, సెల్. 9959007914.సమీక్షకులు... కందుకూరి భాస్కర్,9441557188.**

# అగ్ర రాజ్యం అమెరికాలో ఉద్యోగుల తొలగింపు..




అగ్ర రాజ్యం అమెరికాలో ఉద్యోగులు తమ జాబ్ ఉంటుందో.. ఊడుతుందో కూడా తెలియని పరిస్థితిల్లో ఉన్నారు.. ఈ ఏడాదిలో ఏకంగా వన్ మిలియన్‌కు పైగా ఉద్యోగాలను ఇంటికి పంపించేశాయి ఆయా సంస్థలు.. అమెరికన్ ఉద్యోగ మార్కెట్ సంవత్సరాలాలలో అత్యంత అనిశ్చిత క్షణాల్లో ఒకటిగా చెబుతున్నారు.. ప్రైవేట్ కన్సల్టింగ్ సంస్థ ఛాలెంజర్, గ్రే %ఄ% క్రిస్మస్ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం.. అమెరికా కంపెనీలు అక్టోబర్‌లో 153,074 ఉద్యోగాల కోతలను ప్రకటించాయి, ఇది సెప్టెంబర్‌లో నమోదైన సంఖ్య కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ. దీనితో 2025లో మొత్తం తొలగింపుల సంఖ్య 1.09 మిలియన్లకు పైగా పెరిగింది.. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 65 శాతం అధికం.. 2020 తర్వాత సంవత్సరం నుండి ఇప్పటి వరకు అత్యధిక మొత్తం అని ది వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదికలో పేర్కొంది.. ఈ దారుణమైన సంఖ్య, అధికారిక ఉద్యోగాల డేటాను స్తంభింపజేసిన కొనసాగుతున్న యూఎస్ ప్రభుత్వ షట్‌డౌన్‌తో కలిసి, ఆర్థికవేత్తలు ప్రైవేట్ రంగ ఆధారాలను ఉపయోగించి కార్మిక మార్కెట్ నుంచి పూర్తి డేటాను సేకరించే ప్రయత్నం చేస్తున్నారు..

**ఉద్యోగాల కోతలకు కారణం ఇవేనా..?**

విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ప్రస్తుత ఉద్యోగుల తొలగింపులకు పలు కారణాలు ఉన్నాయి.. పన్నులతో పెరుగుతున్న ఖర్చులు, వినియోగదారుల డిమాండ్ మందగించడం.. పరిశ్రమలలో కృత్రిమ మేధస్సు (ఏఐ), ఆటోమేషన్ వైపు వేగంగా మొగ్గు చూపడంగా అంచనా వేస్తున్నారు.. డిమాండ్ తగ్గడం, ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం లేదా స్వీకరణ కారణంగా, చాలా కంపెనీలు తక్కువ మందితో పనిచేసేందుకు నిర్ణయం తీసుకుంటున్న నేపథ్యంలో ఈ పరిణామాలని –పార్థెనాన్ చీఫ్ ఎకనామిస్ట్ గ్రెగొరీ దాకో పేర్కొన్నారు.. ఇది ఒక్కసారి మాత్రమే జరిగే విషయం కాదు, ఇది కార్మిక మార్కెట్‌పై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందన్నారు.. ఆర్థిక మందగమన భయాల మధ్య సిలికాన్ వ్యాలీ నుండి వాల్ స్ట్రీట్ వరకు వర్క్‌ను ఆటోమేట్ చేయడం మరియు నియామకాలను తగ్గించడంతో టెక్ మరియు వైట్ కాలర్ రంగాలు కోతల భారాన్ని ఎదుర్కొంటున్నాయంటున్నారు.. దీనిపై ప్రభుత్వ నివేదిక లేకపోవడం మార్కెట్లను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.. సాధారణంగా, బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ తన నెలవారీ ఉపాధి నివేదికతో స్పష్టతను అందిస్తుంది.

## శబ్దాల ఆనందం చిన్నారుల చిరునవ్వుల పండుగ వేడుక



హైదరాబాద్‌లో డా. రావు'స్ ఈఎన్‌టీ కోక్లియర్ ఇంప్లాంట్ సెంటర్ ఆధ్వర్యంలో "వాయిసెస్ ఆఫ్ జాయ్" పేరుతో జరిగిన చిన్నారుల దినోత్సవ వేడుకలో 200కి పైగా కోక్లియర్ ఇంప్లాంట్ పొందిన పిల్లలు తమ కొత్త శబ్ద ప్రపంచాన్ని ఆనందంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ గైనకాలజిస్ట్ మరియు పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. మంజుల అనగాని ప్రధాన అతిథిగా హాజరై చిన్నారుల ఉత్సాహం, ప్రతిభను అభినందించారు. ఈ వేడుకకు మార్గదర్శకత్వం వహించిన డా. శ్రీ రావు, దేశాన్ని బధిరత రహిత భారత్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.పిల్లలు "ఐ క్యాన్ హియర్ యు నౌ", "ఎవరీ చైల్డ్ డిజర్వ్స్ ఎ వాయిస్" వంటి సందేశాలతో ర్యాంప్ వాక్ చేయగా, వారి పాటలు, నృత్యాలు, ఆటలతో వేదిక ఆనందభరితంగా మారింది. తల్లిదండ్రులు, వైద్యులు, థెరపిస్టులు కలసి ఈ పిల్లల పునర్జన్మ యాత్రలో భాగమవ్వడం గర్వకారణమని డా. శ్రీ రావు భావోద్వేగంగా తెలిపారు. ఆమె మాట్లాడుతూ ప్రతి చిన్నారికి వినికిడి శక్తి కేవలం శబ్దం కాదు, అది జీవితానికి నూతన ప్రారంభమని చెప్పారు.

డా. మంజుల అనగాని తన సందేశంలో కోక్లియర్ ఇంప్లాంట్ టెక్నాలజీ ద్వారా పిల్లలు మళ్లీ ప్రపంచాన్ని వినగలగడం నిజమైన అద్భుతమని అన్నారు. చిన్నారుల ఆత్మవిశ్వాసం, ఉత్సాహం చూసి ఆనందభాష్పాలు ఆపుకోలేకపోయినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల మొదటి వినికిడి అనుభవాలను చూపించే చిన్న డాక్యుమెంటరీ ప్రదర్శించబడగా, ప్రేక్షకులందరూ భావోద్వేగానికి లోనయ్యారు.కార్యక్రమం చివరగా డా. రావు'స్ ఈఎన్‌టీ బృందం వైద్యులు, థెరపిస్టులు, తల్లిదండ్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేసింది. చిన్నారుల కోసం ఉచిత కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు, అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని డా. శ్రీ రావు హామీ ఇచ్చారు. "వాయిసెస్ ఆఫ్ జాయ్" కేవలం వేడుక కాదు, అది ప్రతి చిన్నారి స్వరానికి విలువ ఇచ్చే సందేశమని, ప్రతి హృదయంలో ఆశ, ఆనందం నింపే శబ్దపండుగగా నిలిచిందని తెలిపారు.

## హనుమాన్ చలీసా 108 వారాల భక్తి సమాప్తి వేడుక




పరమపూజ్య స్వామి రామదేవ్ జీ మహారాజ్ మరియు ఆచార్య బాలకృష్ణ జీ మహారాజ్ ఆశీర్వాదాలతో మహిళా పతంజలి యోగ సమితి తెలంగాణ ఆధ్వర్యంలో 108 వారాల నిరంతర హనుమాన్ చలీసా పారాయణం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా నవంబర్ 9, 2025న సికింద్రాబాద్ బాలమ్రాయిలోని క్లాసిక్ గార్డెన్‌లో ఘనంగా సంగీత సుందరకాండ పారాయణం నిర్వహించబడింది. రాంబాగ్ అట్టాపూర్ హైదరాబాదు సుందరకాండ సత్సంగ సమితి కళాకారులు మధురమైన స్వరాలతో సుందరకాండ గానం చేసి భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచారు.రాష్ట్రాధ్యక్షురాలు శ్రీమతి మంజుశ్రీ మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా నిరంతర భక్తి యజ్ఞంగా కొనసాగిన ఈ చలీసా పారాయణం ద్వారా తెలంగాణ అంతటా ఆధ్యాత్మిక చైతన్యం వ్యాపించిందని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులైన ఆర్. రోషా, కె. యమున, నీలం త్రిపాఠి, పి. తులసి, అలకనంద కార్వా, శోభా మందానీ, రామలత మోడి, నిర్మల మోదానీ, సునీత ధోండీ తదితరుల నాయకత్వంలో వచ్చిన బృందాల సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.కార్యక్రమం చివరగా శ్రీ హనుమాన్ ఆరతి ఘనంగా నిర్వహించగా, అనంతరం ప్రసాదం పంపిణీ చేయబడింది. ఈ సందర్భంగా భక్తులందరూ ఒకే ఆధ్యాత్మిక కుటుంబంగా ఏకత భావంతో పాల్గొని, శ్రీ హనుమంతుని కృపతో శాంతి, శ్రద్ధ, భక్తి, ఆనందాలు నిండిన వాతావరణాన్ని సృష్టించారు.

## కోక్ బడీ యాప్ - కిరాణా దుకాణాలకు డిజిటల్ తోడు




న్యూఢిల్లీ నవంబర్ 2025: భారతదేశ వ్యాపార వ్యవస్థలో కీలకమైన కిరాణా దుకాణాలకు సులభత, వేగం, పారదర్శకతను అందించేందుకు కోకా కోలా ఇండియా "కోక్ బడీ" అనే స్మార్ట్ ఎఐ ఆధారిత డిజిటల్ యాప్‌ను విస్తరించింది. ఈ యాప్‌ను దేశవ్యాప్తంగా 10 లక్షలకుపైగా రిటైలర్లు ఉపయోగిస్తున్నారు. సులభమైన ఇంటర్‌ఫేస్, పారదర్శక ఆఫర్లు, కృత్రిమ మేధస్సుతో రూపొందించిన సలహాలు ఈ యాప్‌ను ప్రముఖ ఎఫ్‌ఎంసిజి ఇబి2బి ప్లాట్‌ఫార్మ్‌గా నిలబెట్టాయి. వ్యాపారులు తమ ఇష్టమైన కోకా కోలా ఉత్పత్తులను సులభంగా ఆర్డర్ చేయడంతో పాటు కొత్త ఆఫర్లు, ప్రోమోషన్లు, డెలివరీ వివరాలను తక్షణం తెలుసుకుంటున్నారు.

హైదరాబాద్ వంటి నగరాల్లోని వ్యాపారులు కోక్ బడీ ద్వారా తమ వ్యాపారం ఆధునీకరించుకున్నారని తెలిపారు.

దుకాణదారుడు ఆదిత్య అరోరా మాట్లాడుతూ "ఈ యాప్ మా దుకాణ కార్యకలాపాల్లో స్పష్టత, సౌలభ్యం తెచ్చింది. ఎప్పుడైనా ఆర్డర్ చేయగలగడం, ఆఫర్లను వెంటనే తెలుసుకోవడం మాకు ఎంతో మేలు చేసింది" అన్నారు. మరో వ్యాపారి ప్రదీప్ మాట్లాడుతూ "'సజెస్టెడ్ ఆర్డర్' ఫీచర్ నా పాత కొనుగోలు రికార్డుల ఆధారంగా ఉత్పత్తులను సూచిస్తుంది, ఇది నా పనిని సులభం చేస్తుంది" అన్నారు.కోక్ బడీ యాప్ ద్వారా దుకాణదారులు ఎప్పుడైనా ఆర్డర్లు చేయడం, డెలివరీలను ట్రాక్ చేయడం, ధరలు మరియు కొత్త స్కీమ్స్ తెలుసుకోవడం వంటి సౌకర్యాలు పొందుతున్నారు. కోకా కోలా ఇండియా వైస్ ప్రెసిడెంట్ అంబుజ్ దేవ్ సింగ్ తెలిపారు: "డిజిటల్ శక్తివంతత రిటైల్ రంగ అభివృద్ధికి కీలకం. కోక్ బడీ ద్వారా ప్రతి రిటైలర్‌కు సులభమైన ఆన్‌లైన్ ఆర్డరింగ్ సౌకర్యం అందుతోంది." ఇలా కోక్ బడీ కిరాణా వ్యాపారాన్ని ఆధునీకరిస్తూ, వినియోగదారులకు ఎప్పుడైనా తమ ఇష్టమైన కోకా కోలా పానీయాలు అందుబాటులో ఉండేలా చేస్తోంది.

## ముగిసిన అర్ధ సంవత్సరానికి బెర్జర్ ఆర్థిక

సెప్టెంబర్ 30, 2025తో ముగిసిన అర్ధ సంవత్సరానికి కార్యకలాపాల నుండి ఆదాయం రూ. 6,028.3 కోట్లు, గత సంవత్సరం ఇదే కాలంలో రూ. 5,865.6 కోట్లు, ఇది గత సంవత్సరం ఇదే కాలంలో 2.8% పెరుగుదలను సూచిస్తుంది. సెప్టెంబర్ 30, 2025తో ముగిసిన అర్ధ సంవత్సరానికి ఇతర ఆదాయాన్ని మినహాయించి రూ. గత సంవత్సరం ఇదే కాలంలో 956.6 కోట్లు,గత సంవత్సరం ఇదే కాలంలో కంటే 7.9% తగ్గుదల.

సెప్టెంబర్ 30, 2025 తో ముగిసిన అర్ధ సంవత్సరానికి నికర లాభం గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో 623.9 కోట్లు, ఇది గత సంవత్సరం ఇదే కాలానికి చెందిన క్లాస్‌ను సూచిస్తుంది. గత సంవత్సరం ఇదే కాలంలో 534.5 కోట్లు, ఇది గత సంవత్సరం ఇదే కాలంలో 12.1% తగ్గుదలను సూచిస్తుంది.

"ఈ త్రైమాసికంలో పొడిగించిన రుతుపవనాల సీజన్ చాలా మార్కెట్లలో డిమాండ్ తగ్గింది, వీటిలో మేము అధిక సింగిల్ డిజిట్ వాల్యూమ్ వృద్ధిని మరియు తక్కువ సానుకూల ఆదాయ వృద్ధిని అందించగలిగాము. ఈ త్రైమాసికంలో ఆదాయ వృద్ధి రేటు మ్యూట్ అయినప్పటికీ, మా అంచనాల ప్రకారం, పెయింట్స్ & పూతల రంగంలో ప్రధాన లిస్టెడ్ కంపెనీలలో ఏప్రిల్ 25 నుండి సెప్టెంబర్ 25 వరకు FY25 స్థాయిలతో పోలిస్తే మా మార్కెట్ వాటాను మెరుగుపరుచుకుంటూనే ఉన్నాము. ప్రతికూల స్కేల్ ప్రభావం మరియు ఈ త్రైమాసికంలో బాహ్య ఉత్పత్తుల అమ్మకాలు తక్కువగా ఉండటం మరియు బ్రాండ్ నిర్మాణ ప్రయత్నాలలో పెరిగిన పెట్టుబడుల కారణంగా ప్రతికూల ఉత్పత్తి మిశ్రమం లాభదాయకతను ప్రభావితం చేసింది.

నిర్మాణ రసాయనాలు మరియు కలప పూతలలో మేము ఆరోగ్యకరమైన మరియు బలమైన వృద్ధిని నమోదు చేస్తూనే ఉన్నాము. ఆటోమోటివ్ మరియు పౌడర్ కోటింగ్స్ పనితీరు మధ్యస్థ-సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేయగా, ప్రొటెక్టివ్ కోలింగ్స్ మరియు జనరల్ ఇండస్ట్రియల్ కోలింగ్స్ స్థిరమైన వృద్ధిని నమోదు చేశాయి. విభాగాలలో దేశీయ డిమాండ్ సూచికలలో క్రమంగా మెరుగుదల ముందుకు సాగడం సానుకూల సూచిక.

ఈ ఆర్థిక సంవత్సరం మిగిలిన కాలంలో డిమాండ్‌లో మెరుగుదల కొనసాగుతుందని మేము ఆశిస్తున్నాము. అంతర్జాతీయ సుంకాల నుండి కొనసాగుతున్న అస్థిర భౌగోళిక రాజకీయ పరిస్థితి మరియు అనిశ్చితి చర్చలు ముందుకు సాగే ప్రమాద కారకాలు మరియు మేము త్వరలోనే పరిష్కరించాము.బెర్గర్ పెయింట్స్‌లో మేము నెట్‌వర్క్ విస్తరణ, ఆవిష్కరణ మరియు బ్రాండ్ నిర్మాణంపై మా ప్రయత్నాలను కొనసాగిస్తాము.

## ఇష్టారాజ్యంగా వెండి కొంటు భారీగా జరిమానా ?




వెండి ధరలు భారీగా పెరుగుతుండడంతో చాలా మంది సిల్వర్‌పై పెట్టుబడి పెడుతున్నారు. అయితే ఇంట్లో ఎంత వెండి ఉండొచ్చు.? దీనికి ఏమైనా లిమిట్స్ ఉన్నాయా.? లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

మన దేశంలో బంగారం మాదిరిగా వెండి కూడా ఆభరణాలు, పాత్రలు, పెట్టుబడిగా వాడుతున్నారు. అయితే ఇంట్లో ఎంత వెండి ఉండొచ్చు, దీనికి ఆర్‌బిఐ ఏమైనా లిమిట్ పెట్టిందా? లఆంటి సందేహాలు వస్తుంటాయి. అయితే ఆదాయపు పన్ను శాఖ కానీ వెండి ఉంచుకోవడంపై ఎలాంటి పరిమితి పెట్టలేదు. అంటే మీరు చట్టబద్ధంగా కొనుగోలు చేసినా, లేదా వారసత్వంగా పొందినా, ఎంత వెండైనా ఇంట్లో ఉంచుకోవచ్చు.

**బిల్లు, రశీదు తప్పనిసరి**

వెండిపై పరిమితి లేకపోయినా, కొనుగోలు చేసినప్పుడు తీసుకున్న బిల్లు లేదా రశీదు తప్పనిసరిగా ఉంచుకోవాలి. ఎందుకంటే భవిష్యత్తులో ఆదాయపు పన్ను శాఖ తనిఖీ చేసినప్పుడు, మీరు వెండి చట్టబద్ధంగా కొనుగోలు చేశారని నిరూపించడానికి రశీదు అవసరం అవుతుంది. ఒకవేళ బిల్లు లేకపోతే అధికారులు దానిని అన్‌డిక్లేర్డ్ అసెట్‌గా భావిస్తారు. దీంతో పన్ను లేదా జరిమానా విధించే అవకాశం ఉంటుంది.

**వెండిని అమ్మితే పన్ను ఎలా ఉంటుంది?**

మీరు వెండిని పెట్టుబడిగా కొనుగోలు చేసి తర్వాత అమ్మి లాభం పొందితే, దానిపై క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ వస్తుంది. మీరు వెండిని 24 నెలలలోపు అమ్మితే షార్ట్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ కింద పన్ను పడుతుంది. ఇది మీ ఆదాయపు పన్ను శ్రేణి ప్రకారం ఉంటుంది. 24 నెలల తర్వాత అమ్మితే → లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ కింద వస్తుంది.

**2024 తర్వాత కొత్త ట్యాక్స్ నియమాలు**

జూలై 23, 2024 తర్వాత కొనుగోలు చేసిన వెండిపై 12.5% లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ పడుతుంది. ఇందులో ద్రవ్యోల్బణం సర్దుబాటు ప్రయోజనం ఉండదు. అయితే జూలై 23, 2024కు ముందు కొనుగోలు చేసిన వెండిపై పాత నియమాల ప్రకారం 20% పన్ను మాత్రమే ఉంటుంది, అందులో ద్రవ్యోల్బణ ప్రయోజనం కూడా లభిస్తుంది.

**ఆన్‌లైన్ వెండి పెట్టుబడులు – సురక్షితం, సులభం**

మీరు ఫిజికల్ వెండి కొనకుండా సిల్వర్ ఈటిఎఫ్ లేదా సిల్వర్ మ్యూచువల్ ఫండ్లో పెట్టుబడి పెడితే కూడా పన్ను నియమాలు దాదాపు అలాగే ఉంటాయి. ఇవి ఆన్‌లైన్‌లో కొనుగోలు, అమ్మకం జరగడంతో రికార్డులు ముందుగానే ఉంటాయి. అందువల్ల ట్యాక్స్ ఫైలింగ్ సమయంలో సాక్ష్యాలు చూపడం చాలా సులభమవుతుంది.

## ముత్తూట్ ఫైనాన్స్ ఉన్నత విద్య స్కాలర్‌షిప్‌లు




భారతదేశంలో అతిపెద్ద గోల్డ్ లోన్ ఎన్ బిఎఫ్ సి ముత్తూట్ ఫైనాన్స్, ముత్తూట్ ఎం జార్జ్ హయ్యర్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్‌ల 2025-26 యొక్క 9వ ఎడిషన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ప్రొఫెషనల్ కోర్సులలో ఉన్నత విద్యను అభ్యసించే మెరిటోరియస్ విద్యార్థులకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా దాని ప్రొఫెషనల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ 2025-26 కోసం ఇప్పుడు దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి. గత తొమ్మిది ఎడిషన్‌లలో, ఈ చొరవ మొత్తం 394 మంది విద్యార్థులకు మద్దతు ఇచ్చింది, మొత్తం ₹3.94 కోట్ల స్కాలర్‌షిప్ ఖర్చుతో.

ఈ చొరవ కింద, 2025 విద్యా సంవత్సరంలో బిటెక్, ఎంబిబిఎస్ లేదా బిఎస్‌సి నర్సింగ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశం పొందిన మెరిటోరియస్ విద్యార్థులకు 210 స్కాలర్‌షిప్‌లు ప్రదానం చేయబడతాయి. కేరళ మరియు బెంగళూరు, హైదరాబాద్, ముంబై, ఢిల్లీ, చెన్నై మరియు కోల్‌కతా వంటి ప్రధాన నగరాల నుండి అర్హతగల విద్యార్థులు ఇప్పుడు స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తుదారులు తమ స్కాలర్‌షిప్ దరఖాస్తులను సమర్పించేటప్పుడు, వారి అడ్మిషన్ కళాశాల స్థానాన్ని కాకుండా, వారి శాశ్వత నివాస స్థలానికి సంబంధించిన ప్రాంతాన్ని ఎంచుకోవాలి. అర్హత కలిగిన విద్యార్థులు ఇప్పుడు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ నవంబర్ 30, 2025.స్కాలర్‌షిప్‌లను దరఖాస్తు చేసుకోవడానికి అర్హత ప్రమాణాలు.అభ్యర్థి అర్హత పరీక్షలో (ం2) 90% లేదా తత్సమాన గ్రేడింగ్ పొందాలి.దరఖాస్తుదారుడి కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ 2 లక్షలకు మించకూడదు.

అభ్యర్థి సంబంధిత ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాలి మరియు గుర్తింపు పొందిన విద్యా సంస్థలో ప్రవేశం పొంది ఉండాలి.

ఎంపికైన ప్రతి ఎంబి బిఎస్ విద్యార్థికి మొత్తం ₹2,40,000 స్కాలర్‌షిప్ లభిస్తుంది, అయితే బిటెక్ మరియు బిఎస్ సి నర్సింగ్ చదువుతున్న విద్యార్థులకు నాలుగు సంవత్సరాల కోర్సు వ్యవధిని కవర్ చేస్తూ ఒక్కొక్కరికి ₹1,20,000 మంజూరు చేయబడుతుంది. ప్రతి ప్రాంతం నుండి ఎంబిబిఎస్, బి.టెక్, మరియు బిఎస్సి నర్సింగ్ (మొత్తం 30 మంది విద్యార్థులు) అనే ప్రతి విభాగం నుండి 10 మంది విద్యార్థులను స్కాలర్‌షిప్‌ల కోసం ఎంపిక చేస్తారు. ఇప్పుడు దాని తొమ్మిదవ ఎడిషన్‌లోకి ప్రవేశిస్తున్న ముత్తూట్ ఎం జార్జ్ హయ్యర్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్, ఉన్నత విద్యను ప్రోత్సహించడంలో మరియు భారతదేశ యువతను సమ్మిళిత మరియు సమానమైన అభ్యాస అవకాశాల ద్వారా శక్తివంతం చేయడంలో కంపెనీ యొక్క అచంచలమైన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది.

ఈ చొరవ గురించి మాట్లాడుతూ, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ ఎండి జార్జ్ అలెగ్జాండర్ ముత్తూట్ ఇలా అన్నారు: "విద్యకు వ్యక్తులను మాత్రమే కాకుండా, మొత్తం సమాజాలను కూడా మార్చే శక్తి ఉంది. ముత్తూట్‌లో ఆర్థికపరంగా, ప్రతి అర్హులైన విద్యార్థికి ఆర్థిక సవాళ్లతో సంబంధం లేకుండా వారి కలలను కొనసాగించడానికి సమాన అవకాశం ఉండాలని మేము విశ్వసిస్తున్నాము. ముత్తూట్ ఎం జార్జ్ హయ్యర్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ ద్వారా, ప్రకాశవంతమైన యువ మనస్సులు వారి సామర్థ్యాన్ని గ్రహించడానికి మరియు సమాజ పురోగతికి అర్థవంతంగా దోహదపడటానికి మేము లక్ష్యంగా పెట్టుకున్నాము." అని అన్నారు.

## డిజిటల్ గోల్డ్ కొనేవారికి సెబీ తీవ్ర హెచ్చరిక



భారతదేశంలో అతిపెద్ద గోల్డ్ లోన్ ఎన్ బిఎఫ్ సి ముత్తూట్ ఫైనాన్స్, ముత్తూట్ ఎం జార్జ్ హయ్యర్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్‌ల 2025-26 యొక్క 9వ ఎడిషన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ప్రొఫెషనల్ కోర్సులలో ఉన్నత విద్యను అభ్యసించే మెరిటోరియస్ విద్యార్థులకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా దాని ప్రొఫెషనల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ 2025-26 కోసం ఇప్పుడు దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి. గత తొమ్మిది ఎడిషన్‌లలో, ఈ చొరవ మొత్తం 394 మంది విద్యార్థులకు మద్దతు ఇచ్చింది, మొత్తం ₹3.94 కోట్ల స్కాలర్‌షిప్ ఖర్చుతో.

ఈ చొరవ కింద, 2025 విద్యా సంవత్సరంలో బిటెక్, ఎంబిబిఎస్ లేదా బిఎస్‌సి నర్సింగ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశం పొందిన మెరిటోరియస్ విద్యార్థులకు 210 స్కాలర్‌షిప్‌లు ప్రదానం చేయబడతాయి. కేరళ మరియు బెంగళూరు, హైదరాబాద్, ముంబై, ఢిల్లీ, చెన్నై మరియు కోల్‌కతా వంటి ప్రధాన నగరాల నుండి అర్హతగల విద్యార్థులు ఇప్పుడు స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తుదారులు తమ స్కాలర్‌షిప్ దరఖాస్తులను సమర్పించేటప్పుడు, వారి అడ్మిషన్ కళాశాల స్థానాన్ని కాకుండా, వారి శాశ్వత నివాస స్థలానికి సంబంధించిన ప్రాంతాన్ని ఎంచుకోవాలి. అర్హత కలిగిన విద్యార్థులు ఇప్పుడు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ నవంబర్ 30, 2025.స్కాలర్‌షిప్‌లను దరఖాస్తు చేసుకోవడానికి అర్హత ప్రమాణాలు.అభ్యర్థి అర్హత పరీక్షలో (ం2) 90% లేదా తత్సమాన గ్రేడింగ్ పొందాలి.దరఖాస్తుదారుడి కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ 2 లక్షలకు మించకూడదు.

అభ్యర్థి సంబంధిత ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాలి మరియు గుర్తింపు పొందిన విద్యా సంస్థలో ప్రవేశం పొంది ఉండాలి.

ఎంపికైన ప్రతి ఎంబి బిఎస్ విద్యార్థికి మొత్తం ₹2,40,000 స్కాలర్‌షిప్ లభిస్తుంది, అయితే బిటెక్ మరియు బిఎస్ సి నర్సింగ్ చదువుతున్న విద్యార్థులకు నాలుగు సంవత్సరాల కోర్సు వ్యవధిని కవర్ చేస్తూ ఒక్కొక్కరికి ₹1,20,000 మంజూరు చేయబడుతుంది. ప్రతి ప్రాంతం నుండి ఎంబిబిఎస్, బి.టెక్, మరియు బిఎస్సి నర్సింగ్ (మొత్తం 30 మంది విద్యార్థులు) అనే ప్రతి విభాగం నుండి 10 మంది విద్యార్థులను స్కాలర్‌షిప్‌ల కోసం ఎంపిక చేస్తారు. ఇప్పుడు దాని తొమ్మిదవ ఎడిషన్‌లోకి ప్రవేశిస్తున్న ముత్తూట్ ఎం జార్జ్ హయ్యర్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్, ఉన్నత విద్యను ప్రోత్సహించడంలో మరియు భారతదేశ యువతను సమ్మిళిత మరియు సమానమైన అభ్యాస అవకాశాల ద్వారా శక్తివంతం చేయడంలో కంపెనీ యొక్క అచంచలమైన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది.

ఈ చొరవ గురించి మాట్లాడుతూ, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ ఎండి జార్జ్ అలెగ్జాండర్ ముత్తూట్ ఇలా అన్నారు: "విద్యకు వ్యక్తులను మాత్రమే కాకుండా, మొత్తం సమాజాలను కూడా మార్చే శక్తి ఉంది. ముత్తూట్‌లో ఆర్థికపరంగా, ప్రతి అర్హులైన విద్యార్థికి ఆర్థిక సవాళ్లతో సంబంధం లేకుండా వారి కలలను కొనసాగించడానికి సమాన అవకాశం ఉండాలని మేము విశ్వసిస్తున్నాము.

ముత్తూట్ ఎం జార్జ్ హయ్యర్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ ద్వారా, ప్రకాశవంతమైన యువ మనస్సులు వారి సామర్థ్యాన్ని గ్రహించడానికి మరియు సమాజ పురోగతికి అర్థవంతంగా దోహదపడటానికి మేము లక్ష్యంగా పెట్టుకున్నాము." అని అన్నారు.

## దుబాయ్‌లో ప్రపంచ తెలుగు ఐటీ మహాసభ ఘనంగా జరగనుంది



హైదరాబాద్/దుబాయ్ నవంబర్ 2025: ప్రపంచ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ (డబ్ల్యుటిఐటిసి) ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు ఐటీ మహాసభ 2025 డిసెంబర్ 12 నుంచి 14 వరకు యూఏఈలోని ప్రతిష్టాత్మక దుబాయ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో జరగనుంది. మూడు రోజులపాటు జరిగే ఈ గ్లోబల్ మహాసభలో 100కు పైగా దేశాల తెలుగు టెక్నాలజీ నిపుణులు, వ్యాపారవేత్తలు, ఇన్నోవేటర్లు, పెట్టుబడిదారులు పాల్గొననున్నారు. మొదటి రోజు ప్రత్యేక నెట్‌వర్కింగ్ ఈవెంట్, యాచ్ పార్టీతో ప్రారంభమై, తరువాతి రోజుల్లో ప్రధాన సదస్సులు, 2026-28 గ్లోబల్ లీడర్‌షిప్ టీమ్ ప్రతిజ్ఞ స్వీకార వేడుకలు జరగనున్నాయి.

2023లో సింగపూర్‌లో నిర్వహించిన గత మహాసభలో 3,000కి పైగా ప్రతినిధులు పాల్గొనగా, ఈసారి దుబాయ్ వేదికగా మరింత వైభవంగా జరగనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చైన్, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్ డిజైన్, సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్, అగ్రిటెక్ వంటి రంగాల్లో నూతన సాంకేతికతలను ఈ వేదిక ప్రదర్శించనుంది. యూఏఈ ప్రభుత్వ ప్రతినిధులు, ఆసియా, యూరప్, ఉత్తర అమెరికా దేశాల గ్లోబల్ టెక్ నేతలు పాల్గొని తెలుగు ప్రతిభను ప్రపంచానికి చాటనున్నారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఈ మహాసభకు అధికారిక మద్దతు ప్రకటించాయి. రెండు రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులు తమ డిజిటల్ రోడ్‌మ్యాప్, స్టార్టప్, ఇన్నోవేషన్ ప్రాజెక్టులను ఈ వేదికపై ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా డబ్ల్యుటిఐటిసి ఛైర్మన్ సుందీప్ కుమార్ మక్తాలా మాట్లాడుతూ, "సింగపూర్ విజయం తర్వాత దుబాయ్ మన తదుపరి మైలురాయి. ఇది కేవలం టెక్నాలజీ కాన్ఫరెన్స్ కాదు ం ఇది తెలుగు గర్వం, సృజనాత్మకత, నాయకత్వానికి వేదిక" అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ఐటీ నిపుణులు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు, స్టార్టప్స్ ఈ చారిత్రాత్మక మహాసభలో పాల్గొనాలని డబ్ల్యుటిఐటిసి ఆహ్వానం పలికింది.

## బీఎస్ఎన్ఎల్ అద్భుతమైన ఆఫర్..

### రూ.1 కే రోజుకు 2 జిబి డేటా, అన్ లిమిటెడ్ కాల్స్




ప్రభుత్వ టెలికాం కంపెనీ బీఎస్ఎన్ఎల్ తన కస్టమర్ల కోసం అదిరిపోయే ఆఫర్‌ను తీసుకొచ్చింది. ఈ ఆఫర్ కేవలం ఒక రూపాయికి నెల రోజుల పాటు ఉచిత కాలింగ్, హై-స్పీడ్ డేటా, ఎస్ఎంఎస్ లను అందిస్తుంది. అయితే, ఇది పరిమిత కాల ఆఫర్ అని, నవంబర్ 15న ముగుస్తుందని తెలిపింది. కాబట్టి, మీరు ఒక నెల మొత్తం తక్కువ ధరకు ఉచిత కాలింగ్, హై-స్పీడ్ డేటాను ఆస్వాదించాలనుకుంటే, ఈ బిఎస్ ఎన్ ఎల్ ఆఫర్ పై ఓ లుక్కేయండి.కొత్త కస్టమర్లను ఆకర్షించడానికి బిఎస్ ఎన్ ఎల్ ఈ అద్భుతమైన ఆఫర్‌ను అందిస్తోంది. కేవలం రూ. 1కే 30 రోజుల వ్యాలిడిటీని అందిస్తోంది. ఈ ప్లాన్‌లో రోజుకు 2 జిబి హై-స్పీడ్ డేటా, అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత కాలింగ్ కూడా ఉన్నాయి. ఇంకా, ఈ ప్లాన్‌లో రోజుకు 100 ఎస్ఎంఎస్ లు కూడా ఉన్నాయి. అంటే మీరు మొత్తం నెలకు 60 జిబి డేటా, పూర్తి కాలింగ్ ప్రయోజనాలను అందుకుంటారు. అయితే, డేటా పరిమితిని చేరుకున్న తర్వాత, మీ ఇంటర్నెట్ వేగం 40 కెపబిపిఎస్ కి తగ్గుతుంది. ఈ ఆఫర్ ఇప్పటికే ఉన్న వినియోగదారులకు వర్తించదు. కంపెనీ ఈ ఆఫర్‌ను కొత్త బిఎస్ ఎన్ ఎల్ వినియోగదారులకు మాత్రమే అందిస్తోంది. ప్రస్తుత కస్టమర్లు ఈ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోలేరు. కంపెనీ కొత్త కనెక్షన్‌లతో ఉచిత 4జి సిమ్‌ను కూడా అందిస్తోంది, కాబట్టి వినియోగదారులు అదనపు డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. ఈ రూ. 1 ఆఫర్‌ను పొందడానికి, మీరు మీ సమీపంలోని బిఎస్ ఎన్ ఎల్ రిటైలర్ లేదా కామన్ సర్వీస్ సెంటర్‌ను సందర్శించవచ్చు. ప్రత్యామ్నాయంగా, దీనిని బిఎస్ ఎన్ ఎల్ వెబ్‌సైట్ లేదా బిఎస్ ఎన్ ఎల్ సెల్ఫ్-కేర్ యాప్ ద్వారా యాక్టివేట్ చేసుకోవచ్చు, కానీ ఈ ఆఫర్ నవంబర్ 15 వరకు మాత్రమే చెల్లుతుందని గమనించాలి.

## జియోమార్ట్ భారీ వింటర్ ఆఫర్లు..




జియోమార్ట్ మళ్లీ వినియోగదారులను ఆకట్టుకునేలా అద్భుతమైన ఆఫర్లను తీసుకొచ్చింది. చలికాలం మొదలయ్యే ఈ సమయంలో ప్రతి ఇంటికి అవసరమయ్యే వస్తువులపై భారీ తగ్గింపులు అందిస్తోంది. వింటర్ సేవింగ్స్ కార్నివల్ పేరుతో ప్రారంభమైన ఈ సీజనల్ ఆఫర్‌లో గృహ అవసరాలన్నీ సగం ధరలో లభిస్తున్నాయి. ముఖ్యంగా టీ, కాఫీ, వాషింగ్ పౌడర్లు, బాడీ లోషన్లు, రైస్, హార్లిక్స్ వంటి వస్తువులపై 50 శాతం వరకు డిస్కౌంట్ ప్రకటించడం వినియోగదారులకు నిజంగా బంపర్ గిఫ్ట్ అన్నమాట.

మార్కెట్ ధరతో పోలిస్తే సగం రేటుకే..:చలికాలం అంటే చలి ఎక్కువ, శరీర సంరక్షణ కూడా ఎక్కువ. అలాంటి సమయంలో జియోమార్ట్ ఇచ్చిన ఈ వింటర్ ఆఫర్లు ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా ఉన్నాయి. రెడ్ లేబుల్ టీ, వాసెలిన్, డోవ్ బాడీ లోషన్, హార్లిక్స్, సర్ఫ్ ఎక్సెల్, మెక్కెన్ ఫ్రెంచ్ ఫ్రైస్, దావత్ రైస్ వంటి ప్రసిద్ధ బ్రాండ్లన్నీ ఈ ఆఫర్‌లో భాగమయ్యాయి. దాదాపు అన్ని వస్తువులు మార్కెట్ ధరతో పోలిస్తే సగం రేటుకే దొరుకుతున్నాయి.

క్రేజీ డీల్స్ సెక్షన్:ఇక క్రేజీ డీల్స్ సెక్షన్ చూసినా అబ్బో అనిపించక మానరు. దావత్ దేవాయా ప్రీమియం రైస్ (5 కిలోలు) ఇప్పుడు రూ.449కే లభిస్తోంది. అసలు ధర రూ.845 ఉండగా దాదాపు సగం తగ్గించారు. అంతేకాదు హెయిర్ ఆయిల్ కేటగిరీలో ఉన్న బజాజ్, డాబర్ బాదాం ఆయిల్ వంటి బ్రాండ్లపై కూడా 55% వరకు తగ్గింపు ఉంది. ఇవన్నీ ఇవాళ్టికే ప్రత్యేక ఆఫర్లు, కాబట్టి స్టాక్ ఉన్నంతవరకే కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది.

ఉల్లిపాయ కేవలం రూ.5కే:ఇంకా ఆశ్చర్యకరమైన ఆఫర్ అంటే ఉల్లిపాయ ధరే. జియోమార్ట్‌లో ఇప్పుడు ఒక కిలో ఉల్లిపాయ కేవలం రూ.5కే దొరుకుతోంది. మార్కెట్‌లో ప్రస్తుతం 40 రూపాయలకు అమ్ముడవుతున్న ఉల్లిపాయ ఇంత తక్కువ ధరకే దొరకడం నిజంగా షాకింగ్ ఆఫర్. అయితే ఒక్క ఆర్డర్‌కు ఒక కిలో మాత్రమే తీసుకునే అవకాశం ఉంటుంది.

50శాతం వరకు డిస్కౌంట్:వంటింట్లో ముఖ్యమైన మసాలా దినుసులపై కూడా పెద్ద తగ్గింపు ఇచ్చారు. పసుపు, మిరప పొడి, జీలకర్ర, ధనియాలు, దాల్చిన చెక్క, లవంగాలు వంటి మసాలాలపై 50శాతం వరకు డిస్కౌంట్ ఉంది. వంటకాలకు రుచి, వాసన తెచ్చే ఈ పదార్థాలు ఇప్పుడు అర్ధధరకే లభించడం ఇంటింటికీ సంతోషకరమైన వార్త.

బై 4 గెట్ 1 ఫ్రీ ఆఫర్:ఇక చలికాలంలో చర్మ సంరక్షణకు తప్పనిసరిగా అవసరమయ్యే సబ్బులు, షవర్ జెల్స్ మీద కూడా సోప్ ఫెస్ట్ ఆఫర్ అందుబాటులో ఉంది. ఫియామా, సాంటూర్, పెయర్స్, డోవ్ వంటి ప్రసిద్ధ బ్రాండ్ల సబ్బులు 30శాతం వరకు తగ్గింపుతో అందిస్తున్నారు. అంతేకాదు ఫియామా సబ్బులపై బై 4 గెట్ 1 ఫ్రీ ఆఫర్ కూడా ఉంది. చలికాలంలో స్కిన్ పొడిబారకుండా ఉండాలంటే ఈ సబ్బులు ఎంతో ఉపయోగపడతాయి.

హ్యాపీ అవర్ కూపన్లు:జియోమార్ట్ యాప్‌లో హ్యాపీ అవర్ కూపన్లు కూడా అందుబాటులో ఉన్నాయి. కొన్ని గంటలపాటు ఈ కూపన్లను ఉపయోగిస్తే మరింత తక్కువ ధరలో వస్తువులు పొందవచ్చు. అలాగే లో ప్రైస్ గ్యారంటీతో ఇతర యాప్‌ల కంటే తక్కువ ధరలోనే ఉత్పత్తులు అందిస్తామని జియోమార్ట్ హామీ ఇస్తోంది. ఉదయం 10 గంటల లోపే ఆర్డర్ చేస్తే, డెలివరీ వేగంగా పూర్తవుతుంది.

ప్రతీ వస్తువు తక్కువ ధరకే:ఈ చలికాలం కోసం జియోమార్ట్ తీసుకొచ్చిన వింటర్ సేవింగ్స్ కార్నివాల్ ఆఫర్లు ప్రతి కుటుంబానికి ఉపయోగపడేలా ఉన్నాయి. బియ్యం నుండి సబ్బుల వరకు, మసాలాల నుండి లోషన్ల వరకు ప్రతి వస్తువు తక్కువ ధరకే దొరుకుతోంది. కాబట్టి మీ రోజువారీ అవసరాల్ని తగ్గింపుతో పూర్తిచేసుకోవాలంటే, ఈరోజే జియోమార్ట్‌లోకి వెళ్లి షాపింగ్ ప్రారంభించండి.

## బంగారం 'కొండంత' నా లక్ష్యం

### అందుకే కొంటున్నానని ప్రకటించిన కియోసాకి

ప్రముఖ ఇన్వెస్టర్, 'రిచ్ డాడ్ పూర్ డాడ్' పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకి.. రాబోయే మార్కెట్ క్రాష్ గురించి మరోసారి అలారం మోగించారు. బంగారం, వెండి, బిట్ కాయిన్, ఎథేరియం వంటి హార్డ్ ఆస్తులపై తన బుల్లిష్ దృక్పథాన్ని మరింత రెట్టింపు చేశారు.తాజాగా 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) లో ఒక పోస్ట్ పెట్టారు. యూఎస్ రుణం, ద్రవ్య విధానం, ఫెడరల్ రిజర్వ్‌పై తన అభిప్రాయాలను పంచుకుంటూ ట్రెజరీ ముద్రించినది "నకిలీ డబ్బు" అని అభివర్ణించారు. తాను బంగారం, వెండి, బిట్ కాయిన్, ఎథేరియం ఆస్తులను ఎందుకు అమ్మడం లేదు.. ఇంకా కొంటున్నాడో వివరించారు.కియోసాకి అంచనాలో భవిష్యత్తులో బంగారం ఔన్సుకు 27,000 డాలర్లకు చేరుకుంటుంది. బిట్ కాయిన్ 2026 నాటికి 250,000 డాలర్లకు పెరుగుతుంది. వెండి 100 డాలర్లకు చేరుతుంది. ఇక ఎథేరియం 60,000 డాలర్లను తాకుతుంది. యు.ఎస్. ప్రభుత్వం రుణ భారాన్ని విస్తరించడం కొనసాగిస్తున్నందున ఈ ఆస్తులు సాంప్రదాయ పొదుపును అధిగమిస్తాయని రాసుకొచ్చారు.తాను గ్రేషమ్, మెట్కాఫ్‌ల డబ్బు నియమాలను అనుసరిస్తానని చెప్పొకొచ్చారు. "దురదృష్టవశాత్తు, యు.ఎస్. ట్రెజరీ, ఫెడ్ చట్టాలను ఉల్లంఘిస్తున్నాయి. తమ బిల్లులు చెల్లించడానికి నకిలీ డబ్బును ముద్రిస్తున్నాయి. ఫెడ్, ట్రెజరీ చేస్తున్నది మనం చేస్తే జైలులో ఉంటాం " అన్నారు.'చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నేడు అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద అప్పులున్న దేశంగా నిలుస్తోంది. అందుకే "పొదుపు చేసేవారు నష్టపోతారు" అని నేను చాలాకాలంగా హెచ్చరిస్తున్నా' అన్నారు. అందుకే బంగారం, వెండి, బిట్‌కాయిన్, ఎథేరియంలను అవి క్రాష్ అయినప్పుడు కూడా కొంటున్నానని వివరించారు.





"ప్రతీ స్వరంలో భావం ఉండాలి."
ఇలయరాజా



"సంగీతం మనసు శాంతికి మార్గం."
ఏ.ఆర్. రెహ్మాన్



"స్వరాలు మనసును కదిలిస్తాయి."
కిషోర్ కుమార్

# ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా ఉత్తరాఖండ్

● ఉత్తరాఖండ్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది ● 25ఏళ్లక్రితం 4వేల కోట్లున్న బడ్జెట్ ఇప్పుడు లక్ష కోట్లు దాటింది
● రూ.2లక్షల కోట్ల వ్యయంతో కూడిన పనులు జరుగుతున్నాయి ● ఉత్తరాఖండ్ రజతోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : పెద్దసంఖ్యలో తీర్థయాత్ర స్థలాలున్న ఉత్తరాఖండ్ ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా మారగలదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడి ఆలయాలు, ఆశ్రమాలు, ధ్యాన, యోగ కేంద్రాలను ప్రపంచ నెట్వర్క్తో అనుసంధానం చేయొచ్చన్నారు. దెహ్రాదూన్లో జరిగిన ఉత్తరాఖండ్ రజతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ, 8వేల 2వందల 60కోట్ల వ్యయంతో కూడిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఉత్తరాఖండ్ అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించినట్లు చెప్పారు. 2లక్షల కోట్ల వ్యయంతో కూడిన మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులు జరుగుతున్నట్లు తెలిపారు. 25ఏళ్లక్రితం 4వేల కోట్లు ఉన్న ఉత్తరాఖండ్ బడ్జెట్ ఇప్పుడు లక్ష కోట్లు దాటినట్లు ప్రధాని మోదీ చెప్పారు."ఉత్తరాఖండ్కు అసలైన గుర్తింపు దాని అధ్యాత్మికశక్తి. ఉత్తరాఖండ్ అనుకుంటే కొన్నేళ్లలోనే ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా మారగలదు. ఇక్కడి ఆలయాలు, ఆశ్రమాలు, ధ్యాన, యోగ కేంద్రాలను ప్రపంచ నెట్వర్క్తో అనుసంధానం చేయొచ్చు. దేశ విదేశాల నుంచి ప్రజలు ఆరోగ్యం కోసం ఇక్కడికి వస్తుంటారు. ఔషధ మూలికలు, ఆయుర్వేద ఔషధాలకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. గత 25ఏళ్లలో ఆరోమెటిక్ మొక్కలు, ఆయుర్వేద మూలికలు, యోగం, ఆరోగ్య పర్యాటకంలో ఉత్తరాఖండ్ అద్భుతమైన ప్రగతి సాధించింది" అని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.,

మరోవైపు ముఖ్యమంత్రి పుష్కర్సింగ్ ధామి నేతృత్వంలో ఉత్తరాఖండ్లో ప్రవేశపెట్టిన యూనిఫాం సివిల్ కోడ్ (ఉమ్మడి పౌరస్మృతి) ఇతర రాష్ట్రాలకు నమూనాగా నిలుస్తోందని మోదీ అన్నారు. మత మార్పిడి, అల్లర్లకు వ్యతిరేకంగా చట్టాలు సహా జాతీయ ప్రయోజనాల కోసం రాష్ట్రం సాహసోపేతమైన విధానాలను అవలంభిస్తోందని ప్రశంసించారు. అదే విధంగా బీజేపీ హయాంలో రాష్ట్రంలో భూ ఆక్రమణలపై కఠినమైన చర్యలు తీసుకుంటోందని ఆయన అన్నారు.

పర్యాటక రంగంలో అభివృద్ధి : 'ఉత్తరాఖండ్ భారతదేశ ఆధ్యాత్మిక జీవితానికి గుండె చప్పుడు. గంగోత్రి, యమునోత్రి, కేదార్నాథ్, బద్రీనాథ్, జగేశ్వర్, ఆది కైలాష్ ఇటువంటి తీర్థయాత్ర స్థలాలు మన భక్తికి చిహ్నాలు. ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు ఈ పవిత్ర స్థలాలను దర్శించుకుంటారు. ఈ ఒక్క ఏడాదే 17 లక్షల మంది భక్తులు కేదార్నాథ్ను సందర్శించారు. ఉత్తరాఖండ్ పర్యాటక రంగానికి కేంద్ర బిందువుగా మారుతోంది' అని ప్రధాని మోదీ అన్నారు.

అదేవిధంగా ఉత్తరాఖండ్ ప్రభుత్వం చేపట్టిన 'వోకల్ ఫర్ లోకల్' కార్యక్రమాన్ని మోదీ ప్రశంసించారు. దీనివల్ల స్థానిక ఉత్పత్తులకు జీఐ ట్యాగులు వచ్చాయన్నారు. బద్రి ఆవు నెయ్యి బాగా ప్రాచుర్యం పొందిందన్నారు. రాష్ట్రంలో తయారు చేసిన అనేక ఉత్పత్తులు ఇప్పుడు డిజిటల్ ప్లాట్ఫామ్లలో అందుబాటులో ఉన్నాయన్నారు.

ఉత్తరాఖండ్ రాష్ట్ర పోరాటంలో ప్రాణాలు త్యాగం చేసిన వారిని ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రజల పోరాటాలా తనకు స్ఫూర్తినిచ్చాయన్నారు. డబుల్ ఇంజిన్ బీజేపీ ప్రభుత్వం, ఉత్తరాఖండ్ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి కృషి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రూ.8,140 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టు పనులను ప్రారంభించి వాటికి శంకుస్థాపన చేశారు. తాగునీరు, నీటిపారుదల, సాంకేతిక విద్య, ఇంధనం, పట్టణాభివృద్ధి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాలను దోహదం చేస్తాయని తెలిపారు. వీటితో పాటు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద 28,000 మందికి పైగా రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి రూ. 62 కోట్ల నిధులను విడుదల చేశారు.

# బీహార్లో చొరబాటుదారుల కారిడార్

● నిర్మాణానికి విపక్షాల ప్రయత్నాలు' ● ఎన్నికల ప్రచారం కేంద్ర హెూంమంత్రి అమిత్షా ఆగ్రహం
● ప్రధాని మోడీ పారిశ్రామిక కారిడార్ నిర్మిస్తారు

"ఇటీవల రాహుల్ గాంధీ, లాలూ కుమారుడు (తేజస్వి యాదవ్) బిహార్లో 'ఓటర్ అధికార్ యాత్ర' చేపట్టారు. దీని ప్రధాన లక్ష్యం బిహార్లో నివసిస్తున్న పేదలు, దళితులు, ఈబీసీల జీవితాల్లో మార్పు తీసుకురావడం కాదు, కేవలం చొరబాటుదారులను రక్షించడం. వాస్తవానికి ప్రతిపక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి. ప్రధాని మోదీ ఇక్కడ పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలని చూస్తుంటే, విపక్షాలు మాత్రం చొరబాటుదారుల కోసం కారిడార్ నిర్మించడానికి ప్రయత్నం చేస్తున్నాయి."

**అని కేంద్ర హెూంమంత్రి** – అమిత్ షా అన్నారు బిహార్లో ఆయుధాగారం రెండో, చివరి దశ బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి ఇదే చివరి రోజు. అందుకే బిహార్లోని ససారాం, అర్వాల్ పట్టణాల్లో అమిత్షా ర్యాలీ చేపట్టారు. ఆ ర్యాలీలో మాట్లాడుతూ, భవిష్యత్లో పాకిస్థాన్పై వేసే ప్రతి మోర్టార్ షెల్ను బిహార్లోని ఆయుధ కర్మాగారంలో తయారు చేస్తారని పేర్కొన్నారు. దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపైనా అమిత్ షా తీవ్రంగా స్పందించారు. ఓటు చోరీ జరిగిందని భావిస్తే, ఎన్నికల కమిషన్కు అధికారికంగా ఎందుకు ఫిర్యాదు చేయరు? అని అమిత్ షా ప్రశ్నించారు."కేంద్రంలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ, లాలూ నేతృత్వంలోని ప్రభుత్వం ఉన్నప్పుడు, ఉగ్రవాదులు మన దేశంలో ఇష్టానుసారంగా దాడి చేశారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. మేము ఉగ్రవాదులను వారి ఇళ్లలోనే కొడుతున్నాం. భవిష్యత్లో పాక్ ఉగ్రవాదులు మళ్లీ మనపై దాడి చేయడానికి ధైర్యం చేస్తే, వారు కాల్చే బుల్లెట్లకు మోర్టార్ షెల్స్తో ప్రతీకారం తీర్చుకుంటాం. ఆ మోటార్ షెల్స్ ఎక్కడ తయారు చేస్తారో మీకు తెలుసా? బిహార్లోని ససారంలో వాటిని తయారు చేస్తారు."

**రామమందిర నిర్మాణాన్ని అడ్డుకున్నారు!**

"550 ఏళ్ల క్రితం మొఘల్ చక్రవర్తి బాబర్ మన ఆయోధ్య రామాలయాన్ని ధ్వంసం చేశాడు. ఆ రామాలయాన్ని నిర్మించడానికి మేము ప్రయత్నిస్తే, దానిని అడ్డుకునేందుకు కాంగ్రెస్, ఆర్జేడీ ప్రయత్నించాయి. కానీ నేను, మోదీ అధి కారంలో ఉండడం వల్ల, ఆ అయోధ్యలో ఆకాశమంత ఎత్తైన ఆలయ నిర్మాణం జరిగింది" అని అమిత్ షా పేర్కొన్నారు.

**విపక్షాలు తుడిచిపెట్టుకుపోతాయ్!**

"ప్రస్తుత ఎన్నికల ఫలితాలను నేను ముందుగానే చెప్పగలను. బిహార్లో ఇది నా 37వ ర్యాలీ. లాలూజీ, అతని మిత్రులు మొదటి దశ ఎన్నికల్లోనే తుడిచిపెట్టుకుపోతారని నేను బలంగా చెప్పగలను" అని అమిత్ షా జోస్యం చెప్పారు.

**'ఎర్ర జెండా'పైనా విమర్శలు :** మహాగఠ్బంధన్తో జతకట్టిన సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పైనా అమిత్ షా విమర్శలు గుప్పించారు. "మోదీ నాయకత్వంలో మేము నక్సలిజం ముప్పును తొలగించాం. కానీ ఈ ఎర్ర జెండా వాళ్లకు కొంచెం అవకాశం ఇచ్చినా, బిహార్లో మళ్లీ వామపక్ష తిరుగుబాట్లు చెలరేగుతాయని' అన్నారు.ఇక అమిత్ షా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీపై కూడా విమర్శలు సంధించారు. "ఎన్డీఏ అభ్యర్థులకు అనుకూలంగా ఈవీఎం బటన్లు నొక్కండి. చేశారు. అది ఇటలీ వరకు షాక్ తరంగాలను పంపుతుంది" అంటూ యూరోపియన్ దేశంలో రాహుల్ గాంధీ తల్లి మూలాలు ఉండడాన్ని ప్రస్తావించారు.



**అదే తేడా!**

'దాణా కుంభకోణం కేసులో లాలూ ప్రసాద్ యాదవ్ దోషిగా తేలారు. కానీ జేడీ(యూ) అధ్యక్షుడు, ఎన్డీఏ ముఖ్యమంత్రి అభ్యర్థి నీతీశ్ కుమార్ 20 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్నా ఒక్క అవినీతి మరక అతనిపై లేదు. అదే వారిద్దరి మధ్య ఉన్న ప్రధానమైన తేడా' అని అమిత్ షా అన్నారు.

# కాషాయం మాకు గురువు

● అందుకే ఆ జెండాను ఎగరేస్తాం ● ఏ రాజకీయ పార్టీకి తాము మద్దతు ఇవ్వబోం ● రామ మందిరానికి కాంగ్రెస్ మద్దతిచ్చినా అండగా నిలిచేవాళ్లం ● మా సంస్థపై వచ్చే విమర్శలను పట్టించుకోం.. ● అవే మాకు మరింత ప్రచారం కల్పిస్తాయి ● పాక్కు అర్థమయ్యే భాషలోనే భారత్ సమాధానం ● బెంగళూరులో ఆర్ఎస్ఎస్ వందేళ్లు కార్యక్రమంలో మోహన్ భాగవత్



న్యూఢిల్లీ బెంగళూరు : పాకిస్థాన్కు అర్థమయ్యే భాషలోనే భారత్ సమాధానం చెప్పాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. నిజాయితీ గల స్నేహితునిగా భారత్కు సహకరించటం ద్వారానే దాయాదికి మేలు జరుతుందన్నారు. సంఘ్ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా బెంగళూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోహన్ భాగవత్ పాల్గొన్నారు. పాకిస్థాన్కు నష్టం జరిగేలా భారత్ ప్రతిసారి ఓడించాలని సూచించారు. దానివల్ల పాకిస్థాన్ శాశ్వతంగా పశ్చాతాపం చెందకతప్పదని సంఘ్ చీఫ్ అభిప్రాయపడ్డారు.'పాకిస్థాన్తో ఎల్లప్పుడూ మనం శాంతినే కోరుకుంటాం. పాకిస్థానే మనతో శాంతి కోరుకోవటం లేదు. భారత్కు హానిచేయటం ద్వారా ఎంతోకొంత సంతృప్తి చెందినంతకాలం పాకిస్థాన్ అలాగే చేస్తూనే ఉంటుంది. పాకిస్థాన్తో శాంతికి మార్గం ఏమంటే మనవైపు నుంచి ఉల్లంఘన జరగకూడదు. కానీ శాంతిని పాకిస్థాన్ ఉల్లంఘిస్తే అది ఎప్పుడూ విజయం సాధించలేదు. ఎంత ఎక్కువగా ప్రయత్నిస్తే అంతఎక్కువ నష్టపోతుంది. మనం కూడా ఆవిధంగా చేస్తే ఉదాహరణకు 1971 పాకిస్థాన్ దండయాత్ర చేసింది. భారత్కు 90వేల మంది సైనికులను కోల్పోయింది. ఆ విధంగా వరుసగా జరిగితే పాకిస్థాన్ ఒకరోజు పాఠం నేర్చుకుంటుంది. అందువల్ల యుద్ధం చేయటానికి పోటీపడే కంటే మనకు సహకరించమే మేలని అర్థమవుతుంది. వారికి మరో భాష అర్థమవుతుందని అనుకోవటం లేదు. పాకిస్థాన్కు అర్థమయ్యే భాషలోనే మనం చెప్పాలి. భారత్ను ఏమి చేయలేమనే విషయం పాక్కు అర్థంకావాలి. సన్నిహితంగా, స్నేహంగా, నిజాయితీగా, సహకరించటమే మార్గమని అర్థంచేసుకోవాలి. పాక్ పదేపదే చేసే కుట్రలను ఎదుర్కొనేందుకు మనం సిద్ధంగా ఉండాలి. తగిన విధంగా సమాధానం చెప్పాలి. ఎల్లప్పుడూ ఓడించాలి. నష్టం జరిగిన ప్రతిసారి పశ్చాతాపం చెందుతుంది. ఇలా జరుగుతూ ఉంటే ఒకరోజు పాకిస్థాన్కు అర్థమవుతుంది' అని మోహన్ భాగవత్ అన్నారు.

**'ప్రత్యేకంగా రిజిస్టర్ చేసుకోవాల్సిన అవసరం లేదు':** ఆర్ఎస్ఎస్ సంస్థను ఇప్పటి వరకు అధికారికంగా ఎందుకు రిజిస్టర్ చేయలేదని ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలపై మోహన్ భాగవత్ స్పందించారు. హిందూ ధర్మం కూడా ఎక్కడా నమోదు చేసుకోలేదు. అదే విధంగా తాము కూడా ప్రత్యేకంగా రిజిస్టర్ చేసుకోవాల్సిన అవసరం లేదు. వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు ఆర్ఎస్ఎస్ గుర్తింపు లేని సంస్థగా పేర్కొంటున్నారు. అలాంటప్పుడు గుర్తింపే లేని సంస్థను గతంలో మూడు సార్లు ఎలా బ్యాన్ చేశారు? తమ సంస్థ గుర్తింపు పొందిందనడానికి ఇంతకన్నా ఆధారాలు ఏముంటాయి. 1925లో ఆర్ఎస్ఎస్ను స్థాపించినట్లుగా నాటి బ్రిటిష్ ప్రభుత్వంతో అధికారికంగా నమోదు చేయించాలా? దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్ను అధికారికంగా నమోదు చేసుకోవడాన్ని భారత ప్రభుత్వం తప్పనిసరి చేయలేదు. ఆదాయపు పన్ను శాఖ, కోర్టులు ఆరెస్సెస్ను వ్యక్తుల సంఘంగా గుర్తించాయి. దానిలో భాగంగానే దానిని పన్నుల నుంచి మినహాయించాయి' అని మోహన్ భాగవత్ పేర్కొన్నారు.కర్ణాటకలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కాంగ్రెస్ నాయకుడు ప్రియాంక్ ఖర్గే ఓ లేఖ రాశారు. ఆర్ఎస్ఎస్ గుర్తింపు లేని సంస్థ. ప్రభుత్వ మైదానాలు, ఉద్యానవనాలు, పాఠశాలల ఆవరణలు, క్రీడా మందిరాలు తదితరాల్లో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను బ్యాన్ చేయాలి' అని లేఖలో పేర్కొన్నారు.

## బీహార్ మోడల్ను అనుసరించండి

**బెంగాల్ బిఎల్ఓలకు ఈసీ హెచ్చరిక**




న్యూఢిల్లీః పశ్చిమ బెంగాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన బూత్ లెవల్ అధికారుల కు భారత ఎన్నికల సంఘం షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ప్రకటించింది. ఇంటింటికీ వెళ్లి ఫార్మ్స్ పంపిణీ చేయాల్సి ఉండగా.. టీ స్టాళ్లు, లోకల్ క్లబ్బులు, ఇతర ప్రదేశాల నుంచి ఫార్మ్స్ ఇవ్వడంతో ఎనిమిది మంది బీఎల్ఓలకు నోటీసులు జారీ చేసింది.రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈసీ అన్ని జిల్లా ఎన్నికల అధికారులు , జిల్లా కలెక్టర్లుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. బీఎల్ఓలు ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి ఫారాలు పంపిణీ చేసి, తిరిగి సేకరించాలనే నియమాన్ని కచ్చితంగా పాటించాలని సూచించింది. బిహార్ మోడల్ను అనుసరించాలని ఈసీ రాష్ట్ర అధికారులకు ఆదేశించింది. ఆ మోడల్ ప్రకారం బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఫారాలను పంపిణీ చేసి సేకరించాలి. అధికారులు తమ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పనిసరి అని ఈసీ తెలిపింది. ప్రత్యేక సవరణపై పర్యవేక్షణను బలోపేతం చేయడానికి ప్రతి జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి 10 బూత్లకు ఒక బీఎల్ఓ సూపర్వైజర్ను నియమించాలని ఈసీ ఆదేశించింది. అదనంగా, ఓటర్ల ఫిర్యాదులను స్వీకరించేందుకు హెల్ప్లైన్ నంబర్ను కూడా ప్రారంభించింది.

# తేజ్ ప్రతాప్కు 'వై ప్లస్' సెక్యూరిటీ

● బీజేపీ ఎంపీ రవికిషన్తో భేటీ అయిన 2రోజుల్లోనే కీలక పరిణామం
●బీహార్ ఎన్నికల వేళ కేంద్రం సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ : బిహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్కు ముందు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడు, జనశక్తి జనతాదళ్ జాతీయ అధ్యక్షుడు తేజ్ ప్రతాప్ యాదవ్కు 'వై ప్లస్' కేటగిరీ భద్రతను కేంద్ర హెూంశాఖ మంజూరు చేసింది. శత్రువులు తనను హత్య చేసే ముప్పు ఉందని తేజ్ ప్రతాప్ ఆందోళన వ్యక్తం చేయడంతో కేంద్ర సర్కారు ఈ నిర్ణయం తీసుకుంది. దీనిపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తనను శత్రువులు హత్యచేసే గండం ఉందని, ప్రతి ఒక్కరు శత్రువుల్లాగే కనిపిస్తున్నారని తేజ్ ప్రతాప్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలకు ముప్పు ఉండబట్టే, తనకు భద్రతను కేంద్ర ప్రభుత్వం పెంచిందన్నారు. అయితే తన శత్రువుల వివరాలను బయటపెట్టలేనని ఆయన స్పష్టం చేశారు. ఇక తన తమ్ముడు, ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తన దీవెనలు సదా తమ్ముడితో ఉంటాయని, తేజస్వి జీవితంలో ఇంకా పురోగమించాలని తేజ్ ప్రతాప్ ఆకాంక్షించారు.

**పట్నాలో మీటింగ్, 2 రోజుల్లోనే 'హై సెక్యూరిటీ'**

గత శుక్రవారం (నవంబరు 7న) పట్నా ఎయిర్పోర్ట్లో బీజేపీ ఎంపీ రవి కిషన్తో తేజ్ ప్రతాప్ యాదవ్ భేటీ అయ్యారు. ఆ రోజున స్థానిక విలేకరులు అక్కడికి చేరుకొని, వారిద్దరిని చుట్టుముట్టి ప్రశ్నల వర్షం కురిపించారు. దీంతో బిహార్లో నిరుద్యోగాన్ని నిర్మూలించే ఎవరితోనైనా చేతులు కలుపుతా అని తేజ్ ప్రతాప్ స్పష్టం చేశారు. శివభక్తులు కావడం అనేది తనలో, బీజేపీ ఎంపీ రవి కిషన్లో ఉన్న కామన్ పాయింట్ అన్నారు. అయితే బీజేపీతో చేతులు కలుపుతారా అనే ప్రశ్నకు తేజ్ ప్రతాప్ సూటిగా సమాధానాన్ని చెప్పడానికి నిరాకరించారు. మంచి మనసు వల్లే తేజ్ ప్రతాప్కు భారీ ప్రజాదరణ లభిస్తోందని బీజేపీ ఎంపీ రవి కిషన్ కొనియాడారు. రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చన్నారు. ఈ పరిణామం జరిగిన రెండు రోజుల తర్వాతే(ఆదివారం) తేజ్ ప్రతాప్ యాదవ్కు వై ప్లస్ సెక్యూరిటీని మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడటం గమనార్హం.

యాదవ ఓటుబ్యాంకు ం ఎన్నికల తర్వాత దోస్తీ బిహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ నవంబరు 11న (మంగళవారం) జరగనుంది. ఎన్నికల ఫలితాలు నవంబరు 14న విడుదల అవుతాయి. ఈ రెండు కీలకమైన తేదీలకు కొన్ని రోజుల ముందే లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్కు మోదీ సర్కారు సెక్యూరిటీని పెంచడం గమనార్హం. ఈ ఎన్నికల్లో గెలిచే అవకాశాలను పెంచే ఏ ఒక్క అంశాన్నీ అధికార ఎన్డీఏ కూటమి వదలడం లేదు. అందులో భాగంగానే రెండో విడత పోలింగ్కు సరిగ్గా కొన్ని రోజుల ముందు వ్యూహాత్మకంగా పావులను కదిపిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. నవంబరు 11న ఓటింగ్ జరగనున్న 122 స్థానాల్లో చాలాచోట్ల యాదవ వర్గం ఓటు బ్యాంకు బలంగా ఉంది. తేజ్ ప్రతాప్ తమకు చేరువైతే ఎన్నికల్లో యాదవ ఓటుబ్యాంకును ప్రసన్నం చేసుకోవచ్చని బీజేపీ, జేడీయూలు భావిస్తున్నాయని రాజకీయ పండితులు అంటున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్డీఏ కూటమితో కలిసి నడిచేందుకు తేజ్ ప్రతాప్ సిద్ధం కావడం వల్లే, ఆయనకు సెక్యూరిటీని పెంచి ఉండొచ్చని చెబుతున్నారు.



**'వై ప్లస్' భద్రత ఎలా ఉంటుంది?**

తేజ్ ప్రతాప్ యాదవ్కు 'వై ప్లస్' కేటగిరీ భద్రతను అందించే టీమ్లో 11 మంది కమాండోలు ఉంటారు. ఆయన రక్షణ కోసం ఐదుగురు పోలీసు అధికారులను నివాసం వద్ద మోహరిస్తారు. అదనంగా, తేజ్ ప్రతాప్కు భద్రత కల్పించడానికి ఆరుగురు పీఎస్ఓలు మూడు షిఫ్టులలో విధులను నిర్వర్తిస్తారు.

**పెద్ద కొడుకును ఆరేళ్లు బహిష్కరించిన లాలూ**

తేజ్ ప్రతాప్ యాదవ్ ఓ మహిళతో రిలేషన్షిప్లో ఉన్నారని, ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ఒప్పుకున్నారని ఈఏడాది మే నెలలో ప్రచారం జరిగింది. దీంతో మే 25న కుమారుడు తేజ్ ప్రతాప్ను ఆర్జేడీ నుంచి లాలూ ప్రసాద్ యాదవ్ బహిష్కరించారు. ఆరేళ్ల పాటు ఆయనపై బహిష్కరణ వేటు వేశారు. ఆ తర్వాత తేజ్ ప్రతాప్ కీలక ప్రకటన చేశారు. తాను అలాంటి పనులేం చేయలేదని, ఎవరో తన సోషల్ మీడియా ఖాతాలను హ్యాక్ చేసి అబద్ధపు ప్రచారం చేశారని వివరణ ఇచ్చారు. తనకు, తన తమ్ముడు తేజస్వికి మధ్య గొడవలు పెట్టించడానికి ఎవరో.

## బొలీవియాలో వందేమాతరం వేడుకలు

● ప్రారంభించిన కేంద్ర మంత్రి పబిత్రా మార్గరీటా
● పాల్గొన్న ప్రవాస భారతీయులు



బొలీవియా : స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి ఇటీవల 150 ఏళ్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా వందేమాతరం వేడుకలను బొలీవియాలోని భారత రాయబార కార్యాలయంలో ప్రారంభించారు. బొలీవియా పర్యటనలో భాగంగా శనివారం ఆ వేడుకలను ప్రారంభించినట్లు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గరీటా ఎక్స్లో పోస్ట్ చేశారు.'లా పాజ్లోని భారత రాయబార కార్యాలయంలో వందే మాతరం జాతీయ గీతం 150 ఏళ్ల వేడుకలను ప్రారంభించడం నాకు గౌరవంగా ఉంది. ఈ సందర్భంగా 150 మందికి పైగా మన మిత్రులు, ప్రవాస భారతీయులు పాల్గొన్నారు. ప్రతిభావంతులైన బొలీవియన్ యువత ప్రదర్శించిన భారతీయ సాంస్కృతిక నృత్యాలు, సంగీత ప్రదర్శనలను చూడటం చాలా ఆనందంగా ఉంది' అని పబిత్రా మార్గరీటా పేర్కొన్నారు.ఈ వేడుకలకు ముందు, లా పాజ్లోని మల్లాసా పార్క్లో 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా మార్గరీటా ఒక మొక్కను నాటారు. ఈ విషయాన్ని ఎక్స్లో పోస్ట్ చేశారు. 'గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్ఫూర్తిదాయక చొరలో భాగంగా ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమంలో పాల్గొన్నా. తల్లులు, మాతృభూమి గౌరవార్థం మల్లాసా పార్క్లో ఒక చెట్టు నాటాను. ఇది భారత్ పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధి పట్ల నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటిస్తుంది' అని మార్గరీటా పోస్ట్లో రాసుకొచ్చారు.

**చాన్సరీ భవనం ప్రారంభం :** ఇక బొలీవియాలో భారత రాయబార కార్యాలయం కొత్త చాన్సరీ భవనాన్ని మంత్రి పబిత్రా మార్గరీటా ప్రారంభించారు. ఈ భవనం రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మరింత బలపరచడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా ఉంటుందని అభివర్ణించారు. 'బొలీవియాలోని లా పాజ్లో భారత రాయబార కార్యాలయం కొత్త చాన్సరీ భవనాన్ని ప్రారంభించడం గౌరవంగా భావిస్తున్నా. ఇది భారత్-బొలీవియా మధ్య దౌత్య సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్తుంది. ఈ భవనం రెండు దేశాల మైత్రి, సహకార బంధాలను మరింతగా బలపరుస్తుంది అని పేర్కొన్నారు.

**బొలీవియన్లా వ్యాపారవేత్తలతో సమావేశం:** పబిత్రా మార్గరీటా తన పర్యటనలో భాగంగా, బొలీవియన్ వ్యాపార సంఘాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను పెంపొందించేందుకు మార్గాలపై చర్చించారు. ముఖ్యంగా ఖనిజాలు, వస్త్ర పరిశ్రమ, పర్యటకం, ఔషధ రంగాలలో పరస్పర సహకారం పెంచే అవకాశాల గురించి చర్చించారు. 'బొలీవియాలోని వ్యాపార సంఘాల ప్రతినిధులతో ఫలప్రదమైన చర్చలు జరిపాం. భారత మార్కెట్ అభివృద్ధి, సాంకేతికత, పెట్టుబడులకు అనుకూలంగా ఉందని తెలియజేశాం. బొలీవియన్ వ్యాపారవేత్తలు భారత్ పర్యటించి, కొత్త వ్యాపార అవకాశాలను అన్వేషించాలని ప్రోత్సహించా' అని మార్గరీటా ఎక్స్లో పోస్ట్ చేశారు.

గాంధీజీకి పుష్పాంజలి : తన పర్యటనలో భాగంగా, మంత్రి మార్గరీటా లా పాజ్లోని మల్లాసా పార్క్లో మహాత్మా గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. మహాత్మా గాంధీకి పుష్పాంజలి అర్పించడం గర్వకారణంగా ఉందని అన్నారు. శాంతి, అహింస సిద్ధాంతాలను గౌరవిస్తున్న బొలీవియన్ మిత్రులను చూసి హృదయం నిండిపోయిందని పేర్కొన్నారు.

**సత్కారించిన బొలీవియా మేయర్ :** అనంతరం పబిత్రా మార్గరీటాను లా పాజ్ మేయర్ ఇవాన్ అరియాస్ సత్కరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, భారత ప్రజల తరపున ఈ గౌరవాన్ని స్వీకరించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ ఆత్మీయ సత్కారానికి లా పాజ్ మేయర్ శ్రీ ఇవాన్ అరియాస్, బొలీవియా ప్రజలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

## బీహార్లో ముగిసిన రెండో విడత ఎన్నికల ప్రచారం

● 20 జిల్లాల్లోని 122 స్థానాల్లో రేపు పోలింగ్
● పోటీలో ఉన్న 1,302 మంది అభ్యర్థులు
● ఓటు హక్కు వినియోగించుకోనున్న 37,013,556 మంది ఓటర్లు



పట్నాః బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండవ, చివరి దశ ఎన్నికల ప్రచారం ఆదివారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. రాష్ట్రంలోని 20 జిల్లాల్లోని 122 స్థానాల్లో నవంబర్ 11న పోలింగ్ జరుగనున్నది. రెండవ దశకు సంబంధించిన ఓటింగ్ నవంబర్ 11న ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ రెండవ దశ ఓటింగ్లో %చీణూ%, మహా కూటమి రెండింటికీ చెందిన అనేక మంది ప్రముఖ నాయకుల భవిష్యత్తు తేలనుంది. ప్రచారం ముగియడంతో ఈ జిల్లాల్లో ఎలాంటి సమావేశాలు, ర్యాలీ లేదా రోడ్ షోలపై పూర్తి నిషేధం ఉంటుంది. రెండవ దశలో ఓటింగ్ జరిగే 20 జిల్లాల్లో పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సీతామర్హి, శివహార్, మధుబాని, సుపాల్, అరారియా, కిషన్గంజ్, పూర్నియా, కతిహార్, భాగల్పూర్, బంకా, జముయి, నవాడా, గయా, ఔరంగాబాద్, జెహానాబాద్, అర్వాల్, కైమూర్, రోహ్తాస్ ఉన్నాయి. బీహార్ లో మొత్తం 38 జిల్లాలు ఉన్నాయి.రెండవ దశలో, నవంబర్ 11న ఉదయం 7 గంటలకు 20 జిల్లాల్లోని 122 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ ప్రారంభమవుతుంది. ఈ దశలో 1,302 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. వీరిలో 136 మంది మహిళలు, 1,165 మంది పురుషులు, ఒక ట్రాన్స్ జెండర్ అభ్యర్థి ఉన్నారు. మొత్తం 37,013,556 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ దశ కోసం మొత్తం 45,399 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 40,073 గ్రామీణ, 5,326 పట్టణ బూత్లు ఉన్నాయి. నవంబర్ 6న తొలి విడతలో 18 జిల్లాల్లో మొత్తం 121 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. బీహార్ లో మొత్తం అసెంబ్లీ స్థానాలు 243. నవంబర్ 14 న ఓట్ల లెక్కింపు, ఆ తర్వాత ఫలితాలు ప్రకటించనున్నారు. కాగా రెండవ దశ ఎన్నికల ప్రచారంలో హెూరాహెూరీగా సాగిన అధికార "ఎన్.డి.ఏ" కూటమి, ప్రతిపక్ష "మహాఘట్ బంధన్" కూటమి నేతల ఎన్నికల ప్రచారం. నేడు ఆఖరి రోజు పలు ఎన్నికల ప్రచార సభల్లో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజనాథ్ సింగ్, ఇతర బీజేపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నేడు విస్తృత ప్రచారం చేశారు. మొత్తంగా "ఎన్.డి.ఏ", బిజెపి తరపున విస్తృత ఎన్నికల ప్రచారం చేసిన అగ్ర నేతలు ప్రధాని మోడి, బిజెపి జాతీయ అధ్యక్షుడు కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజనాథ్ సింగ్. అలాగే, "మహాఘట్ బంధన్" తరపున విస్తృత ప్రచారం చేసిన ఏఐసిసి అధ్యక్షుడు, రాజ్యసభ లో ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే, లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ ముఖ్యనేత, ఎమ్.పి ప్రియాంక గాంధీ.

## స్క్రాప్ అమ్మితే రూ.800 కోట్లు

**చంద్రయాన్-3 బడ్జెట్ను మించి ఆదాయం**

న్యూఢిల్లీ : స్క్రాప్ తో కేంద్రానికి భారీ ఆదాయం వచ్చింది. గత నెలలో భారీ క్లీన్ నెస్ డ్రైవ్లో భాగంగా కేంద్రం స్క్రాప్ను అమ్మింది. ఈ స్క్రాప్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి రూ. 800 కోట్లు ఆదాయం సమకూరింది. ఇది రూ.615 కోట్ల వ్యయంతో చంద్రునిపై విజయవంతంగా దిగిన చంద్రయాన్-3 బడ్జెట్ కంటే అధికం. 2021లో ప్రారంభమైన వార్షిక క్లీన్ నెస్ డ్రైవ్ నుంచి, ఈ సంవత్సరం వరకు స్క్రాప్ అమ్మకం ద్వారా ప్రభుత్వం దాదాపు రూ.4,100 కోట్లకు పైగా ఆదాయం పొందింది. ఈ ఏడాది అక్టోబర్ 2 నుంచి 31 మధ్య జరిగిన ఈ డ్రైవ్ లో ఇప్పటి వరకు గరిష్టంగా 232 లక్షల చదరపు అడుగుల ప్రభుత్వ కార్యాలయ స్థలాలను క్లీన్ చేయగా వీటిల్లో 29 లక్షలకు పైగా పాత ఫైళ్లను తొలగించారు. ఈ డ్రైవ్ లో దాదాపు 11.58 లక్షల కార్యాలయాలను కవర్ చేయనున్నారు.

**ఐదేళ్లలో రూ.4097 కోట్లు :** పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం ఆధ్వర్యంలో విదేశాలలోని పలు మిషన్లు సహా 84 మంత్రిత్వ శాఖలు, విభాగాలలో ఈ క్లీన్ నెస్ డ్రైవ్ ప్రోగ్రామ్ చేపట్టారు. ముగ్గురు సీనియర్ మంత్రులు, మన్సుఖ్ మాండవీయ, కె.రామ్ మోహన్ నాయుడు, జితేంద్ర సింగ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 2021 నుంచి 2025 వరకు కేంద్రం ఐదుసార్లు భారీ క్లీన్ నెస్ డ్రైవ్ ప్రోగ్రామ్స్ చేపట్టింది.

సూర్య
విజయవాడ
సోమవారం
10 నవంబర్ 2025





"పాటలు ప్రేమకు భాష."
- గజల్ శ్రీహరి



"నిజమైన సంగీతం ఆత్మలో పుడుతుంది."
- బిథోవెన్



"ప్రతి పాటలో ఓ కథ ఉంటుంది."
- ఎం.ఎస్. సుబ్బులక్ష్మి

# సాఫ్ట్ బాల్ క్రీడకు అండగా ఉంటా

● దేశంలో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండాలి
● క్రీడాకారులు మెరుగైన ప్రదర్శన చేస్తే ఉత్తమ ఫలితాలు ● సాఫ్ట్ బాల్‌లో అద్భుత అవకాశాలు
● సాఫ్ట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కూన రవి కుమార్





ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : సాఫ్ట్ బాల్ క్రీడకు అండగా ఉంటానని,నిజమైన క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉందని,సాఫ్ట్ బాల్ క్రీడలో ఆంధ్ర ప్రదేశ్ జట్టు దేశంలోనే నెంబర్ వన్ గా ఉండాలని,అందుకు క్రీడాకారులు కష్టపడి సాధన చెయ్యాలని సాఫ్ట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలియజేశారు. శనివారం ఉమ్మడి గుంటూరు జిల్లా సత్తెనపల్లి లయోలా ఇంజనీరింగ్ కాలేజ్ లో జరుగుతున్న 12వ సీనియర్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాఫ్ట్ బాల్ క్రీడకు మంచి ఆదరణ ఉందని, అవకాశాలు ఉన్నాయనీ, చాలామంది క్రీడాకారులు సాఫ్ట్ బాల్ లో మంచి ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సాధించారని, ఈ క్రీడకు అన్ని విధాల తాను అండగా ఉంటానని ఆయన తెలియజేశారు.

**నూతన వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానం**

డీఎస్సీలో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించిన సాఫ్ట్బాల్ క్రీడాకారులు అందరినీ ఘనంగా సన్మానించారు. సాఫ్ట్బాల్ క్రీడలో అవకాశాలను సద్వినియోగపరచుకొని ఉద్యోగాలు సాధించిన శివాజీ నాయక్,పృథ్వీ రాజ్,జగదీష్,లోకేష్, పర్వేజ్, రవి,యశ్వంత్,బాలకృష్ణ లకు సన్మానం చేశారు. హెూరాహెూరీగా మొదటి రోజు పోటీలు,సత్తెనపల్లిలో 12వ రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్బాల్ పోటీలు హెూరాహెూరీగా జరిగాయి. శనివారం జరిగిన పోటీలలో క్వాటర్ ఫైనల్స్ కు గుంటూరు, అనంతపురం, శ్రీకాకుళం, నెల్లూరు, చిత్తూరు, కృష్ణ, జట్లు అర్హత పొందాయి. ఈ కార్యక్రమంలో ఈ. వంశీకృష్ణారెడ్డి (డైరెక్టర్ లయోలా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్), కోత సత్యనారాయణ , షేక్ సిరాజుద్దీన్, పి. నరసింహారెడ్డి, పి సామంత రెడ్డి, ఏ పకీర రెడ్డి, ఏ జనార్ధన యాదవ్ మరియు వివిధ జిల్లాల సాఫ్ట్బాల్ అసోసియేషన్ సెక్రటరీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# టీడీపీ ఎమ్మెల్యేపై డిప్యూటీ సీఎంకు ఫిర్యాదు


Devara Manohara
Chandragiri Constituency Incharge(POC)
Janasena party Chandragiri Constituency
Chandragiri Office:
Date: 09-11-2025.
తిరుపతి.
గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి,
గౌరవనీయులైన మంత్రివర్యులకు నమస్కారములు !!
విషయం: చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో జరుగుతున్న మట్టి–ఇసుక అక్రమ రవాణా, ప్రకృతి సంపద ధ్వంసం, పర్యావరణ కాలుష్యం, సమస్యలు మరియు ప్రజల ఆందోళనలపై ప్రస్తుత పరిస్థితుల సమర్పణ.




చంద్రగిరి : తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే పులివర్తి నాని పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేశారు జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్. చంద్రగిరి నియోజకవర్గంలో గ్రావెల్ మైనింగ్, మట్టి అక్రమ రవాణా, భూకబ్జా వంటి విషయాలను ఫిర్యాదులో వివరించారు. దేవర మనోహర్ అందించిన ఫిర్యాదు ఆధారంగా పవన్ కళ్యాణ్ వెంటనే స్దానిక నేతల ద్వారా మరింత సమాచారం కోరినట్లు సమాచారం. చంద్రగిరి ఎమ్మెల్యే పై జనసేన పార్టీ ఇంచార్జ్ ఫిర్యాదు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. చుడాలిమరి ఈ అంశం ఎంతవరకు దారి తీస్తుందో.

# జగన్ హయాంలో తిరుమల ఆదాయానికి భారీ నష్టం

● పరకామణి దొంగతో వాటాలు పంచుకున్న గజదొంగలు వైసీపీ నేతలే ● లడ్డూ కల్తీపై చెప్పినా పట్టించుకోలేదు
● ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి.నరసింహా యాదవ్



ఏపీ స్టేట్ బ్యూరో :గత జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో తిరుమల శ్రీవారి ఆదాయానికి తీవ్ర నష్టం వాటిల్లిందని శ్రీవారి లడ్డూ ప్రసాదంలో 90% నెయ్యికి బదులు పామాయిల్ కలపడం,ఇతర రసాయనాల కల్తీ జరగడం వంటి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయని ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి.నరసింహా యాదవ్ విమర్శించారు.దీనిపై సిట్ విచారణ జరుగుతోందని16వ నిందితుడి అరెస్టు వరకు ఈ కల్తీ వ్యవహారాలు బయటపడుతున్నాయని తెలిపారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..శ్రీవారి హుండీ లెక్కించే విషయంలో కూడా ఒక టీటీడీ ఉద్యోగి కోట్లాది రూపాయల ఆస్తులు కూడబెట్టారని ఈ దోపిడీలో నాటి పాలకులు వైవీ సుబ్బారెడ్డి,కరుణాకర్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రమేయం ఉందని దీనిపై హైకోర్టు విచారణకు ఆదేశించిందని ప్రస్తావించారు.గతంలో లడ్డూ కల్తీపై తాము వెంకటగిరి సభలో చెప్పినా పట్టించుకోలేదని,కానీ ఇప్పుడు నిజాలు బయటపడుతున్నాయని తెలిపారు.ప్రస్తుత రాజకీయ వాతావరణంలో నీతి వాక్యాలు చెప్పే కరుణాకర్ రెడ్డిని సూటిగా ప్రశ్నిస్తున్నామని అన్నారు.గత పాలనలో జరిగిన స్వామివారి దర్శనాల వ్యవహారంపై,లడ్డూ ప్రసాదాల్లో జరిగిన నెయ్యి కల్తీ విషయంలోహుండీ దోపిడీలో భాగస్వామ్యం వహించి ఆస్తులు కూడబెట్టుకుని లోక్ అదాలత్‌లో సెటిల్ చేసుకున్న తీరుపై కరుణాకర్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి లు జగన్మోహన్ రెడ్డికి సమీప బంధువులు కావడం వల్లనే గత ఐదేళ్లపాటు టీటీడీ పాలకవర్గం వారి కనుసన్నల్లోనే నడిచిందని విమర్శించారు.గతంలో ఎన్టీఆర్, నారా చంద్రబాబు నాయుడు హయాంలో ఎప్పుడూ శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీసే లేదా డబ్బు దోచుకునే ప్రయత్నాలు జరగలేదని అన్నారు. కానీ గత జగన్‌మోహన్ రెడ్డి పాలనలో దర్శనాల పేరిట పుంకాలుగా అమ్ముకొని స్వామివారిని అవమానించారని గతంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఏడుకొండలను రెండు కొండలు అన్నారని గుర్తు చేస్తూ విమర్శించారు.ప్రస్తుత చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం టీటీడీ వ్యవహారాల్లో భక్తులు మెచ్చే విధంగా పరిపాలన సాగిస్తోందని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతోందని ముఖ్యంగా వెనుకబడిన వర్గాల సంక్షేమంపై దృష్టి సారించిందని వివరించారు.కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన లక్షల ఉద్యోగాల హామీ నెరవేరేలా పరిశ్రమల వెల్లువ రాష్ట్రంలో రావడం విశాఖలో జరగనున్న సీఐఏ సదస్సు దీనికి నిదర్శనం,ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల అమలులో బీసీలకు పెద్దపీట వేయడం వంటివి ప్రస్తావించారు.ఎన్టీఆర్ పార్టీ ఆవిర్భావం నుంచే బీసీలకు శాసనసభ, పార్లమెంట్‌లో అవకాశాలు కల్పించిన చరిత్ర తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ మంత్రి సవితమ్మ గారి ఆధ్వర్యంలో విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్‌లో మూడు రోజుల పాటు అన్ని కార్పొరేషన్ల చైర్మన్లతో సమావేశం జరిగిందని తెలిపారు.

గత జగన్ పాలనలో కుప్పకూలిన వ్యవస్థలను సరిచేయడం రాబోయే రోజుల్లో బీసీలకు ముఖ్యంగా కులవృత్తులు,చేతివృత్తుల వారికి 'ఆదరణ' పథకం ద్వారా గతంలో వలె అండగా నిలవడానికి సమగ్రంగా చర్చలు జరిగాయని తెలిపారు.రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో బీసీల పాలిట సువర్ణధ్యాయం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రస్తుత ప్రభుత్వం పేద వర్గాల (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, అగ్రవర్ణ పేదలు) సంక్షేమం కోసం పనిచేస్తుందని వారి కుటుంబాల్లో వెలుగు నింపడానికి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.కొందరు వ్యక్తులు కుల, మతాల మధ్య చిచ్చు పెట్టి రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలనను చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి కనుసన్నల్లో అలజడి సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని హెచ్చరించారు. బీసీ వర్గాలు అప్రమత్తంగా ఉండి పేద, బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు.

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేష్ భేటీ

● బీహార్ ఎన్నికల ప్రచారంలో కీలకంగా మారిన ప్రధాన్
● ధర్మేంద్ర ప్రధాన్‌కు మంత్రి లోకేష్ అభినందనలు



పాట్నా (బీహార్): కేంద్ర విద్యాశాఖ మంత్రి, బీహార్ బీజేపీ ఎన్నికల ప్రచారకర్త ధర్మేంద్ర ప్రధాన్ తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాట్నాలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. బీహార్ లో ఎన్ డీఏ విజయం కోసం ప్రధాన్ అహరహం శ్రమిస్తున్నారు. గతేడాది హర్యానా, ఒడిశా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయంలో ప్రధాన్ కీలక పాత్ర వహించారు. ఇప్పుడు బీహార్ లో ఎన్ డీఏ విజయం కోసం తీవ్రంగా కృషిచేస్తున్నారు. బీహార్ లో మరోమారు ఎన్ డీఏ సర్కారును గెలిపించేందుకు ప్రధాన్ చేస్తున్న నిర్మాణాత్మక కృషిని మంత్రి లోకేష్ అభినందించారు. బీహార్ లో మరోమారు ఎన్ డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగలదన్న నమ్మకాన్ని లోకేష్ వ్యక్తంచేశారు. మంత్రి లోకేష్ వెంట ఎంపీలు సానా సతీష్, గంటి హరీష్, కలిశెట్టి అప్పలనాయుడు ఉన్నారు. అనంతపురం నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో నిర్వహిస్తున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు , సాంస్కృతిక ఉత్సవములలో పాల్గొని ఆదివారం విజయనగరం – చిత్తూరు జట్ల మధ్య కబడ్డీ ఫైనల్ పోటీలను ప్రారంభించిన రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌలి శాఖ మంత్రి ఎస్. సవిత, అంతర్జాతీయ భారత బ్యాట్మింటన్ క్రీడాకారుడు కిడంబి శ్రీకాంత్, స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు.క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో గ్రూప్ ఫోటో దిగిన మంత్రులు, భారత బ్యాట్మింటన్ క్రీడాకారుడు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, తదితరులు.కార్యక్రమంలో పాల్గొన్న అమరావతి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు.

# ఏపీ అభ్యర్థనకు ఢిల్లీ అంగీకారం

● తుఫాను నష్టం అంచనాకు రంగంలోకి దిగిన కేంద్ర బృందాలు ● నేడు, రేపు రాష్ట్రంలో పర్యటన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ అభ్యర్థనకు కేంద్రం అంగీకరించింది. ఏపీలో జరిగిన నష్టం వేళ అండగా ఉంటామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మొంథా తుఫాను తో ఏపీ నష్టపోయిన తీరు పై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక సమర్పించింది. దాదాపు రూ 5,265 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు నివేదిక ఇచ్చింది. కాగా, కేంద్రం వెంటనే స్పందించింది. కేంద్ర బృందాలను రంగంలోకి దించింది. రెండు రోజుల క్షేత్ర స్థాయి పర్యటన తరువాత ఇచ్చే నివేదిక ఆధారంగా సాయం పైన నిర్ణయం తీసుకోనుంది. దీంతో, ఈ కేంద్ర బృందాల పర్యటన కీలకంగా మారుతోంది.రాష్ట్రంలో మొంథా తుపాను నష్టాల అంచనాకు నవంబరు 10, 11 తేదీల్లో కేంద్ర బృందం ప్రభావిత జిల్లాల్లో పర్యటించనుంది. తుఫాను కారణంగా ప్రకాశం, బాపట్ల, కృష్ణా, ఏలూరు, తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాల్లో నష్టాల్ని బృందం పరిశీలించనుంది. ఏపీ ప్రభుత్వం సేకరించిన నష్టం వివరాల మేరకు రూ 5,265 కోట్ల మేర నష్టం జరిగినట్లు గుర్తించారు. కేంద్రం సాయం కోరుతూ నివేదిక సమర్పించారు. దీంతో.. ఏపీకి వస్తున్న కేంద్ర బృందాలు ఆరు జిల్లాల్లో పర్యటించేలా షెడ్యూల్ ఖరారైంది.రెండు టీంలు ఈ పర్యటన చేయనున్నాయి. తుఫాను కారణంగా అత్యధి కంగా కృష్ణా జిల్లాలో 31,033, కోనసీమలో 29,537, కాకినాడలో 21,422, తూర్పుగోదావరిలో 15,666, బాపట్లలో 13,258, ప్రకాశంలో 12,280, నంద్యాలలో 11,447, పశ్చిమగోదావరిలో 8,958, ఏలూరులో 5,671, ఎన్టీఆర్ జిల్లాలో 5,039 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్టు గుర్తించింది.కేంద్ర హెూంశాఖ సంయుక్త కార్యదర్శి పౌసుమీ బసు నేతృత్వంలోని ఎనిమిది మంది సభ్యుల బృందం రెండు బృందాలుగా విడిపోయి క్షేత్రస్థాయిలో పర్యటించనుంది.

సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్లో కేంద్ర బృందానికి సంక్షిప్త సమా చారం ఇచ్చేందుకు సంబంధిత శాఖల ఉన్నతాధికారులంతా హాజరు కావాలని నిర్దేశించారు.కేంద్ర హెూంశాఖ జాయింట్ సెక్రటరీ పౌసుమి బసు నేతృత్వంలో ఎడుగురు సభ్యులతో కూడిన బృందం పర్యటన చేయనుందని విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. సోమవారం టీం–1 బాపట్ల జిల్లాలో, టీం–2 కృష్ణా, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో పర్యటించ నున్నట్లు తెలిపారు.

మంగళవారం టీం–1 ప్రకాశం జిల్లాలో , టీం–2 కోనసీమ జిల్లాల్లో పర్యటించి నష్టాల్ని కెస్వయంగా పరిశీలించడంతో పాటు తుపాను బాధితులతో నేరుగా మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు.

# కాపు ఉద్యమానికి ఆద్యుడు మిరియాల

● 1988 కాపులకు అన్యాయం జరుగుతుందని కాపునాడు ఏర్పాటు చేశారు ●విద్య, ఉద్యోగాల్లో 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉద్యమాలు నడిపారు ● ముఖ్య అతిథిలుగా పల్లా శ్రీనివాస్, పివిఎన్ మాధవ్‌లు హాజరు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాపుల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాటం సాగించి ఉద్యమానికి ఆద్యుడుగా నిలిచిన మిరియాల వెంకటరావును స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు,భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు.కాపు రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో గాజువాక శ్రీకృష్ణ దేవరాయ కన్వెన్షన్ లో ఆదివారం కాపునాడు వ్యవస్థాపకుడు మిరియాల వెంకటరావు 11 వ వర్ధంతి సభ నిర్వహించారు.ముఖ్య అతిధులుగా పల్లా శ్రీనివాస్,పివిఎన్ మాధవ్ లు పాల్గొని మిరియాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపులకు రాజకీయంగా అన్యాయంగా జరుగుతోందంటూ 1988 లో ఆయన విజయవాడలో ఇరవై లక్షల మందితో సమావేశం ఏర్పాటు చేసి,కాపునాడును ఏర్పాటు చేశారని, నాటి నుంచి కాపునాడు వ్యవస్థాపక అధ్యక్షుడిగా కొనసాగారని గుర్తు చేశారు.కాపు, తెలగ, ఒంటరి, తూర్పుకాపు, మున్నూరు కాపులను ఏకతాటికిపై తీసుకొచ్చేందుకు కృషి చేశారని తెలిపారు.కాపులకు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వాలని,విద్య, ఉద్యోగాల్లో 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ పలు సందర్భాల్లో ఉద్యమిస్తూ వచ్చారని అన్నారు.కూటమి ప్రభుత్వం కాపుల అభ్యున్నతికి తగిన ప్రాధాన్యత కల్పిస్తుందని చెప్పారు.సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం సాగించిన వెంకటరావును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్ర మంలో కేఆర్పీఎస్ రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాదరావు, రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాసరావు,అఖిల భారత కాపు సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు బీజేపీ రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు, అడ్హక్ కమిటీ చైర్మన్ గుడివాడ అమ్మన్న,అప్పల రామ్మూర్తి,గంధం వెంకటరావు,వెంకట రమణ,నీరుకొండ రామ చంద్రరావు,కర్రి నాగేశ్వరరావు,రామారావు,సిరసపల్లి నూకరాజు, బోగాది సన్యాసిరావు,కళావతి, అమ్మజీ,రౌతు గోవింద్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొలికలపూడిపై వేటు తప్పేలా లేదు

● ఇప్పటికే కఠిన చర్యలకు కమిటీ సిఫారసు ● అధినేత చంద్రబాబు నిర్ణయమే తరువాయంటున్న పార్టీ వర్గాలు
● తెలుగుదేశం పార్టీలో ఉత్కంఠ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : "తిరువూరు శాసన సభ్యులు కొలికలపూడి శ్రీనివాసరావుపై చర్యలు తీసుకోండి.అతని వల్ల పార్టీ ప్రతిష్టకు భంగం వాటిల్లుతోంది. గతంలో అనేకసార్లు హెచ్చరించినప్పటికీ అతని వైఖరిలో మార్పు రాలేదు. అతని అధికారాలైనా తగ్గించండి...లేదా పార్టీ నుంచి సస్పెండ్ అయినా చేయండి"ఇదీ టీడీపీలో క్రమశిక్షణా కమిటీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇచ్చిన నివేదికలోని సారాంశం. ఇక తీసుకోవాల్సిందే చర్యలు మాత్రమే. దీనిపై ముఖ్యమంత్రి కూడా ఒక నిర్ణయానికి వచ్చినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఒకటి రెండు రోజుల్లోనే అతనిపై చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.ఇప్పుడు పార్టీలో ఈ వ్యవహారం ఉత్కంఠ పెంచుతోంది.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్..ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) మధ్య తలెత్తిన వివాదం పై పార్టీ క్రమశిక్షణా కమిటీ సీఎం చంద్రబాబు కు ఇచ్చిన నివేదికలో కీలక అంశాలను ప్రస్తావన చేసింది. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి 16 నెలల కాలంలో మూడుసార్లు కొలికపూడి క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారని, ప్రతిసారీ తప్పయిందని ఒప్పుకోవడం.. మరోసారి పునరావృతం కాకుండా చూసుకుంటానని చెప్పడం ఆయనకు రివాజుగా మారిందని పేర్కొన్నట్లుగా తెలుస్తోంది. ఈ సారి కొలకపూడి ఏకంగా పార్టీ ఎంపీపైనే డబ్బు లు తీసుకుని టికెట్ ఇచ్చారని బహిరంగ ఆరోపణలు చేయడం క్షమార్హం కాదని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. తాను చేసిన ఆరోపణ లకు రుజువులు ఉన్నాయంటూ క్రమశిక్షణ కమిటీ ఎదుట చెప్పిన కొలికపూడి ఒక్క ఆధారాన్ని కూడా చూపించలేద ని తెలిపారు.

టీవీ చానళ్లలో వచ్చిన తన కార్యక్రమాలను పెన్ డ్రైవ్లో వేసి దాన్నే ఆధారంగా పరిగణించాలని కోరారని నివేదికలో పేర్కొన్నారు. కొలికపూడి తీరు బాధ్యతా రాహిత్యంగా ఉందని, కఠిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది. అధిష్ఠానం వారించినా.. 'నా నియోజకవర్గంలో ఎంపీకి ఏం పని?.' అని క్రమశిక్షణ కమిటీ సభ్యుల ఎదుట కొలికపూడి తన వాదన వినిపించారని, ఎంపీ తన నియోజకవర్గంలో జోక్యం చేసుకోకుండా చూడాల ని కూడా కోరారని నివేదికలో పేర్కొన్నారు.

అయితే, ఈ వాదన సరికాదన్న కమిటీ.. ఎంపీగా తన పార్లమెంటు పరిధిలోని 7 అసెంబ్లీ నియోజక వర్గా ల్లో కేశినేని పర్యటించకుండా అడ్డుకోవడం సమంజసం కాదని తెలిపింది. తిరువూరు పర్ యటన సమయంలో చిన్ని ముందుగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాకు సమాచారం అందించి, ఆయన అనుమతితోనే పర్యటించారని పేర్కొంది. కమిటీతో ఈ నివేదిక పైన చర్చించిన సీఎం చంద్రబాబు పలు అంశాల పై ఆరా తీసినట్లు తెలుస్తోంది.

తాను ఎమ్మెల్యే కొలికపూడి, ఎంపీ చిన్నిని పిలిచి మాట్లాడతానని చంద్ర బాబు కమిటీకి తెలిపారు. దీంతో.. ఇప్పుడు ఆ ఇద్దరితో మాట్లాడాలనే నిర్ణయంతో పాటుగా.. తీసుకునే చర్యల పై ఉత్కంఠ కొనసాగుతోంది.

# వైభవోపేతంగా 'బాలి యాత్ర'!

● కళింగ ఘనకీర్తిని చాటిన శ్రీముఖలింగం ● పటిష్ఠ బందోబస్తు మధ్య వంశధార నదిలో తేలియాడిన అరటి తెప్పలు



శ్రీముఖలింగం/ జలుమూరు : కళింగ సామ్రాజ్య చారిత్రక వైభవాన్ని, ప్రపంచానికి నౌకా వర్తకాన్ని పరిచయం చేసిన పూర్వీకుల ఘనతను చాటిచెప్పేందుకు నిర్వహించిన బాలి యాత్ర ఉత్సవం ఆదివారం నాడు శ్రీముఖలింగంలో విజయవంతంగా, భక్తిశ్రద్ధల నడుమ ముగిసింది. కళింగ ప్రాంతం యొక్క ప్రాచీన నౌకా వాణిజ్య స్ఫూర్తిని ఈ ఉత్సవం మరోసారి సగర్వంగా ప్రదర్శించింది.శ్రీముఖలింగంలోని సుప్రసిద్ధ మధుకేశ్వరస్వామి ఆలయ సన్నిధిలో.. వంశధార నదీ తీరంలో ఈ యాత్రను గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా దిగ్విజయంగా నిర్వహించారు. స్థానిక మధుకేశ్వర స్వామి ఆలయం నుంచి సాయంత్రం వేళ ప్రారంభమైన వేడుక, రాత్రికి ఘనంగా ముగిసింది. ఈ చారిత్రక వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది.వంశధారలో దీపారాధన – భద్రతకు పెద్దపీట: బాలి యాత్రలో ప్రధాన ఘట్టమైన వంశధార నదిలో అరటి తెప్పలు విడచిపెట్టే కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం పటిష్ఠమైన ఏర్పాట్లు చేసింది.. ప్రాచీన కళింగ ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేసే బాలి యాత్ర మరోసారి దిగ్విజయంగా ముగియడంతో భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. బాలి యాత్ర దీపారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, కూన రవికుమార్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ తదితర ప్రముఖులు హాజరయ్యారు. కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, సర్పంచ్ సతీష్, ఎంపీటీసీ సభ్యుడు హరిప్రసాద్ ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సినీ సంగీత సామ్రాజ్యానికి రారాజు ఇళయరాజా

● భారతీయ సంగీతాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన లెజెండరీ ● ఆయన వ్యక్తిత్వం, సంగీతం భారతీయ సంస్కృతికి సజీవ చిహ్నాలు ● మర్యాద పూర్వకంగా కలిసిన డిప్యూటీ స్పీకర్, ఎంపీలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సినీ సంగీత సామ్రాజ్యానికి రారాజు ఇళయరాజా విజయవాడలో కాన్సర్ట్ నిర్వహించినందుకు నగర ప్రజల తరుపున విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ బందర్ రోడ్డులోని జీఆర్టీ గ్రాండ్ హెూటల్‌లో ఆదివారం మ్యూజిక్ మాస్ట్రో, రాజ్యసభ సభ్యుడు ఇళయరాజాను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇళయరాజా కు పుష్పగుచ్ఛం అందజేయటంతో పాటు , శాలువా కప్పి సన్మానించి కొండపల్లి బొమ్మ బహుకరించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. ఇళయరాజా దేశానికి సాంస్కృతిక ఆభరణం. ఆయన సంగీతం భావోద్వేగాల భాష.

సంగీతం అంటే ఇళయరాజా మెలోడీ అంటే రాజా భావం అంటే ఆయన సృష్టి. ఇళయరాజా అనే పేరు వినగానే మనసు మోగే స్వరాల ప్రేరణా గాథ మన ముందుకొస్తుంది అని పేర్కొన్నారు.భారతీయ సంగీత చరిత్రలో అజరామరమైన స్వరకర్తగా ఇళయరాజా గుర్తింపు పొందారని ఎంపీ శివనాథ్ తెలిపారు. ఇళయరాజా గీతాలు తరతరాల మనసుల్లో మెలోడీ మంత్రాలుగా నిలిచిపోయాయి. ఆయన సృష్టి విశ్వవ్యాప్తమైందని, భారతీయ సంగీతాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన లెజెండరీ కంపోజర్ ఇళయరాజాకి సంగీత ప్రపంచం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. వెయ్యికి పైగా సినిమాలకు సంగీతం సమకూర్చిన సంగీత మాంత్రికుడు ఇళయరాజా ప్రతిభకు ప్రపంచం సాక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశంసించారు.

ఇళయరాజా గారి వ్యక్తిత్వం, ఆయన సంగీతం రెండూ భారతీయ సంస్కృతికి సజీవ చిహ్నాలు, అని ఎంపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ సోదరి కేశినేని శ్రీదేవిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పుడు వెళ్లండి... మళ్లీ పిలచినప్పుడు రండి

● మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును విడిచిపెట్టిన పోలీసులు..
● కూటమి ప్రభుత్వం నాపై తప్పుడు కేసులు పెడుతుంది
● రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా?
● అరాచక పాలన నడుస్తుందన్న మాజీమంత్రి అప్పలరాజు



శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును కాశీబుగ్గ పోలీసులు శనివారం నాడు విచారించారు. ఈ సందర్భంగా అతడ్ని పోలీసులు విడిచి పెట్టారు. మళ్ళీ సోమవారం రావాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక, అప్పలరాజు మాట్లాడుతూ.. లైంగిక వేధింపులకు గురైన మైనర్ బాలికకు న్యాయం చేయమని డిమాండ్ చేస్తే నాపై కేసు పెట్టారని ఆరోపించారు. బాధిత కుటుంబ సభ్యులు న్యాయం కోసం అప్పట్లో నా దగ్గరకు వచ్చారు.. మైనర్ బాలిక, ఆమె తల్లి ఏ విధంగా లైంగిక వేధింపులకు గురయ్యారు వారే అప్పట్లో మీడియా ముందు చెప్పారు.. వారికి న్యాయం చేయమని కోరితే నాపై కేసులు పెడతారా? అని ప్రశ్నించారు.అయితే, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? అని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అడిగారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ అరాచక పాలన నడుస్తుంది.. పోలీసులను తప్పు పట్టడానికి లేదు.. వారిపై ప్రభుత్వ పెద్దల ఒత్తిడి ఉంది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నాపై ఎనిమిది కేసులు పెట్టారు.. 2014 –19 మధ్య కూడా ఐదారు కేసులు పెట్టారని గుర్తు చేశారు. అయితే, రాష్ట్రంలో ప్రశ్నిస్తే కేసులు పెట్టడం అలవాటుగా మారిపోయిందని సీదిరి అప్పలరాజు అన్నారు.



## బీహార్‌లో మలివిడత

# ప్రచారం జోరు

### అన్ని పార్టీల నేతలు హెలీకాప్టర్లలో చుట్టేస్తున్న తీరు
### పెడుతున్న ఖర్చులతో బెంబేలెత్తుతున్న అభ్యర్థులు

**బిహార్ రాష్ట్ర రాజకీయాలతో పాటు ఎన్నికల ప్రచారానికీ పెద్ద చరిత్రే ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు అక్కడ జరిగిన ఎన్నికల్లో తీరొక్క రకమైన ప్రచారాలు జరిగాయి. ఇప్పుడైతే రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ), బీజేపీ, జేడీయూ, కాంగ్రెస్ సహా పలు ప్రధాన పార్టీల అగ్రనేతలంతా హెలికాప్టర్లలో ఎన్నికల ప్రచారానికి వెళ్తున్నారు. కొన్ని రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలోని నలుమూలల్లో ఉన్న అన్ని ముఖ్య ప్రాంతాల్లో ప్రచారాన్ని పూర్తి చేస్తున్నారు. ఫ్లాష్ బ్యాక్ లోకి వెళితే, 1950 నుంచి 1985 వరకు బిహార్ లో ఎన్నికల ప్రచారమంటే ఎద్దుల బండ్లు, టాంగాలతోనే జరిగేది. ఇంతకీ వాటితో ఎన్నికల ప్రచారం ఎలా చేసేవారు? బిహార్ తొలి సీఎం నుంచి నేటి అగ్రనేతల దాకా ఎవరెవరు ఎద్దుల బండ్లు, టాంగాలపై ప్రచారం చేశారు? మావోయిస్టుల భయంతోనే ఆ తరహా ప్రచారాన్ని ఆపేశారా? ఎద్దుల బండ్లతో ప్రచార ఖర్చులు ఎంత అయ్యేవి? తెలుసుకుందాం.**

ఇప్పుడు ఎన్నికల ప్రచారం అంటే జీపులు, అంబాసిడర్ కార్లు, టాటా సుమోలు, మోటార్ సైకిళ్లు గుర్తుకొస్తాయి. ఏదైనా ఎన్నికల ప్రచార సభకు 1000 మంది వస్తే, వారితో పాటు వందల సంఖ్యలో వాహనాలు వస్తాయి. అగ్రనేతల విషయానికొస్తే, వాళ్లంతా హెలికాప్టర్లలో అన్ని ప్రాంతాలను గంటల వ్యవధిలో చుట్టేస్తారు. కానీ ఓ వ్యక్తి సాదాసీదాగా ఎద్దుల బండ్లు, టాంగాలపై ఎన్నికల ప్రచారం చేసి 1952లో బిహార్ తొలి సీఎం అయ్యారు. ఆయన పేరు డాక్టర్ శ్రీకృష్ణ సింగ్. 1950 నుంచి 1985 వరకు బిహార్లో ఎన్నికల ప్రచారాల కోసం అన్ని పార్టీల నేతలు, కార్యకర్తలు ఎక్కువగా ఎద్దుల బండ్లు, టాంగాలనే ఉపయోగిం చేవారు. ఆ రోజుల్లో అభ్యర్థులు భుజంపై టవల్ వేసుకొని ఎద్దుల బండి లేదా టాంగాపై ప్రచారానికి బయలుదేరేవారు. సత్తు, నిమ్మకాయ, ఉప్పు, కాల్చిన పప్పుధాన్యాల ప్యాకెట్లతో కూడిన ఒక బ్యాగ్ను తమతో తీసుకెళ్లేవారు. బిహార్ మాజీ సీఎం, ఆర్జేడీ అగ్రనేత లాలూ ప్రసాద్ యాదవ్, రాష్ట్రానికి చెందిన మాజీ కేంద్రమంత్రి దివంగత ఉపేంద్రనాథ్ వర్మ, బారాచట్టి అసెంబ్లీ స్థానం తొలి ఎమ్మెల్యే జగేశ్వర్ ప్రసాద్ సహా పలువురు నేతలు ఎద్దుల బండ్లు, టాంగాలపై ఎన్నికల ప్రచారం చేశారు.

**ముంగేషర్ యాదవ్ ఎద్దులబండిపై లాలూ** :1960 నుంచి 1990 మధ్య కాలంలో బిహార్లోని కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో లాలూప్రసాద్ యాదవ్ ఎద్దుల బండ్లపై ఎన్నికల ప్రచారం చేశారు. అప్పట్లో షెర్ఘాటి పర్యటనకు లాలూ వచ్చినప్పుడల్లా భలువాహి గ్రామానికి చెందిన ముంగేషర్ యాదవ్ ఎద్దుల బండిపైనే ప్రచారం చేసేవారు.ముంగేషర్ యాదవ్ కుమారుడు శివ్‌కుమార్ ఇప్పటికీ ఎద్దులబండిని నడుపుతున్నాడు.

**ఎద్దుల బండిపై 50 కి.మీ దూరం దాకా వెళ్లి ప్రచారం :** "మా నాన్న లాలూజీకి పెద్ద అభిమాని. ఆ అభిమానంతోనే లాలూజీని కూర్చోబెట్టుకొని ఎద్దుల బండిని నడిపేవారు. ఒకసారి షెర్ఘాటి సబ్ డివిజన్ పర్యటనకు వచ్చినప్పుడు, లాలూజీ అకస్మాత్తుగా వచ్చి మా నాన్న ఎద్దుల బండిపై కూర్చున్నారు. అప్పట్లో రాజకీయ నాయకులతో దాదాపు 50 కిలోమీటర్ల దూరం దాకా వెళ్లి ఎద్దుల బండిపై ఎన్నికల ప్రచారం చేసేవారు" అని ముంగేషర్ యాదవ్ కుమారుడు శివ్ కుమార్ యాదవ్ చెప్పుకొచ్చారు.

**చీకటి పడగానే బండిపై పడుకునే వాళ్లం :** "నేను షెర్ఘాటి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కర్మోని గ్రామస్థుడిని. వామపక్ష నేతగా సేవలు



అందిస్తున్నాను. 1960వ దశకం నుంచి 1990వ దశకం వరకు నేను వ్యక్తిగతంగా ఎద్దుల బండిపై ఎన్నికల ప్రచారం చేసేవాడిని. ఎద్దుల బండిపై ప్రచారం అంటే డీజిల్ అక్కర్లేదు. వాహనం చెడిపోతుందనే భయం అస్సలు ఉండదు. నా ఆహారంతో పాటు ఎద్దులకు మేతను రెండు బ్యాగుల్లో తీసుకెళ్లేవాడిని. మా రాష్ట్రానికి చెందిన మాజీ కేంద్రమంత్రి, దివంగత ఉపేంద్రనాథ్ వర్మతో కలిసి అప్పట్లో ఎద్దుల బండిపై ఎన్నికల ప్రచారం చేశాను. చీకటి పడగానే ఆ బండిపై చాపను పరిచి పడుకునే వాళ్లం. అప్పట్లో ఎన్నికల ర్యాలీలు అంటే డజన్ల కొద్దీ ఎడ్లబండ్లు, కొన్ని టాంగా బండ్లు ఉండేవి. ఉపేంద్ర వర్మ స్వయంగా ఎద్దుల బండిలో మారుమూల ప్రాంతాలకు ప్రయాణించేవారు. ఆ సమయంలో కారు చేరుకోలేని చోటుకు కూడా ఎడ్లబండి చేరుకునేది" అని వామపక్ష నేత రాజేంద్ర సావో వివరించారు.

**మా నాన్న ఎద్దుల బండిపై ప్రచారం చేసి ఎమ్మెల్యే అయ్యారు :** "1952లో బిహార్లో తొలి అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. మా నాన్న జగేశ్వర్ ప్రసాద్ బారాచట్టి అసెంబ్లీ స్థానం నుంచి తొలి ఎమ్మెల్యే అయ్యారు. మానాన్న అప్పట్లో ఎద్దుల బండిపైనే ఎన్నికల ప్రచారం చేశారు. గయ నుంచి బారాచట్టి వరకు సైకిల్పై మా నాన్న రాకపోకలు సాగిస్తుండేవారు. బారాచట్టి నుంచి ఎద్దుల బండిపై గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి ప్రచారం చేసేవారు. ఆ గ్రామాల నుంచి బారాచట్టి నియోజకవర్గ కేంద్రానికి తిరిగి చేరుకునేందుకు 3 రోజుల టైం పట్టేది" అని జగేశ్వర్ ప్రసాద్ కుమారుడు డాక్టర్ రాజ్కుమార్ ప్రసాద్ వివరించారు.

**ఎద్దుల బండిపై ప్రచార ఖర్చెంత? :** 1950వ దశకం నాటికి ఎన్నికల ప్రచారమంటే చాలా చౌక వ్యవహారం. చాలా మంది అభ్యర్థులు ప్రచారం, ఇతర అవసరాల కోసం కేవలం 2,000 రూపాయలు మాత్రమే ఖర్చు చేసేవారు. బాగా సంపన్న అభ్యర్థులైతే రూ.4వేల దాకా ఖర్చు పెట్టేవారు. ఎద్దుల బండిని నడిపే వారికి ఇచ్చే వేతనం కూడా అంతంత మాత్రంగానే ఉండేది.

**ఎద్దుల బండిపై నుంచి కర్పూరీ ఠాకూర్ ప్రసంగం :** 1977లో పంజ్వారాలో ఎన్నికల ప్రచారానికి బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ వెళ్లారు. అయితే ముందుగా ప్రకటించిన వేదిక వద్ద సమావే శానికి అధికారులు అనుమతి ఇవ్వలేదు. కానీ పట్టణంలోని మార్కెట్ కాంప్లెక్స్ వద్ద గుమిగూడిన జనాన్ని చూసి, ఆయన అక్కడే ఆగిపోయారు. కర్పూరి ఠాకూర్ ఎద్దుల బండిపై పరిచిన చాపపై కూర్చొని ప్రసంగించారు. ఈ ప్రసంగం ఎఫెక్ట్తో అక్కడి నుంచి పోటీచేసిన అభ్యర్థి గెలిచారు.

**మావోయిస్టుల భయంతో ఆ ప్రచారం ఆగిపోయిందా ? :** 1990వ దశకం నాటికి బిహార్లోని పలు జిల్లాలపై మావోయిస్టులకు పట్టు పెరిగింది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఎద్దుల బండ్లు, టాంగాలపై ముఖ్య నేతలు ఎన్నికల ప్రచారం చేయడం పెద్దసవాల్గా మారింది. మావోయి స్టుల భయంతో మారుమూల ప్రాంతాలకు వెళ్లాలనే ఆలోచనను కూడా చాలామంది నేతలు చేయలేదు. ఈ కారణం వల్లే రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో ఎద్దుల బండ్లపై ఎన్నికల ప్రచారం చేసే ట్రెండ్ ఆగిపోయిం దని అంటున్నారు.

**హెలికాప్టర్లతో ప్రచారం ఎప్పుడు మొదలైంది ? :** 1957లో బిహార్లో రెండో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ పోల్స్లోనే అగ్రనేతలు తొలిసారిగా హెలికాప్టర్లలో వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ఆ సమయంలో, రామ్ఘర్ రాజు కామాఖ్య నారాయణ్ సింగ్ ఎన్నికల ప్రచారం కోసం రష్యా నుంచి రెండు హెలికాప్టర్లను తెప్పించారు. స్వతంత్ర పార్టీ అభ్యర్థుల ప్రచా రానికి ఉపయోగించారు. అప్పటి మధ్యప్రదేశ్ రాజు చంద్రచూడ్ ప్రసాద్ సింగ్, బిహార్లోని కాంగ్రెస్ అభ్యర్థి కె.బి. సహాయ్ ఎన్నికల ప్రచారం కోసం 2సీట్ల హెలికాప్టర్ను పంపారు. కానీ సాంకేతిక సమస్య వల్ల ఆ హెలికాప్టర్ను ఉపయోగించలేక పోయారు. ఆటైంలో నాటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ మాత్రమే విమానంలో బిహార్లో పర్యటించారు.

**హెలికాప్టర్లతో ప్రచార ఆర్భాటానికి రెక్కలు :** 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ హెలికాప్టర్లకు డిమాండ్ పెరిగింది. ప్రతి పార్టీకి చెందిన ప్రధాన నాయకుడు హెలికాప్టర్లోనే ప్రచారానికి వెళ్తున్నారు. ప్రతిరోజు దాదాపు రెండు డజన్ల మంది నాయకులు హెలికాప్టర్లలో బిహార్ రాష్ట్రంలో చక్కర్లు కొడుతున్నారు. అన్ని ప్రధాన పార్టీలు హెలికాప్టర్లకే కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 7 మధ్య కాలంలో ఇందుకోసం రూ.42 కోట్లకుపైగా ఖర్చు చేసినట్లు అంచనా. ఇందులో హెలికాప్టర్ అద్దెలు, పన్నులు, పైలట్ల వేతనాలు, ఇతర ఏర్పాట్లు ఉన్నాయి. ఈసారి బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అత్యధికంగా హెలికాప్టర్లు వాడింది. ఆ కూటమి నాయకులు ప్రచారం కోసం ప్రతిరోజూ 14 హెలికాప్టర్లను ఉపయోగిస్తున్నారు. 12 హెలి కాప్టర్లు బీజేపీ వద్ద, రెండు హెలికాప్టర్లు జేడీయూ వద్ద ఉన్నాయి. ఆర్జేడీ కూడా ప్రచారానికి రెండు హెలికాప్టర్లు వాడుతోంది. వాటిలో ఒకటి తేజస్వి యాదవ్ కోసం. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూడా హెలికాప్టర్లలో ప్రచారానికి వెళ్తున్నారు.



## పెళ్లిళ్ల పంచాయితీ ప్రచారం



అధికార ఎన్డీయే కూటమి, విపక్ష మహాకూటమి మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ముఖ్యంగా 'పెళ్లి' అంశం ఇప్పుడు ఇరు పార్టీల మధ్య కొత్త పంచాయితీకి తెరలేపింది.కాంగ్రెస్ అధ్యక్షు డు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు వివాదానికి కారణమయ్యాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాజా పకర్లో నిర్వహిం చిన సభలో ఖర్గే ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు గుప్పించారు. "పంచాయతీ ఎన్నికల దగ్గర్నుంచి పార్లమెంట్ ఎన్నికల వరకు.. ఎన్నిక ఏదైనా ప్రధాని మోడీబిజీబిజీగా ప్రచారం చేస్తూనే ఉంటారు. ఇప్పుడు బీహార్లో కూడా 'కుమారుడి పెళ్లి' అన్నట్లుగా తిరుగుతూనే ఉన్నారు. ప్రజలు ఎన్ని సార్లు కేవలం మోదీ ముఖాన్ని చూసి ఓట్లు వేస్తారు?" అంటూ ఖర్గే వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మోడీ ప్రతి ఎన్నికనూ వ్యక్తిగతంగా తీసుకుని అతిగా ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 'బేటే కీ షాదీ' వ్యాఖ్యల ద్వారా ఈ అంశాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఖర్గే ప్రయత్నించారు.మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్, ఖర్గే వ్యాఖ్య లకు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. "ఖర్గేజీ, మీ కాంగ్రెస్ యువ రాజు పెళ్లి ఎప్పుడైనా జరిగితే దయచేసి మమ్మల్ని పిలవండి. దానికి మేం కచ్చితంగా హాజరవుతాం" అని గిరిరాజ్ సింగ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీజేపీ నేతలు తరచుగా రాహుల్ గాంధీని యువరాజు అని సంబోధిస్తూ ఉంటారు. తద్వారా కాంగ్రెస్ కుటుంబ పాలనను ఎత్తి చూపుతుంటారు. ఇప్పుడు ఖర్గే 'కుమారుడి పెళ్లి' అంశాన్ని ప్రస్తావించగానే, దానికి గిరిరాజ్ సింగ్ అదే 'పెళ్లి' అంశంతో, రాహుల్ గాంధీని టార్గెట్‌గా చేసుకున్నారు.ఈ 'పెళ్లిళ్ల పంచాయితీ'తో పాటు అనేక అంశాలు ఈ ఎన్నికల్లో ప్రచారాస్త్రాలుగా మారాయి. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తే బీహార్లో మళ్లీ 'జంగిల్ రాజ్' వస్తుందని మోడీ విమర్శించారు. మోడీ విమర్శలను ఖర్గే ఖండించారు. ఎన్డీయే తిరిగి అధికారంలోకి వచ్చినా, బీజేపీ మాత్రం నితీష్ కుమార్ ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయదన్నారు. దీంతో ఎన్డీయే కూటమిలో చిచ్చు పెట్టేందుకు ప్రయత్నించారు. ప్రధాని మోడీని ఎవరైనా ప్రశ్నించడానికి సాహసం చేస్తే, వారిపై దేశద్రోహులుగా ముద్ర వేస్తారని ఖర్గే మండిపడ్డారు.



## ఖర్చు కోట్లు దాటుతోంది

అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచీ బిహార్ రాష్ట్రం మొత్తం ఎన్నికల హీటుతో కిక్కిరిసిపోయింది. అభ్యర్థులు, పార్టీలు తమ మేనిఫెస్టోలు విడుదల చేస్తూ హామీల వర్షం కురిపిస్తుంటే ు మరో వైపు గల్లీల్లో, వీధుల్లో తాయిలాల జాతర సాగుతోంది. అధికార పార్టీ నుంచి ప్రతిపక్షం వరకు, ప్రతి అభ్యర్థి ఓటర్ల మనసు గెలుచుకోవడానికి నానా తంతులు వేస్తున్నారు. ఈసారి అధికార యంత్రాంగం పహారా కట్టినా.. చాటుగా డబ్బులు, బంగారం, మద్యం, గిఫ్టులు పంపిణీ అవుతూనే ఉన్నాయి. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్పెషల్ పికెట్లు, సర్వైలెన్స్ టీంలు ప్రతి ప్రాంతంలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. అయినప్పటికీ అక్రమ రవాణా, డబ్బు పంపిణీ, తాయిలాల దందా తగ్గేలా కనిపించడం లేదు. ఈసీ తాజాగా వెల్లడించిన వివరాల ప్రకారం ు ఇప్పటివరకు బిహార్తో పాటు ఉపఎన్నికలు జరుగుతున్న ఇతర రాష్ట్రాల నియోజకవర్గాల్లో 108 కోట్ల రూపాయల విలువైన వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది.

వివరాల్లోకి వెళ్తే ు 9.62 కోట్ల రూపాయల నగదు, 42.14 కోట్ల రూపాయల విలువైన మద్యం, 5.8 కోట్ల రూపాయల బంగారం, వెండి ఆభరణాలు,



అలాగే 26 కోట్ల రూపాయల విలువైన వివిధ వస్తువులు అధికారులు పట్టుబడ్డాయి. అంతేకాదు, మద్యం నిషేధం దశాబ్దంగా అమల్లో ఉన్నా ు బిహార్ సరిహద్దుల్లో లిక్కర్ రవాణా మాత్రం ఆగట్లేదు. పొరుగురాష్ట్రాల నుంచి పెద్ద మొత్తంలో అక్రమ మద్యం తరలించబడుతుండటంతో పోలీసులు, ఎక్సైజ్ అధికారులకి చిత్తశుద్ధి పరీక్షగా మారింది ఈ ఎన్నికలు.

ఇక షాకింగ్ అంశం ఏమిటంటే ు ఇప్పటివరకు 24.61 కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ కూడా సీజ్ చేశారు. ఓటర్లను ప్రభావితం చేయడంలో మత్తు పదార్థాల వినియోగం పెరుగుతుందనే సంకేతాలు అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఓటర్లు స్వయంగా అవగాహన కలిగి ఉండాలని ఈసీ పిలుపునిస్తోంది. ఎవరైనా డబ్బు, బహుమతులు, మద్యం లేదా ఇతర తాయిలాలు పంచుతున్నట్లు గమనిస్తే, నేరుగా 'ఛ్-విగిల్' యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఆ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులను 100 నిమిషాల లోపు పరిష్కరించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది.బిహార్ అంతటా 824 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 816 సర్వైలెన్స్ టీంలు సక్రియంగా పనిచేస్తున్నాయి. వీటితో పాటు ఎక్సైజ్, ఐటీ, కస్టమ్స్, రెవెన్యూ, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ విభాగాలకు కూడా కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఏ రూపంలోనైనా అవినీతి లేదా అక్రమ రవాణా జరగకుండా కట్టడి చేయాలని ఈసీ స్పష్టం చేసింది. మరోవైపు, హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా 'జీరో టాలరెన్స్' విధానంతో వ్యవహరిస్తామని ఈసీ స్పష్టం చేసింది. బిహార్ పోలింగ్ను ఒక పెద్ద ఛాలెంజ్గా తీసుకున్నామని తెలిపింది.ఈసారి బిహార్ ఎన్నికలు ఇండీ అలయన్స్ మరియు ఎన్డీఏ కూటమి మధ్య ప్రతిష్టాత్మక పోరుగా మారాయి. రెండు వర్గాలు కూడా ఈ ఎన్నికల ఫలితాలను తమ భవిష్యత్తు రాజకీయ దిశను నిర్ణయించే సూచికగా చూస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వేడెక్కిన ప్రచారం, ప్రజా ర్యాలీలు, వాగ్దానాలు, విమర్శలు ు అన్నీ కలగలిసి ఎన్నికల వాతావరణాన్ని ఉత్కంఠభరితంగా మార్చేశాయి. ఈ నెల 6వ తేదీ న తొలిదశలో జరగ్గా 11వ తేదీల్లో రెండో దశల్లో పోలింగ్ జరగనున్నాయి. . అనంతరం 14న ఫలితాలు వెలువడతాయి. ఈ ఫలితాలు బిహార్ రాజకీయ పటంలో కొత్త మలుపు తిప్పుతాయా.. లేక పాత శక్తులు మళ్లీ గెలుస్తాయా అన్నది చూడాలి.

# రోహ్‌తక్‌లో షఫాలీకి ఘన స్వాగతం



మహిళా ప్రపంచ కప్ విజేత షఫాలీ వర్మకు ఆదివారం ఆమె స్వస్థలం రోహ్తక్లో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి కృష్ణ బేడి మరియు మాజీ మంత్రి మనీష్ కుమార్ గ్రోవర్ ఆమెను సర్క్యూట్ హౌస్లో సత్కరించారు.ప్రపంచ కప్ విజయం తర్వాత హర్యానాకు ఆమె మొదటిసారి పర్యటన ఇది. జిల్లా పరిపాలన అధికారులు ఆమెను స్వాగతించడానికి రోహద్ టోల్ ప్లాజా వద్దకు వచ్చారు. ఆ తర్వాత, షఫాలీ కాన్వాయ్ను ఊరేగింపుగా రోహ్తక్ నగరానికి తీసుకువచ్చారు.రోహ్తక్లోని గురుగ్రామ్లో క్రికెటర్ షఫాలీ వర్మకు ఘన స్వాగతం లభించింది రోహ్తక్లోని గురుగ్రామ్లో జనాదరణ పొందిన ప్రేక్షకులకు షఫాలీ వర్మ కృతజ్ఞతలు తెలిపారు గాయపడిన ప్రతికా రావన్ స్థానంలో ఎంపికైన షఫాలీ 87 పరుగులు చేసి రెండు వికెట్లు పడగొట్టి దక్షిణాఫ్రికాపై భారతదేశం 52 పరుగుల విజయంలో ప్లేయర్-ఆఫ్-ది-ఫైనల్గా ఎంపికైంది.ఆమెను స్వాగతించడానికి భారీ జనం గుమిగూడి, 'భారత్ మాతా కీ జై' నినాదాలు చేస్తూ, త్రివర్ణ పతాకాన్ని ఊపుతూ. సర్క్యూట్ హౌస్ కు సన్మాన కార్యక్రమానికి వెళ్లే దారిలో షఫాలీ జనసమూహాన్ని చూసి తన కారు సన్ రూఫ్ నుండి తన కృతజ్ఞతలు తెలియజేసింది.హర్యానా ప్రభుత్వం అందించిన సాదర స్వాగతం కోసం ఆమె కృతజ్ఞతలు తెలిపింది. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తనను క్రికెట్ ఆడటానికి ప్రేరేపించారని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ షఫాలీ చెప్పారు.మంత్రి బేడీ మరియు మాజీ మంత్రి గ్రోవర్ సర్క్యూట్ హౌస్ లో తనను సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబం కూడా హాజరయ్యారు.దేశం మరియు రాష్ట్రం గర్వపడేలా చేసినందుకు షఫాలీని ప్రశంసిస్తూ, "షఫాలీకి ధన్యవాదాలు, హర్యానాకు దీపావళి తర్వాత మరో దీపావళి జరుపుకునే అవకాశం లభించింది" అని బేడీ అన్నారు. ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ నవంబర్ 12న చండీగఢ్ లో షఫాలీ మరియు ఆమె కుటుంబ సభ్యులను కలుస్తారని ఆయన అన్నారు.రాష్ట్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి కృష్ణ బేడీ మరియు మాజీ మంత్రి మనీష్ కుమార్ గ్రోవర్ ఆమెను సర్క్యూట్ హౌస్లో సత్కరించారు.ప్రపంచ కప్ విజయం తర్వాత హర్యానాకు ఆమె మొదటిసారి పర్యటన ఇది. జిల్లా పరిపాలన అధికారులు ఆమెను స్వాగతించడానికి రోహద్ టోల్ ప్లాజా వద్దకు వచ్చారు. ఆ తర్వాత, షఫాలీ కాన్వాయ్ను ఊరేగింపుగా రోహ్తక్ నగరానికి తీసుకువచ్చారు. హర్యానా ప్రభుత్వ క్రీడా విధానాన్ని ఆయన ప్రశంసించారు మరియు ఈ విధానం వల్లే హర్యానా అథ్లెట్లు దేశానికి కీర్తిని తెస్తున్నారని అన్నారు.రోహ్ తక్ చేరుకునే ముందు, షఫాలీకి గురుగ్రామ్ లో గురుగ్రామ్ ఎమ్మెల్యే ముఖేష్ శర్మ మరియు మేయర్ రాజ్ రాణి మల్హోత్రా ఘన స్వాగతం పలికారు. వారు షఫాలీని యువతకు ప్రేరణగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షఫాలి మాట్లాడుతూ, "ప్రపంచ కప్ గెలవడానికి నా శాయశక్తులా కృషి చేశానుబీ ఈ స్థానానికి చేరుకోవడానికి నేను చాలా కష్టపడాల్సి వచ్చింది.ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ షఫాలీ చెప్పారు.మంత్రి బేడీ మరియు మాజీ మంత్రి గ్రోవర్ సర్క్యూట్ హౌస్ లో తనను సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబం కూడా హాజరయ్యారు.జిల్లా పరిపాలన అధికారులు ఆమెను స్వాగతించడానికి రోహద్ టోల్ ప్లాజా వద్దకు వచ్చారు. ఆ తర్వాత, షఫాలీ కాన్వాయ్ను ఊరేగింపుగా రోహ్తక్ నగరానికి తీసుకువచ్చారు.రోహ్తక్లోని గురుగ్రామ్లో క్రికెటర్ షఫాలీ వర్మకు ఘన స్వాగతం లభించింది రోహ్తక్లోని గురుగ్రామ్లో జనాదరణ పొందిన ప్రేక్షకులకు షఫాలీ వర్మ కృతజ్ఞతలు తెలిపారు గాయపడిన ప్రతికా రావన్ స్థానంలో దేశం మరియు రాష్ట్రం గర్వపడేలా చేసినందుకు షఫాలీని ప్రశంసిస్తూ, "షఫాలీకి ధన్యవాదాలు, హర్యానాకు దీపావళి తర్వాత మరో దీపావళి జరుపుకునే అవకాశం లభించింది" అని బేడీ అన్నారు. ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ నవంబర్ 12న చండీగఢ్ లో షఫాలీ మరియు ఆమె కుటుంబ సభ్యులను కలుస్తారని ఆయన అన్నారు. హర్యానా ప్రభుత్వ క్రీడా విధానాన్ని ఆయన ప్రశంసించారు మరియు ఈ విధానం వల్లే హర్యానా అథ్లెట్లు దేశానికి కీర్తిని తెస్తున్నారని అన్నారు.రోహ్ తక్ చేరుకునే ముందు, షఫాలీకి గురుగ్రామ్ లో గురుగ్రామ్ ఎమ్మెల్యే ముఖేష్ శర్మ మరియు మేయర్ రాజ్ రాణి మల్హోత్రా ఘన స్వాగతం పలికారు. వారు షఫాలీని యువతకు ప్రేరణగా పేర్కొన్నారు.ఈ కష్టపడకుండా ఎవరూ గొప్ప ఆటగాడిగా ఎదగలేరు. ప్రజల మద్దతు మరియు ప్రేమ నిజంగా అథ్లెట్లకు స్ఫూర్తినిస్తుంది. భవిష్యత్తులో భారతదేశం విజయాన్ని నిర్ధారించడానికి నా వంతు కృషి చేస్తాను" అని అన్నారు.



# ప్రపంచ కప్ చెస్‌లో గుకేశ్ ఔట్




ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్ ప్రపంచ కప్ చెస్లో ముందంజ వేయడంలో విఫలమయ్యాడు. శనివారం జరిగిన మూడో రౌండ్లోనే అతను నిష్క్రమించాడు. జర్మనీకి చెందిన ఫ్రెడరిక్ స్వేన్ 1.5%-%0.5 తేడాతో గుకేశ్ను ఓడించాడు. నల్ల పావులతో తొలి గేమ్ను డ్రా చేసుకొని రెండో గేమ్లో విజయం కోసం బరిలోకి దిగిన గుకేశ్కు నిరాశాజనక ఫలితం ఎదురైంది. స్వేన్ ఒత్తిడిని అధిగమించి 55 ఎత్తుల్లో గెలుపొందాడు. ఇతర భారత ఆటగాళ్లలో అర్జున్ ఇరిగేశి, పెంటేల హరికృష్ణ, ప్రజ్ఞానంద, ప్రణవ్ నాలుగో రౌండ్లోకి అడుగు పెట్టారు. మూడో రౌండ్లో ప్రజ్ఞానంద 42 ఎత్తుల్లో ఆర్మేనియాకు చెందిన రాబర్ట్ హోవ్హానిసన్పై గెలుపొందాడు. షంశుద్దీన్ (ఉజ్బెకిస్తాన్)తో జరిగిన పోరులో తొలి గేమ్ను గెలుచుకున్న అర్జున్ రెండో గేమ్లో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా గేమ్ను డ్రాగా ముగించి 1.5%-%0.5తో ముందంజ వేశాడు. తర్వాతి పోరులో పీటర్ లెకో (హంగేరీ)తో అర్జున్ తలపడతాడు. డానియెల్ దార్దా (బెల్జియం)తో జరిగిన మూడో రౌండ్లో తొలి గేమ్ను గెలుచున్న హరికృష్ణ తర్వాతి గేమ్ను డ్రా చేసుకొని నాలుగో రౌండ్లోకి అడుగు పెట్టాడు. మరో వైపు ఈ టోర్నీలో అత్యధిక సీడింగ్ ఉన్న విదేశీ ఆటగాడు అనీశ్ గిరి (నెదర్లాండ్స్) కూడా నిష్క్ర మించాడు. రష్యాకు చెందిన అలెగ్జాండర్ డాన్చెన్కో 47 ఎత్తుల్లో అనీశ్ను చిత్తు చేశాడు. తమ మూడో రౌండ్లో తొలి గేమ్లను డ్రాలుగా ముగించిన విదిత్ గుజరాతీ, కార్తీక్ వెంకటరామన్, జీఎం నారాయణన్ ఆదివారం టైబ్రేక్ రౌండ్ ఆడతారు.

# రిటైర్మెంట్ ప్రకటించిన తైజుయింగ్




మహిళల బ్యాడ్మింటన్లో అత్యుత్తమ ప్లేయర్లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న చైనీస్ తైపీ స్టార్ తైజు-యింగ్ (టీటీవై) తన కెరీర్ను ముగించింది. గత ఏడాది కాలంగా వరుస గాయాలతో బాధపడుతున్న ఆమె 31 ఏళ్ల వయసులో ఆటనుంచి రిటైర్ అవుతున్నట్లు ప్రకటించింది.'జీవితంలో అన్నీ ఇచ్చినందుకు బ్యాడ్మింటన్కు కృతజ్ఞతలు. ఒక అద్భుత అధ్యాయం ముగింపునకు వచ్చింది. నా గాయాలే నన్ను ఆటనుంచి తప్పుకునేలా చేశాయి. వరుసగా శస్త్ర చికిత్సలు, రీహాబిలిటేషన్ బాగా ఇబ్బంది పెట్టాయి. భవిష్యత్తు గురించి నిర్ణయించుకోలేదు కానీ ప్రస్తుతానికి జీవితాన్ని పూర్తిగా ఆస్వాదిస్తాను. టీటీవై అందరికీ గుర్తుండిపోవాలని ఆశిస్తున్నా' అని రిటైర్మెంట్ ప్రకటనలో తై జు వెల్లడించింది.

**ఘనమైన రికార్డులు :** తైజు సుదీర్ఘ కెరీర్లో ప్రతిష్టాత్మక విజయాలన్నీ ఉన్నాయి. 2020 టోక్యో ఒలింపిక్స్లో ఆమె రజత పతకాన్ని సొంతం చేసుకుంది. వరల్డ్ చాంపియన్షిప్లో ఆమె ఒక రజతం, ఒక కాంస్యం గెలుచుకుంది. ఆసియా క్రీడల్లో స్వర్ణం, కాంస్యంతో పాటు ఆసియా చాంపియన్షిప్లో 4 స్వర్ణాలు, కాంస్యం ఆమె ఖాతాలో ఉన్నాయి.2009లో ఆసియా జూనియర్ చాంపియన్షిప్లో కాంస్యం గెలుచుకొని తొలిసారి గుర్తింపులోకి వచ్చిన తై జు ఆ తర్వాత సీనియర్ స్థాయిలో వరుస విజయాలతో శిఖరానికి చేరింది. రికార్డు స్థాయిలో నాలుగు సార్లు బీడబ్ల్యూఎఫ్ ఫైనల్స్లో విజేతగా నిలిచిన ఈ తైవాన్ షట్లర్ ఆల్ ఇంగ్లండ్ టోర్నీని 3 సార్లు గెలుచుకుంది.కెరీర్లో 17 బీడబ్ల్యూఎఫ్ టూర్ టైటిల్స్ గెలిచిన ఆమె మరో 12 టోర్నీల్లో రన్నరప్గా నిలిచింది. 22 ఏళ్ల వయసులో తొలి సారి వరల్డ్ నంబర్వన్ ర్యాంక్ను సొంతం చేసుకున్న తై జు ఓవరాల్గా 214 వారాల పాటు అగ్రస్థానాన నిలవడం విశేషం.

# 2028 ఒలింపిక్స్ లక్ష్యంగా ఆకర్షి కశ్యప్

భారత బ్యాడ్మింటన్ పరిధి విస్తరిస్తోంది, మరియు సైనా నెహ్వాల్ మరియు పివి సింధు వంటి క్రీడాకారుల తర్వాత చాలా మంది క్రీడాకారిణులు రంగంలోకి వస్తున్నారు. వారిలో ఆకర్షి కశ్యప్ ఒకరు, మరియు ఆమె 2028లో జరగనున్న లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్కు సిద్ధమవుతోంది.ఆమె -15 ఆల్ ఇండియా ర్యాంకింగ్ టోర్నమెంట్ను గెలుచుకుంది. ఆమె అండర్-17 మరియు అండర్-19 జాతీయ ఛాంపియన్గా నిలిచింది. ఆమె దక్షిణాసియా క్రీడలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది, ఇక్కడ భారత మహిళా జట్టు స్వర్ణం గెలుచుకుంది. 2022లో జరిగిన కామన్వెల్త్ క్రీడలలో మిక్స్ టీమ్ ఈవెంట్లో ఆమె రజత పతక విజేత.ఆకర్షికి తదుపరి పెద్ద లక్ష్యం లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ 2028, అక్కడ ఆమె ర్యాంకింగ్స్ ద్వారా అర్హత సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తదుపరి ఒలింపిక్స్ వరకు గాయాలు లేకుండా ఉండాలని మరియు ఒలింపిక్స్కు అర్హత సాధించడానికి మహిళల సింగిల్స్ ర్యాంకింగ్స్లో టాప్ 16లో తనను తాను ఉంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నానని ఆమె చెప్పింది.ఫైల్ ఫోటో: ఆకర్షి కశ్యప్ "2028 కోసం నేను చాలా ప్రేరణ పొందాను. టోర్నమెంట్ కోసం గాయాలు లేకుండా ఉండటమే నా మొదటి లక్ష్యం, తద్వారా నేను దీర్ఘకాలం కొనసాగగలను. క్రీడ చాలా శారీరక బలాన్ని కోరుతుంది కాబట్టి, గాయాల ప్రమాదం ఉంది. రెండవది, ర్యాంకింగ్స్లో టాప్ 16లో నన్ను నేను ఉంచుకోవడం ద్వారా ఒలింపిక్స్కు అర్హత సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. అలాగే, ఇటీవలి టోర్నమెంట్లలో నా ఫామ్ను పరిశీలిస్తే, నేను ఒలింపిక్స్కు అర్హత సాధిస్తానని మరియు దేశం కోసం పతకం గెలుస్తానని నమ్ముతున్నాను, "అని ఆమె %జుుం% భారత్తో మాట్లాడుతూ అన్నారు.2022లో బర్మింగ్హామ్ కామన్వెల్త్ క్రీడల్లో మిక్స్ టీమ్ ఈవెంట్లో రజత పతకం గెలవడం ఆమె కెరీర్లో ఇప్పటివరకు సాధించిన అతిపెద్ద విజయం. తన పోడియం ముగింపును ప్రతిబింబిస్తూ, లాక్డౌన్ కొంతమందికి హానికరంగా మారినప్పటికీ, అది ఆమెకు ప్రయోజనకరంగా మారిందని ఆకర్షి వెల్లడించారు. ఫైల్ ఫోటో: ఆకర్షి కశ్యప్ "ఇది కీలకమైన సంవత్సరం. నేను 2020లో మంచి ఫామ్లో ఉన్నాను, కానీ లాక్డౌన్ (%జూం×ణ%) కారణంగా మా అంతర్జాతీయ టోర్నమెంట్లు జరగలేదు మరియు మేము ఇంటి లోపలే ఉన్నాము. మేము ఒక చిన్న నగరంలో నివసిస్తున్నందున, ఇది మాకు ప్రయోజనం చేకూర్చింది. పెద్ద నగరాలతో పోలిస్తే మా నగరంలో %జూం×ణ% కేసులు తక్కువగా ఉన్నాయి మరియు లాక్డౌన్ ఉన్నప్పటికీ నా కళాశాల నాకు బ్యాడ్మింటన్ హాల్ను ప్రాక్టీస్ కోసం అందించింది. కాబట్టి అది నా ప్రాక్టీస్ను ఆపలేదు మరియు నేను పూర్తిగా ఫిట్గా ఉండటం మరియు కష్టపడి పనిచేస్తున్నానని నాకు సానుకూలంగా మారింది, "అని ఆమె జోడించారు.దుర్గ్ జిల్లాలోని భిల్లాయ్



నగరానికి చెందిన ఆమె 8 సంవత్సరాల చిన్న వయసులోనే బ్యాడ్మింటన్ ఆడటం ప్రారంభించింది. సౌకర్యాలు లేకపోయినా, క్రమశిక్షణ మరియు కష్టపడి పనిచేయడం చాలా ముఖ్యమైనదని ఆకర్షి కూడా పేర్కొన్నారు.ఫలితాలను పొందడానికి జీవితంలో స్థిరంగా ప్రయత్నించాలని భారత షట్లర్ యువతకు కూడా చెప్పాడు."స్థిరత్వం కీలకం. మీరు ఏదైనా సాధించాలనుకుంటే, మీరు స్థిరంగా ఉండాలి మరియు మీరు ప్రయత్నిస్తూనే ఉండాలి," అని ఆమె ముగించింది.

# నాకౌట్‌లకు అంతా సిద్ధం!

## క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన నాలుగు జట్లు



హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ వేదికగా జరుగుతున్న ఎస్ యు టిపిజిఎల్ 2025 రౌండ్ 5 లో నాకౌట్ దశల వైపు చివరి పుష్తో ముగిసింది. ఈ రౌండ్ గోల్ఫ్ ఔత్సాహికులు కోరుకునే ప్రతిదాన్ని అందించింది ం అద్భుతమైన హోల్-ఇన్-వన్, రెండు గ్రూపులలో తీవ్రమైన పోటీ మరియు ఇప్పుడు క్వార్టర్ ఫైనల్స్కు చేరుకునే టాప్ 4 జట్లు చేరుకున్నాయి. హోల్-ఇన్-వన్ బ్రిలియన్స్గా ఈ సీజన్లో మరపురాని క్షణాల పరంపరకు తోడు, ఏటియుఎం ఛార్జర్స్కు చెందిన వీరభద్ర రాజ్కుమార్ సురేష్ కుమార్ 16వ హోల్లో హోల్-ఇన్-వన్ కొట్టాడు, 169 గజాలను కవర్ చేసి, కోర్సు అంతటా బిగ్గరగా చీర్స్ మరియు వేడుకలను ఆకర్షించాడు. ఇది ఎస్ యు టిపిజిఎల్ 2025 సీజన్లో రెండవ హోల్-ఇన్-వన్ను సూచిస్తుంది.

**రౌండ్ 5 టీమ్ హైలైట్స్ :** గ్రూప్ ఏలో క్వార్టర్ ఫైనల్స్కు చేరుకుంటున్న టాప్ 4 జట్లు: హల్ది ఫెయిర్వేస్ లండన్ రాయల్స్ ఎంవైకె స్ట్రైకర్స్ ఆటమ్ ఛార్జర్స్,టాప్ స్కోరింగ్ టీం (గ్రూప్ ఏ): హల్ది ఫెయిర్వేస్ గా నిలచే అవకాశం ముందుని క్రీడా పండితులు భావన,ఇక గ్రూప్ లో క్వార్టర్ ఫైనల్స్కు చేరుకుంటున్న టాప్ 4 జట్లును పరిశీలిస్తే.... శ్రీనిధియన్ థండర్బోల్ట్స్ వ్యాలీ వారియర్స్ గన్నర్స్ మీనాక్షి మావెరిక్స్

టాప్ స్కోరింగ్ టీం (గ్రూప్ బి): శ్రీనిధియన్ థండర్బోల్ట్స్ వ్యక్తిగత ఫోర్సమ్స్ ప్రదర్శనలు విංయానికొస్తే... 5వ రౌండ్లో ఒత్తిడిలో అత్యుత్తమ నియంత్రణ మరియు జట్టుకృషిని ప్రదర్శించిన ఆటగాళ్ల నుండి అసాధారణ ప్రదర్శనలు కూడా కనిపించాయి. మొత్తం విజేత మిస్టర్ నరసింహ రాజు జె విజేత మిస్టర్ వెంకట మచ్చవరపు (హైదరాబాద్ స్లేయర్స్) విజేత డాక్టర్ సమీర్ ఎ మహేంద్ర.

# మెస్సీ మాయతో మయామి ప్లేఆఫ్స్ లోకి



యోనెల్ మెస్సీ మరియు టాడియో అల్లెండే చెరో రెండు గోల్స్ సాధించగా, ఇంటర్ మయామి శనివారం నాష్విల్లేను 4-0 తేడాతో ఓడించి కప్ ప్లేఆఫ్స్లోకి అడుగుపెట్టింది. అర్జెంటీనా ఐకాన్ మెస్సీ, 38, 10వ నిమిషంలో స్కోరింగ్ను ప్రారంభించాడు, 39వ నిమిషంలో మరో గోల్ జోడించాడు మరియు 73వ మరియు 76వ నిమిషంలో స్వదేశీయుడు అల్లెండే గోల్స్ చేయడంలో సహాయం చేశాడు, ఇది మయామి విజయాన్ని నిర్ధారించింది. ఇంటర్ మయామి బెస్ట్-ఆఫ్-త్రీ ఈస్ట్రన్ కాన్ఫరెన్స్ మొదటి రౌండ్ సిరీస్ను 2-1తో గెలుచుకుంది, దీనితో సిన్సినాటితో రెండవ రౌండ్ మ్యాచ్ బుక్ చేసుకుంది, ఆ జట్టు మరో సిరీస్-నిర్ణయాత్మక మ్యాచ్లో కొలంబస్ను 2-1తో ఓడించింది. ఎనిమిది సార్లు బ్యాలన్ డి'ఓర్ విజేత మెస్సీ, గత సంవత్సరం అట్లాంటా చేతిలో మరియు 2022లో న్యూయార్క్ సిటీ చేతిలో ఓడిపోయిన తర్వాత మయామి నాలుగు సీజన్లలో మూడవ మొదటి రౌండ్ నిష్క్రమణను నివారించేలా చేసింది.రాత్రి జరిగిన మరో మ్యాచ్లో, 10 మందితో కూడిన మిన్నెసోటా యునైటెడ్, వెస్ట్రన్ కాన్ఫరెన్స్ థ్రిల్లర్లో 3-3తో డ్రాగా ముగిసిన తర్వాత పెనాల్టీ కిక్లపై 7-6తో సియాటిల్ను ఓడించింది, ఆదివారం పోర్ట్లాండ్ మరియు టాప్ సీడ్ శాన్ డియాగో మధ్య జరిగిన విజేతతో జరిగిన రెండవ రౌండ్ మ్యాచ్ను బుక్ చేసుకుంది.ఇంటర్ మయామిలో స్టార్ ఉరుగ్వే స్ట్రైకర్ లూయిస్ సువారెజ్ లేడు, గత వారం నాష్విల్లేలో జరిగిన ఓటమిలో హింసాత్మక ప్రవర్తన కారణంగా ద్వారా ఒక ఆట సస్పెండ్ చేయబడింది. సీజన్ గోల్-స్కోరింగ్ లీడర్ మెస్సీ మయామిని ముందుగానే ముందుకు ఎత్తాడు, దారి మళ్లించిన బంతిని తీసుకొని బాక్స్ పైభాగానికి పరుగెత్తాడు, దిగువ కుడి మూలలోకి ఎడమ పాదం షాట్ కొట్టాడు.హాఫ్ టైంకు ఆరు నిమిషాల ముందు, 19 ఏళ్ల అర్జెంటీనా రూకీ స్ట్రైకర్ మాటియో సిల్వెట్టి ఇచ్చిన పాస్ను బాక్స్ వెలుపల నుండి ఎడమ పాదం షాట్ కొట్టడం ద్వారా మెస్సీ తన మొదటి గోల్ను రెట్టింపు చేశాడు.మెస్సీ నుండి పాయింట్ బ్లాంక్ రేంజ్ ఆఫ్ పాస్ల నుండి అలెండే తన మొదటి గోల్ చేశాడు మరియు జోర్డి ఆల్బా తరువాత మెస్సీ నుండి లాంగ్ పాస్ తీసుకొని హై బాల్ను నెట్లోకి పంపాడు.సిన్సినాటిలో, కెనడియన్ జాకెన్ రస్సెల్-రో 61వ నిమిషంలో కొలంబస్కు 1-0 ఆధిక్యాన్ని అందించాడు, కానీ బ్రెజిలియన్ స్ట్రైకర్ బ్రెన్నర్ సౌజా 67వ మరియు 86వ నిమిషాల్లో ఆతిథ్య జట్టుకు సమాధానం ఇచ్చి సిన్సినాటిని రెండవ రౌండ్ మ్యాచ్లో మయామికి ఆతిథ్యం ఇచ్చాడు.మిన్నెసోటా ముందుకు సాగుతుంది మిన్నెసోటాలో, 10వ రౌండ్ పెనాల్టీల వరకు సిరీస్ నిర్ణయించబడలేదు, సియాటిల్ గోల్ కీపర్ ఆండ్రూ థామస్ షూటౌట్ కోసం చొప్పించబడిన తర్వాత ప్రారంభ రౌండ్లో గాయపడి సేవ్ చేస్తూ గాయపడి క్రాస్బార్ .

# హెల్త్ క్యాంప్ నిర్వహించిన 'మా' ప్రెసిడెంట్ విష్ణు మంచు




మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌కి విష్ణు మంచు ప్రెసిడెంట్‌గా ఎన్నికైన తరువాత ఆరోగ్యానికి పెద్ద పీఠ వేసిన సంగతి తెలిసిందే. 'మా' సభ్యుల ఆరోగ్యం కోసం ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్‌లను విష్ణు మంచు ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సిటీలోని పెద్ద మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్స్‌తో కలిసి హెల్త్ క్యాంప్‌లను నిర్వహించారు. ఇక ఈ హెల్త్ క్యాంప్‌లో 'మా' సభ్యులంతా పాల్గొని విజయవంతం చేస్తున్నారు. ఇక ఈక్రమంలో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 'మా' సభ్యుల కోసం విష్ణు మంచు హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'మా' ప్రెసిడెంట్ విష్ణు మంచు, 'మా' ట్రెజరర్ శివ బాలాజీ, రాజీవ్ కనకాల వంటి వారు పాల్గొన్నారు. ఇక హాస్పిటల్ తరుపున కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ సీఓఓ సుధాకర్ జాదవ్, సీనియర్ కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ డా. నవ వికాస్ జుకంటి, కన్సల్టెంట్ వాస్క్యులర్, ఎండోవాస్క్యులర్, డయాబెటిక్ ఫుడ్ స్పెషలిస్ట్ డా. నిషాన్ రెడ్డి, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, హెపటాలజిస్ట్, డా. ముదుమల ఐసాక్ అభిలాష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు మంచు మాట్లాడుతూ... "మా' సభ్యుల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్‌లను విజయవంతం చేసిన సభ్యులకు, హాస్పిటల్ బృందానికి ధన్యవాదాలు. సభ్యుల ఆరోగ్యమే మాకు ప్రాధాన్యం. అందుకే ఇలా నిత్యం హెల్త్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నాం. మాకు సహకరించిన కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ బృందానికి ధన్యవాదాలు' అని అన్నారు.

# "ఇరువురు భామల కౌగిలిలో"

దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో అచ్యుత్ చౌదరి దర్శకత్వంలో దీపా ఆర్ట్స్ శ్రీనివాసగౌడ్ నిర్మాతగా ఎంతో అట్టహాసంగా అతిరథ మహారుధుల సమక్షంలో హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో ప్రారంభమైన చిత్రం 'ఇరువురు భామల కౌగిలిలో'. పూజా కార్యక్రమాల అనంతరం దర్శకులు కె.రాఘవేంద్రరావు స్క్రిప్ట్‌ను నటీనటులు, దర్శక, నిర్మాతలకు అందచేశారు. 'కమిటీ కుర్రాళ్లు' ఫేమ్ త్రిన్యాద్ వర్మ హీరోగా, వైష్ణవి కొల్లూరు, మలినా హీరోయిన్లుగా అక్షర గౌడ కీలకపాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో ఎంతోమంది ప్రముఖ నటులు నటించనున్నారు. చిత్ర ప్రారంభోత్సవం సందర్భంగా హీరో హీరోయిన్లపై నిహారికా కొణిదెల క్లాప్‌నివ్వగా ప్రముఖ దర్శకులు బి.గోపాల్ కెమెరా స్విచాన్ చేశారు. ఫస్ట్‌షాట్‌కి ప్రముఖ దర్శకులు ఎ కోదండరామిరెడ్డితో పాటు నిర్మాత, కెమెరామెన్ ఎస్ గోపాల్‌రెడ్డి గౌరవ దర్శకత్వం వహించారు. త్వర లోనే రెగ్యులర్ షూటింగ్ జరుపుకోనున్న ఈ చిత్ర ఓపెనింగ్‌కి 'కమిటీ కుర్రాళ్ల' దర్శకుడు యధు వంశీతో పాటు ఆ సినిమాలో నటించిన నటీనటులందరూ పాల్గొన్నారు.






# 'జిగ్రీస్' థియేటర్స్‌లో కల్ట్ ఎక్స్ పీరియన్స్

కృష్ణ బురుగుల, ధీరజ్ ఆత్రేయ, మణి వక్కా, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో మౌంట్ మెరు పిక్చర్స్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ క్రేజీ ఎంటర్‌టైనర్ "జిగ్రీస్". హరిష్ రెడ్డి ఉప్పుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి కృష్ణ వోడపల్లి నిర్మాత. ఇప్పటికే విడుదలైన టీజర్, సాంగ్స్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. జిగ్రీస్ నవంబర్ 14న వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. దర్శకుడు హరీష్ రెడ్డి ఉప్పుల మాట్లాడుతూ.. జిగ్రీస్ 14న రిలీజ్ అవుతుంది. ఇది యూత్ ఫుల్ ఎంటర్టైనర్. ఒక సినిమాలా కాకుండా ఒక ఎక్స్పీరియన్స్ లాగా ఉంటుంది. ఒక కొత్త ఫీల్ ఇవ్వడం కోసం చాలా కేర్ తీసుకున్నాం. ఈ నలుగురిని చూస్తే మీలో ఒకరిగానే అనిపిస్తారు. కచ్చితంగా అన్ని క్యారెక్టర్స్ తో రిలేట్ అవుతారు. ప్రతి సిన్ని హిలేరియస్ గా నవ్వుకుంటారు. ప్రొడ్యూసర్స్ చాలా సపోర్ట్ చేశారు. మా యాక్టర్స్ అందరూ అమేజింగ్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. చాలా నేచురల్ గా చేశారు. అన్నీ అందుతమైన నేచురల్ లోకేషన్స్ లో చేసిన సినిమా ఇది. మీ ఫ్యామిలీ, జిగ్రీస్ తో వెళ్ళండి. సినిమాకి ఖచ్చితంగా చాలా ఎంజాయ్ చేస్తారు. నిర్మాత కృష్ణ వోడపల్లి మాట్లాడుతూ..అందరికి నమస్కారం. ఈ సినిమాని చాలా కష్టపడి తీశాం. మా టీంకి థాంక్యూ. లొకేషన్స్ సీన్స్ అన్నీ ఒక కల్ట్ సినిమా గా ఉండబోతుంది. సినిమా ఎంత హిలేరీష్ గా ఉంటుందో అంత ఎమోషనల్ గా ఉంటుంది. తప్పకుండా ఈ సినిమాని అందరూ నవంబర్ 14న థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను.

# శ్రీలీల లాంచ్ చేసిన 'పెళ్లి షురూ'

ప్రియదర్శి రిఫ్రెషింగ్ రొమాంటిక్ కామెడీ మూవీ ప్రేమంటే నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆనంది హీరోయిన్ గా నటిస్తోంది. సుమ కనకాల ఒక ముఖ్యమైన పాత్ర చేస్తున్నారు. నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్నారు. పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వీ నరంగ్ నిర్మాణంలో, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సమర్పిస్తోంది. దివంగత నారాయణ్‌దాస్ నారంగ్‌కి ట్రిబ్యుట్‌గా నిలిచే ఈ చిత్రానికి ఆదిత్య మెరుగు సహ నిర్మాత. ఇటీవల విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మనసుని హత్తుకునే ప్రేమ కథపై ప్రేక్షకుల్లో అంచనాలు పెంచింది. చిత్రంలోని రెండో పాట 'పెళ్లి షురు'ని హీరోయిన్ శ్రీలీల లాంచ్ చేశారు. ఇది ఆనందోత్సాహాలతో నిండిన పెళ్లి సాంగ్. హీరో హీరోయిన్ల వివాహ వేడు కల ఉత్సాహాన్ని, సంబరాన్ని మెలోడీ లియాన్ జేమ్స్ అద్భుతంగా కంపోజ్ చేశారు. ఈ పాట వినగానే మనసును కట్టిపడేస్తుంది. శ్రీమణి రాసిన సాహిత్యం, కొత్త జీవితాన్ని మొదలుపెడుతున్న జంట భావోద్వేగాలను చక్కగా ప్రజెంట్ చేసింది. చాలా రోజుల తరువాత తెలుగు పాటకు వాయిస్ అందించిన శ్రేయా ఘోషాల్ తన మధురమైన వోకల్స్ పాటకు కొత్త అందాన్ని తెచ్చారు.



# 2024 తెలంగాణ టెలివిజన్ అవార్డుల కమిటీని ఏర్పాటు



తెలంగాణ ప్రభుత్వం టెలివిజన్ రంగంలో ప్రతిభను గుర్తించి సత్కరించేందుకు తెలంగాణ టెలివిజన్ అవార్డ్స్ 2024" నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ అవార్డ్స్‌కు సంబంధించిన విధానాలు, నియమావళి, లోగో రూపకల్పన వంటి అంశాలను ఖరారు చేయడానికి ఉన్నత స్థాయి కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 15 మంది సభ్యుల కమిటీకి TGFDC MD కన్వీనర్‌గా ఉంటారు. నిర్మాత శరత్ మరార్ ఛైర్మన్‌గా, ఈ కమిటీలో టెలివిజన్ పరిశ్రమ నుండి కె. బాపినీడు, మంజుల నాయుడు, పి. కిరణ్ సహా ప్రముఖ సభ్యులు ఉంటారు. అన్ని విభాగాలలో పారదర్శకత, సమగ్రత, సృజనాత్మక నైపుణ్యాన్ని నిర్ధారించ డానికి అవార్డుల ఫ్రేమ్ వర్క్, విజన్‌ని రూపొందించే బాధ్యతను ప్యానెల్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సినీ, టెలివిజన్ రంగాల్లో ప్రతిభా ప్రదర్శనకు కేంద్రంగా ఎదుగుతోంది. 'తెలంగాణ టెలివిజన్ అవార్డ్స్ 2024' ద్వారా స్థానిక సృజనాత్మక ప్రతిభను గౌరవించే వేదికను అందిస్తున్నాం. ఇది సృజనాత్మకతను, స్థానిక ప్రతిభను ప్రోత్సహించే ప్రభుత్వ సంకల్పానికి ప్రతీక.

# సీమంతం గ్రాండ్ ప్రీ రిలీజ్

టీ. ఆర్ డ్రీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న క్రైమ్ థ్రిల్లర్ సీమంతం. హీరోగా వజ్రయోగి, హీరోయిన్‌గా శ్రేయ భర్తీ నటిస్తున్నారు. సుధాకర్ పాణి దర్శకత్వంలో ఈ మూవీ రాబోతొంది. ఈ చిత్రం ప్రశాంత్ టాటా నిర్మాణంలో, గాయత్రి సౌమ్య గుడిసేవ సహనిర్మాతగా తెరకెక్కింది. రచయిత మరియు దర్శకుడిగా సుధాకర్ పాణి వ్యవహరిస్తున్నారు. సంగీతం ఎస్. సుహాస్ అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ప్రేక్షకుల నుండి మంచి స్పందనను పొందుతోంది. గర్భవతులపై దాడుల నేపథ్యంలో



సాగే ఈ థ్రిల్లర్ టీజర్ గ్రిప్ చేసే బీజీఎం, హై టెక్నికల్ వాల్యూస్‌తో ఆకట్టుకుంటోంది. ఈ సినిమా నవంబర్ 14న న థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో వజ్రయోగి మాట్లాడుతూ... సినిమా మీద బలమైన కోరికతో సీమంతం సినిమా చేశాను. కొత్తవారికి ఎప్పుడూ ఎంకరేజ్ చేసే ఆడియన్స్ మమ్మల్ని తప్పకుండా బాగా రిసీవ్ చేసుకుంటారని నమ్మకం ఉంది. క్రైమ్ థ్రిల్లర్ జానర్ లో వస్తోన్న మా సినిమా అందరికి నచ్చుతుందని నమ్ముతున్నాను. ఈ సినిమా ప్రొడక్షన్ వాల్యూస్ చాలా గ్రాండ్ గా ఉంటాయి, ఎస్ సుహాస్ మా సినిమా కోసం మంచి సంగీతాన్ని ఇచ్చారు అలాగే అమర్ గారు ఎడిటింగ్ గ్రిప్పింగ్ గా ఉంటుంది అలాగే సన్నివేశానికి సన్నివేశానికి ఇంటెన్సిటి తగ్గకుండా స్క్రీన్ ప్లే ను మైండ్ లో పెట్టుకొని కట్ చేశారు. మా డైరెక్టర్ సుధాకర్ గారు ఈ సినిమాను చాలా కొత్తగా తీశారు తనకు నాకు మా యూనిట్ అందరికి ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందని గట్టిగా నమ్ముతున్నాను అన్నారు.

# తిరువీర్, ఐశ్వర్య రాజేష్ కాంబో

లేటెస్ట్ బ్లాక్ బస్టర్ 'ప్రీ వెడ్డింగ్ షో'తో అద్భుతమైన విజయాన్ని అందుకున్న యంగ్ హీరో తిరువీర్ తన నెక్ట్స్ ప్రాజెక్ట్ ను ప్రకటించారు. సంక్రాంతికి వస్తున్నాం విజయం తర్వాత ఐశ్వర్య రాజేష్ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రం భరత్ దర్శన్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. గంగా ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ పై మహేశ్వర రెడ్డి మూలి ప్రొడక్షన్ నంబర్ 2గా నిర్మిస్తున్నారు. తమ ఫస్ట్ ప్రొడక్షన్ శివమ్ భజేతో



ప్రేక్షకులని అలరించిన గంగాఎంటర్‌టైన్‌మెంట్స్, మరో ఎక్సయిటింగ్ కథతో వస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమం నేడు హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చిత్ర యూనిట్ సభ్యులు హాజరయ్యారు. ప్రేక్షకులకు వైవిధ్యమైన కథలతో అలరించే తిరువీర్, మసూద నుంచి ప్రీ వెడ్డింగ్ షో వరకు డిఫరెంట్ జానర్లలో ఆకట్టుకున్నారు. ఈ కొత్త సినిమా హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోంది. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వబోతోంది. ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం సినిమాకి పని చేస్తోంది.

# అశ్వినిదత్ సమర్పణలో జయకృష్ణ ఘట్టమనేని



సూపర్ స్టార్ కృష్ణ మనవడు, దివంగత రమేష్ బాబు కుమారుడు, సూపర్ స్టార్ మహేష్ బాబు అన్న కొడుకు, జయ కృష్ణ ఘట్టమనేని హీరోగా గ్రాండ్‌గా లాంచ్ అవుతున్నారు. ఒక అద్భుతమైన వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తూ, ఆర్ఎక్స్ 100, మంగళవారం వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల విజనరీ ఫిల్మ్ మేకర్ అజయ్ భూపతి దర్శకత్వంలో జయకృష్ణ వెండితెర అరంగేట్రం చేయబోతున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను వైజయంతి మూవీస్ అశ్విని దత్ సమర్పిస్తున్నారు. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. సూపర్ స్టార్ కృష్ణతో కల్ట్ బ్లాక్ బస్టర్ అగ్ని పర్వతం చిత్రాన్ని నిర్మించి, తరువాత రాజకుమారుడుతో ప్రిన్స్ మహేష్ బాబును తెలుగు సినిమాకు పరిచయం చేసిన అశ్విని దత్, ఇప్పుడు మూడవ తరం స్టార్ జయ కృష్ణ ఘట్టమనేనిని పరిచయం చేస్తూ ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. జయకృష్ణ ప్రస్తుతం నటన, ఫైట్స్, డాన్స్, డైలాగ్ డెలివరీ వంటి అంశాల్లో శిక్షణ పొందుతున్నారు. "పక్కా తెలుగు హీరో"గా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. అద్భుతమైన కొండల మధ్య సాగే సినిమా మనసుకు హత్తుకునే ప్రేమ కథ ప్రధానంగా ఉంటుంది. భావోద్వేగాలు, నిజాయితీ, రియలిజం కలగలిపిన ఈ సినిమా కొత్త తరహా ప్రేమకథగా నిలవనుంది.

# మైత్రి మూవీ మేకర్స్‌తో మరోసారి డైరెక్టర్ రితేష్ రానా

సెన్సేషనల్ మత్తువదలరా కాంబినేషన్ మరోసారి అలరించబోతోంది. కల్ట్ హిట్ అయిన మత్తు వదలరాతో తో దర్శకుడిగా పరిచయమై, ఆ తర్వాత మరో బ్లాక్‌బస్టర్ సీక్వెల్ మత్తువదలరా 2 విజయాన్ని అందుకున్న రితేష్ రానా తన నాల్గవ డైరెక్షనల్ మూవీని ప్రకటించారు. యూనిక్ స్టయిల్ నరేషన్‌తో ఆకట్టుకునే రితేష్ రానా మరోసారి సత్యతో జతకడుతున్నారు. ఇది ప్రేక్షకులకు మరో నవ్వుల విందును అందిస్తుంది. ఈ చిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 4గా చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా ఈ చిత్రంతో తెలుగు సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఆమె పాత్ర కథలో కీలకంగా వుంటుంది. సత్యతో ఆమె జంటగా కనిపించడం ప్రేక్షకులకు ఒక ఫ్రెష్‌నెస్ ఇవ్వనుంది. మత్తు వదలరా ఫ్రాంచైజీలో భాగమైన వెన్నెల కిషోర్, అజయ్ ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలు పోషిస్తున్నారు. అఫీషియల్‌గా చిత్రాన్ని ప్రకటిస్తూ, మేకర్స్ ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. మత్తువదలరా టీం మరోసారి ఒక్కటవడంతో ప్రేక్షకుల్లో భారీ ఎక్స్ పెక్టేషన్స్ నెలకొన్నాయి. రితేష్ రాణా మార్క్ హ్యూమర్, క్రియేటివిటీతో కూడిన పూర్తి స్థాయి లాఫ్టర్ రయట్ కోసం సిద్ధమవుతున్నారు.




# తెలుగులో "గత వైభవం"

ఎస్ఎస్ దుష్యంత్, ఆషికా రంగనాథ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఎపిక్ ఫాంటసీ డ్రామా గత వైభవ. సింపుల్ సుని దర్శకత్వంలో సర్వెగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బ్యానర్స్ పై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఈ నెల 14న విడుదలకు సిద్ధమవుతోంది. ఫైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కే. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ సినిమా తెలుగు హక్కులను సొంతం చేసుకున్నారు. తమ సక్సెస్ ఫుల్ ట్రాక్ రికార్డ్, స్ట్రాంగ్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌తో ఈ సినిమాని ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు ఉత్తర అమెరికా, కెనడాలలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఫైమ్‌షో క్రెడిబిలిటీతో ఈ సినిమా తెలుగు రాష్ట్రాలు, విదేశీ మార్కెట్లలో భారీ స్థాయిలో రిలీజ్ కానుంది. ప్రచార కార్యక్ర మాలు ఇప్పటికే జోరుగా జరుగుతున్నాయి, రిలీజ్ డేట్ సమీపిస్తుండటంతో ప్రమోషన్లు మరింత దూకుడుగా సాగనున్నాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని విలియమ్ జె. డేవిడ్, సంగీతాన్ని జుదా శాండీ, ఆర్ట్ డైరెక్షన్ శివకుమార్, ఉన్నాస్ హైదూర్, రఘు మైసూర్ అందించారు. లవ్, మైథాలజీ, పునర్జన్మ, పీరియడ్ డ్రామా, నాలుగు యు గాల నేపథ్యంలో సాగే ఈ కథ, అద్భుతమైన VFXతో ప్రేక్ష కులకు విజువల్ వండర్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది.



# హారర్ థ్రిల్లర్ లవర్స్ కి "జరణ్" స్ట్రీమింగ్



చక్కటి వినోదానికి మాత్రమే కాదు, స్పైన్ చిల్లింగ్ థ్రిల్లర్స్‌కి కేరాఫ్‌గా మారింది తెలుగు జీ5. ఇటీవల కిష్కిం దర్ లాంటి సక్సెస్‌ఫుల్ థ్రిల్లర్ అండ్ హారర్‌తో ఆకట్టుకున్న తెలుగు జీ5 ఇప్పుడు సరికొత్త థ్రిల్లర్ అండ్ హారర్ కంటెంట్‌తో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. గ్రిప్పింగ్ థ్రిల్లర్ అండ్ హారర్ కంటెంట్‌కి కేరాఫ్‌గా పేరు తెచ్చుకున్న "జరణ్"ని తెలుగులో అందిస్తోంది. తెలుగు జీ5లో నవంబర్ 7 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది "జరణ్". హృషికేష్ గుప్త రాసి, దర్శకత్వం వహించిన హారర్ థ్రిల్లర్ "జరణ్". అనీజ్ బాజ్మి ప్రొడక్షన్స్, ఎ అండ్ ఎన్ సిని మాస్ ఎల్ ఎల్పీ, ఏ3 ఈవెంట్స్ అండ్ మీడియా సర్వీసెస్ నిర్మించాయి. అమృతా శుభాష్, అనితా డేట్ కెల్కర్, కిశోర్ ఖడమ్, జ్యోతి మల్షే, అయానీ జోష్ కీలక పాత్రల్లో నటించిన థ్రిల్లర్ అండ్ హారర్ "జరణ్". రాధ (అమృత శుభాష్), తన కుమార్తె సయీ (అవనీ జోషి)తో కలిసి తన పూర్వీకుల ఇంటికి వెళ్తుంది. ఓ పాత బొమ్మ దొరికిన తర్వాత తనకు ఎదురైన వింత అనుభ వాలను నెమరేసుకోవాలనుకుంటుంది. ఆమె అక్కడికి వెళ్లిన తర్వాత ఏమైంది? అనే సంఘ టనలను వెన్నులో వణుకు పుట్టించే మిస్టరీతో తెరకె క్కించారు డైరెక్టర్. ఆమెలో నిగూఢంగా దాగి ఉన్న భయాలన్నీ ఒక్కసారిగా పురివిప్పడం, ఆమె ప్రవర్తనలో వింత మార్పు కనిపించడం, వాస్తవానికి, ఇల్యూజన్‌కి మధ్య ఉన్న గీత చెరిగిపోవడం, అప్పటి నుంచి ట్రామా, మెమరీ, సూపర్‌నేచురల్ ఇంటర్వెన్ కలగలిపి కనిపించే సన్నివేశాలు... ప్రేక్షకులకు ప్రతి క్షణం థ్రిల్‌ని పంచుతాయి.

# అద్భుతమైన శివాలయం సెట్‌లో 'నాగబంధం'

యంగ్ హీరో విరాట్ కర్ణ, అభిషేక్ నామా దర్శకత్వం దర్శకత్వంలో కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మిస్తున్న పాన్-ఇండియా ఎపిక్ మైథలాజికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ నాగబంధంతో అలరించబోతున్నారు. విరాట్ తన పాత్ర కోసం ఎంతో డెడికేషన్ తో అద్భుతంగా ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. నాగబంధం ఆధ్యాత్మికత, యాక్షన్, విజువల్ స్ప్లెండర్ మిళితమైన ఓ మ్యసీవ్ సినిమాటిక్ జర్నీ. అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం భక్తి, యాక్షన్, మిస్టరీని సమపాళ్లలో కలిపి ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. స్కేల్, విజువల్స్, కాన్సెప్ట్.. ఇవన్నీ తెలుగు సినిమా సరిహద్దులను దాటేలా వుంటాయి. బడ్జెట్ పరిమితులూ లేకుండా, ప్రేక్షకులను అబ్బురపరిచే సెట్‌లు, విజువల్స్‌తో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ఇప్పటివరకు భారతీయ సినీ తెరపై చూడని రీతిలో ప్రేక్షకుల కోసం ఒక అద్భుతమైన విజువల్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించేందుకు నాగబంధం సిద్ధమ వుతోంది. ఈ చిత్రంలోని ప్రధాన ఆకర్షణగా నిలవనున్న డివోషనల్ సాంగ్ "ఓం వీర నాగ" ప్రస్తుతం రామానాయుడు స్టూడియోస్‌లో అత్యద్భుతంగా నిర్మించిన శివాలయ సెట్‌లో షూట్ చేస్తున్నారు. ఈ సెట్ ను ఆర్ట్ డైరెక్టర్ అశోక్ కుమార్ అద్భుతంగా రూపుదిద్దారు. అభే జునైద్ కుమార్ గూస్ బంప్స్ తెప్పించే సాంగ్ ఇచ్చారు, శ్రీ హర్ష లిరిక్స్ రాశారు. పాపులర్ బాలీవుడ్ మాస్టర్ కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య కోరియోగ్రఫీలో హీరో విరాట్ కర్ణపై ఈ సాంగ్ చిత్రీకరిస్తున్నారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·